

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 10 పేజీలు: 12 వెల: 6.50



పెండింగ్ నిధులు మంజూరు చేయండి: సిఎం జగన్ 2లో

ఆడుదాం ఆంధ్రా.. రాష్ట్ర స్థాయి ఫైనల్ పోటీలు 3లో


## న్యాయవాదులకు శిక్షణ అవసరం: సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** న్యాయవాదులంతా తప్పని సరిగా శిక్షణపొందాలని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. న్యాయమూర్తులు శిక్షణ కోసం నేషనల్ జ్యుడీషియల్ అకాడమీకివెళ్తున్నారని, అలాంటప్పుడు న్యాయవాదులు ఎందుకు శిక్షణపొందడం లేదు?అని ప్రశ్నించింది. న్యాయవాదులంతా గుర్తింపు పొందిన న్యాయవిశ్వవిద్యాలయం నుంచి సర్టిఫికెట్ ఉంటే తప్పప్రాక్టీస్ చేయడానికి న్యాయవాదులను అనుమతించకూడదని పేర్కొంది. పశ్చిమ బెంగాల్ టీచర్ల రిక్రూట్‌మెంట్ స్కామ్‌లో అరెస్టైన టీఎంసీ ఎమెనమ్మెల్యే మాణిక్ బట్టాచార్య కుమారుడు సౌవిక్ భట్టాచార్యబెయిల్ పిటిషన్‌పై సుప్రీం



కోర్టు శుక్రవారం విచారణ చేపట్టడం జరిగింది. భట్టాచార్య తరఫున కోర్టుకు ఏ ౹ జ ౯ ౨ ౯ సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లుథ్రా వాదించారు. సమన్లు జారీ చేయనప్పటికీ బెయిల్ కోసం ట్రయిల్ కోర్టులో ఒక న్యాయవాది దరఖాస్తుచేశారని అన్నారు. కాగా, ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తులు బేలా ఎంత్రివేది, పంకజ్ మిథాల్‌తో కడిన ధర్మాసనం ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. జడ్జీట శిక్షణకోసం నేషనల్‌జ్యుడీషియల్ అకాడమీ ఉండగా లాయర్లకోసం లా అకాడమీ ఎందకు లేదని ప్రశ్నించింది. మరోవైపు న్యాయవాదులకు సరైన అవగాహన కల్పించాలి సుప్రీం కోర్టు సూచింది ప్రతి లాయర్‌కు తప్పని సరిగా శిక్షణ ఉండాలి.న్యాయమూర్తులు నేషనల్ జ్యుడీషియల్ అకాడమీకి వెళ్లగలిగితే,శిక్షణకోసం లాయర్లు ఎందుకు వెళ్లకూదు? గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం ఉంచి సర్టిఫికెట్లుఉంటే తప్ప ప్రాక్టీసుకు అనుమతించకూడదు.విదేశాలలో ఈ విధానం ఉంది. దీనిని ఎవరు అమలు చేయాలను కోవడంలేదు అని వ్యాఖ్యానించింది.

## భిన్నత్వంలో ఏకత్వమే భారత్ మంత్రం

### విభజనకు ఆస్కారం లేదు: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** భిన్నత్వంలో ఏకత్వం అనేది మన మంత్రమని, దానిలో విభజనకు ఆస్కారమే లేదని ప్రధాని నరేంద్రమోడీ ఉద్ఘాటించారు. ఆధ్యాత్మిక గురువు, గౌడీయ మిషన్ వ్యవస్థాపకుడు శ్రీల ప్రభుపాద 150వ జయంతిని పురస్కరించుకుని గురువారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'దేశం పురోగమిస్తున్నకొద్దీ అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం కలిసే ప్రయాణిస్తాయి. ఒకపక్క అయోధ్య, మధుర-బృందావనం రూపురేఖలు మార్చుకుంటుంటే మరోపక్క వందేభారత్ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 15వ శతాబ్దికి చెందిన చైతన్య మహాప్రభుకు శ్రీకృష్ణుడంటే మిక్కిలి ఆరాధన. ఆధ్యాత్మిక ప్రక్రియను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చిన ఖ్యాతి ఆయనదే. ఆనందంతో దైవాన్ని చేరుకునే మార్గాన్ని ఆయన చూపించారు. ఎంతో భక్తితో జీవిస్తున్నా నాకు నేను ఒక దశలో ఏదో తెలియని శూన్యాన్ని అనుభవించాను. భజన కీర్తనలతో మళ్లీ ఆనందాన్ని పొందాను. చైతన్య మహాప్రభు సంప్రదాయ శక్తి ఏమిటో

>>2



పివి నరసింహారావు, స్వామినాథన్, చరణ్‌సింగ్‌లపై మరికొన్ని కథనాలు- 5లో

# మన పివి భారత'రత్న'ం



## ఆర్థిక సంస్కరణల అగ్రనేతకు అత్యున్నత గౌరవం

### బహుభాషా కోవిదుడు, రాజనీతిజ్ఞుడైన తెలుగు బిడ్డ మాజీ ప్రధాని పివి

### హరిత విప్లవ పితామహుడు డా. ఎం.ఎస్. స్వామినాథన్

### రైతు సంక్షేమనేత, మాజీ ప్రధాని చౌధురి చరణ్‌సింగ్‌లకు కూడా 'భారతరత్న' పురస్కారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాదిలో ఐదుగురికి భారతరత్న పురస్కారాలనుప్రకటించింది. మాజీ ప్రధానమంత్రులు పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్‌లతోపాటు ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు తాజాగా భారతరత్న ఇస్తున్నట్లు వెల్లడించింది. ప్రధానిమోడీ ఈమేరకు తన సోషల్ మీడియా హ్యాండిల్‌పై ఈ వివరాలు ప్రకటించారు. అంతకుముందే బీహార్ మాజీ సిఎం కర్పూరీఠాకూర్, బిజెపి వ్యవస్థాపకనేతల్లో ఒకరైన లోహపురుష్ ఎల్కే అద్వానీలకు కేంద్రం భారతరత్న ప్రకటించిన సంగతి తెలిసిందే. పాములపర్తి వెంకట నరసింహారవు 1921 జూన్ 28న వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లిలో జన్మించారు. ఉస్మా

>>2



డా. ఎం.ఎస్. స్వామినాథన్



మాజీ ప్రధాని చరణ్ సింగ్

## రింగ్‌రోడ్డు కేసులో సిఐడి ఛార్జిషీట్ దాఖలు

### మాజీ సిఎం చంద్రబాబు, మరికొందరిపై అభియోగాలు

**విజయవాడ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త ప్రతినిధి :** అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 19 ప్రకారం గవర్నర్ అనుమతి తీసుకోకుండానే సీఐడీ అధికారులు అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మరికొందరిపై విజయవాడ ఏసీబీ కోర్టులో గురువారం అభియోగపత్రాన్ని (ఛార్జిషీట్) దాఖలు చేశారు.గవర్నర్ అనుమతి లేనం దున ఛార్జిషీట్‌ను న్యాయస్థానం రిటర్న్ చేసే అవకాశం ఉందని టీడీపీ న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు.అయితే సీఐడీ అన్ని జాగ్రత్తలతో చార్జిషీటు దాఖలు చేసిం దంటున్నారు. ఈఎస్ఐ కేసులో మాజీ మంత్రి అచ్చెన్నాయుడిపై దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను కాగ్నిజెన్స్‌కు తీసుకునే విషయం లోనూ సెక్షన్ 19 ప్రకారం గవర్నర్ అనుమతి తీసుకోవాలని ఏసీబీ కోర్టు ఇటీవల అభిప్రాయం వ్యక్తం చేసింది. ఐఆర్ఆర్ కేసు లో నిందితులుగా చంద్రబాబు,ఇతరులు సీఐడీ దాఖలుచేసిన అభియోగపత్రంలో నిం దితులుగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, అప్పటి పురపాలకశాఖ మంత్రి పి. నారాయణ,హెరిటేజ్ ఫుడ్స్ డైరెక్టర్‌గా వ్యవహరించిన నారా లోకేశ్,వ్యాపారవేత్త లింగమనేని రమేశ్,ఆయన సోదరుడు రాజశేఖర్ లను ప్రధాన నిందితులుగా ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు.చంద్రబాబు,నారాయణ ఏపీ సీఆర్‌డీఏకి ఎక్స్ అఫీషియో ఛైర్మన్,వైస్ ఛైర్మన్లుగా వ్యవహరిస్తూ సింగపూర్ ప్రభుత్వానికి,ఏపీకి మధ్య అవగాహన ఒప్పందం జరిగిందని మంత్రి మండలికి,ప్రభుత్వానికి తప్పుగా చూపారు.అలాంటి ఒప్పందానికి అను మతి తీసుకోలేదు. నామినేషన్ ప్రాతిపదికన విదేశీ మాస్టర్‌ప్లానర్ సుర్బానా జురాంగ్‌ను అక్రమ మార్గం లో నియ మించారు. చట్టవిరుద్ధంగా రుసుము రూపంలో ఆ సంస్థకు కోట్ల రూపాయలు చెల్లించారు. రింగ్‌రోడ్డు, స్టార్టప్ ఏరియా మాస్టర్‌ప్లాన్‌ను నిందితులకు అనుకూలంగా,తమకు చెందిన సమీప భూముల


>>2

# పోల'వరం' పూర్తి చేయండి

### వెంటనే రూ.12,911 కోట్లు విడుదల చేసి ప్రాజెక్టుకు సహకరించాలని ప్రధానిని కోరిన సిఎం జగన్

### ప్రత్యేక హోదా హామీని నెరవేర్చండి

### ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థికమంత్రి సీతారామన్‌తో భేటీ అయిన ముఖ్యమంత్రి



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభి వృద్ధికి ప్రధాని నేతృత్వంలో కేంద్రం నుంచి అందుతున్న సహకారం మరువలేనిదని సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర అభ్యున్నతికి విభజన హామీలు, రెవెన్యూలోటు పరంగా రావాల్సిన నిధులను అందించి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.ప్రత్యేక హోదాను రాష్ట్రానికి కల్పించడం ద్వారా ఏపీ సమగ్రాభివృద్ధికి సహకరించాలని అభ్యర్ధించారు. రాష్ట్రానికి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తికావడానికి సంపూర్ణం సహకారం ఇవ్వాలని పీఎం మోడీని సీఎం జగన్ అభ్యర్ధిం చారు. విభజన సమయంలో ఇచ్చిన హామీమేరకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరారు.శుక్రవారం ఉదయం11.30గంటల తరువాత తన ఢిల్లీ పర్యటనల్లో భాగంగా సీఎం జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీని కలుసుకున్నారు.ఆయనను సముచిత రీతిన సత్కరించారు.తెలుగువారి ఆరాధ్యదైవం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరుని ప్రతిమను జ్ఞాపికగా అందించారు. ఏపీ రాష్ట్రాభివృద్ధికి సీఎం జగన్ అనుసరిస్తున్న విధానాలు కేంద్ర,రాష్ట్ర సంబంధాలను పాలనపరంగా బలపరిచేవిగా ఉన్నాయని ప్రధాని సీఎంను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంలో పరిపాలన దక్షతలో ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధానాలు,ఇతరంశాలు ప్రశంసనీయమని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న విధానాలను సీఎం జగన్ అభినందించారు.ఇటీవల ఆమెరికాతో సహా ఆయా దేశాల్లో ప్రధాని మోడీ భారతీయ ప్రతిష్టకు వన్నె తీసుకుని అనుసరించి విధానాలు స్ఫూరిదాయకమని ప్రశంసించారు. అనంతరం ప్రధానితో బేటీ అయ్యారు.రాష్ట్రానికి సంబంధించిన వివిధంశాలపై ఆయన పోలవరం ప్రాజెక్ట్ తొలిదశ పూర్తికి కేంద్రం నుంచి 17,148 కోట్లు నిధుల మంజూరుకు అంగీకరించిన నేపథ్యంలో అత్యావరసర నిధులుగా రూ.12,911 కోట్లు నిధులు విడుదల చేయాలని ప్రధాని మోడీకి సీఎం జగన్ విజ్ఞప్తి చేసారు.పోలవరం ప్రాజెక్ట్‌లో కంపొనెంట్ వారిగా సీలింగ్ ఎత్తివేయాలని కోరారు. ఇందుకు గతంలో ఆర్థికశాఖ జలశక్తివనరుల శాఖ,తమరు అంగీకరించారని సీఎం జగన్ ప్రధాన మంత్రికి గుర్తు చేసారు.డయాఫ్రం వాల్ నిర్మాణాపికి రూ.2020 కోట్లు నిధులు కేటాయింపు చేసారని, నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేయాలని

>>2

## నారాయణ మెడికల్ కాలేజీలో సోదాలు

### నెల్లూరులో రెవెన్యూ, ఐటీ, పోలీసులు మూకుమ్మడిగా తనిఖీలు

**నెల్లూరు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త-వైద్యం:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ మాజీమంత్రి, టీడీపీ నేత పొంగూరు నారాయణ మెడికల్ కళాశాలపై పలు విభాగాలకు చెందిన అధికారులు శుక్రవారం దాడులు చేశారు. రెవెన్యూ, ఐటీ, ఔషధ, పోలీసు శాఖలు సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించాయి. సుమారు 50మంది ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ పోలీసులు నెల్లూరులోని నారాయణ క్యాంపు కార్యాలయాన్ని సైతం, ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో నారాయణ మెడికల్ కాలేజీలో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. క్యాంపు కార్యాలయం, మెడికల్ కళాశాల నుండి వెలుపలికి వచ్చే ప్రతి వాహనాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీ చేస్తూ అణవణువూ గాలించారు. పెద్దమొత్తంలో నగదు ఉన్నట్లు సమాచారం అందడంతో ఈ దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఔషధ నియంత్రణ అధికారులు మందులకు సంబంధించిన మూడేళ్ళ రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలించారు. దాడులు జరిగే సమయానికి మాజీమంత్రి నారాయణ నెల్లూరులో లేరు. ఆయన సతీమణి రమాదేవితోపాటు పలువురిని అధికారులు గంటలపాటు ప్రశ్నించారు. విషయం తెలిసిన పలువురు టీడీపీ మద్దతుదారులు, నాయకులు నారాయణ మెడికల్ కళాశాలకు చేరుకున్నారు. పోలీసులు వీరెవరిని లోనికి అనుమతించకుండా అడ్డుకున్నారు. మెడికల్ కళాశాలలోని నారాయణ క్యాంపు కార్యాలయాన్ని చుట్టుముట్టిన పోలీసులు బయట నుంచే రహస్యంగా నిచ్చెన ఎక్కి లోపలికి వెళ్ళారు. పోలీసులు నారాయణతోనే ఉన్న కొంతమంది సన్నిహితుల సమాచారంతోనే ఈ దాడులకు పూనుకున్నట్లు సమాచారం. నగదు డంపింగ్‌తోపాటు, మందుల ధరలు అమ్మకాల్లో అవకతవకలపై అధికారులు అక్కడివారిని, నారాయణ సతీమణి రమాదేవిని ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. ఇలా ఉండగా ఈ సమాచారాన్ని దాడులు నిర్వహించిన శాఖల అధికారులు బయటకి పొక్కనియ్యకుండా రహస్యంగా ఉంచారు. పొద్దుపోయే వరకుకూడా సోదాలు కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలు తెలియా

>>2

## 2026 మార్చిలోగా పోలవరం పూర్తి

### కేంద్రమంత్రి బిశ్వేశ్వర్ టుడూ

**విజయవాడ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త** ప్రతినిధి :పోలవరం ప్రాజెక్టు తొలి దశ నిర్మాణం (ఈఎల్ 41.15 మీటర్లు)పూర్తికి తాజా గడువును 2026 మార్చిగా నిర్ధారించినట్లు కేంద్ర జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ టుడూ తెలిపారు.గురువారం లోక్‌సభలో నంద్యాల వైకాపా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల స్దితిగతులపై అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు.437 వేలహెక్టార్లకు సాగునీటిని అందించే సామర్ధ్యంతో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారని,ఆసామర్ధ్యాన్ని ఇంకా సృష్టించాల్సి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 8ప్రాజెక్టులకు ప్రధానమంత్రి కృషి సంచాయీ యోజన-ఏఐబీపీ కింద కేంద్ర ప్రభుత్వం పాక్షికంగా నిధులు సమాకూరుస్తున్నట్లు చెప్పారు.అందులో మద్దిగడ్డ ప్రాజెక్టు ఒక్కటే పూర్తయిందని వెల్లడించారు. ఇంకా 7 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నట్లు వివరించారు.పోలవరం ప్రాజెక్టు సత్వరం పూర్తికావడానికి

>>2

## సిఎం జగన్ అవినీతికి ప్రధాని మోడీ సహకారం

### కాంగ్రెస్ సీనియర్ నేత కెవిపి రామచంద్రరావు

**విజయవాడ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి :** సీఎం జగన్ అవినీతికి ప్రధాని మోదీ సహకరిస్తున్నారని మాజీ ఎంపీ సీనియర్ కాంగ్రెస్‌నే కేవీపీ రామచంద్రరావు ఆరోపించారు.విజయవాడ ఆంధ్రరత్న భవనంలో శుక్రవారం ఆయన పీసీసీ కార్య నిర్వాహక అధ్యక్షుడు మస్తాన్‌వలీతో కలిసి మీడియాతో మాట్లాడారు.దేశంలో అత్యధిక పర్యాయాలు ప్రధానిని కలిసిన సీఎంగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు.ఆయనగారికి ప్రధాని దర్శనం దొరికనందుకకు అభినందించాలన్నారు. సీఎం జగన్ పరిపాలన అసమర్ధంగా ఉందన్నారు. తల్లిని,చెల్లిని సామాజిక మాధ్యమాల్లో అసభ్యంగా ట్రోల్ చేస్తుం అవినీతి ఆరోపణలతో రాష్ట్రాల్లో మంత్రులు, పెద్ద స్థాయి నేతలు అరెస్టవుతారు కానీ ఏపీలో ఎందుకు జరగడం లేదని అనుమానం వ్యక్తం చేశారు. ఏపీలో మంత్రులు, అధికారులపై చర్యలపు మోదీ అంగీకరించరని చెప్పారు. ఇసుక,మద్యం, కుంభకోణంలో దేశంలో చాలా మంది నేతలు అరెస్ట్ అయ్యారన్నారు. కానీ ఏపీలోని నేతలకు మాత్రం మినహాయింపు లభించిందన్నారు.బిజెపి దృష్టిలో మరకలు లేని రాష్ట్రం ఏపీ ఒక్కటేననుకుంటానన్నారు. ఏపీలోని మంత్రులు,ఎంపీలపై కేసులు ఎందుకు లేవో బిజెపి చెప్పాలన్నారు.దేశం అంతా నగదు రహిత లావాదేవిలు ఉన్నా ఏపీలో మాత్రం ఇంకా నగదుతోనే విక్రయాలు జరిగినా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి బొమ్మ పెట్టుకుని ఓట్లు అడిగే హక్కు జగన్‌కు లేదన్నారు.పోలవరం విషయంలో ఏపీ భావితరాలు జగన్ ప్రభుత్వాన్ని,గత టీడీపీ ప్రభుత్వాన్ని క్షమించవన్నారు. ఢిల్లీ వెళ్ళిన జగన్ ఏం సాధించుకోచ్చారు? పాత విషయాలు చెప్పి తప్పించుకోవడం తప్పా అన్నారు.ఏ పనులు చేయకుండా జగన్ ఇన్ని లక్షలకోట్ల రూపాయలు అప్పులు ఎలా చేయగలరా అని ప్రధాని

>>2



విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న కేవిపి రామచంద్రరావు


ఐఎఫ్ఎస్ అధికారి ఇంట్లో కోట్లకొద్దీ నోట్లు 5లో



శుక్రవారం న్యూఢిల్లీలో నిర్మలా సీతారామన్‌కు జ్ఞాపికను అందిస్తున్న సీఎం జగన్

# పెండింగ్ నిధులు మంజూరు చేయండి
## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రయోజనాలను దృష్టిలో విభజన చట్టాన్ని అనుసరించి ఏపీకి రావాల్సి న నిధులను విడుదల చేయాలని సీఎం జగన్ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను అభ్యర్థించారు..ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం జగన్ శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో నిర్మలా సీతారామన్‌ను కలుసుకున్నారు.రాష్ట్రాభ్యున్నతికి అవసరమైన సమయంలో భారీగా నిదులు అందజేసి సహకరిస్తున్నందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రానికి మరిన్ని నిధులు ఇచ్చి సంక్షేమాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తిచేసారు. ఆమెకు సముచిత రీతిన సత్కరించారు.శ్రీవెంకటేశ్వ రుని ప్రతిమను జ్ఞాపికను అందజేసారు.అనంతరం ఆమెతో సుమారు 40 నిమిషాలు భేటీ అయ్యారు.

# సీఎం జగన్ అవినీతికి ప్రధాని మోడీ సహకారం

>> ప్రశ్నించారా ?అని అడిగారు,రాజధాని విషయంలో కలుషిత మట్టి.జలాలు తెచ్చారన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతాలు సాధిస్తుందన్నారు.

**చంద్రబాబుపైనా కేవి విమర్శలు:** చంద్రబాబు సమయాలకూల రాజకీయ చతురుడు, మహామ హులను పల్టీలు కొట్టించిన ఘనత ఆయనకే చెందుతుందని కేవీపీ విమర్శించారు. తన రాజకీయ అవసరాల కోసమే చంద్రబాబు పొ త్తులు పెట్టుకుంటారని, 2019లో పొత్తుల విషయంలో రాహుల్ గాంధీని పల్టీ కొట్టించారని వెల్లడించారు. ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్ష నాయకుడు చంద్ర బాబు నాయుడి ఢిల్లీ పర్యటనలపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేవీపీ రామచంద్రరావు పలు ప్రశ్నలు సంధించారు. విజయవాడలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇద్దరూ ఎందుకు ఢిల్లీ వెళ్లారని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమా, స్వప్రయోజనాల కోసమా అంటూ నిల దీశారు. జగన్, చంద్రబాబు ప్రధాని మోదీని ప్రసన్నం చేసుకోవడానికే హస్తిన బాట పట్టారని కేవీపీ ఆరోపించారు. ఢిల్లీ పర్యటనతో రాష్ట్రానికి ఏం సాధించారో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు.

# నారాయణ మెడికల్ కాలేజీలో సోదాలు

>> ల్సి ఉంది. దాడుల విషయం రాష్ట్రంలో సంచలనం రేకెత్తించింది.

**అంతా రహస్యం:** దాడుల సమాచారం గురించి ఎవరికి అధికారుల విషయం బయటకి పొక్కనీయలేదు. కనీసం మీడియాకి సైతం దాడులు ఎందుకు చేస్తున్నారనే విషయాన్ని తెలియచేయలేదు, విశ్వసనీయ సమాచారం మేరకు దాడుల్లో అధికారులకు ఎలాంటి అవినీతి ఆధారాలు లభించలేదని తెలుస్తుంది. దీంతో చేసేది ఏమీలేక అధికారులు రాత్రికి వెనుతిరిగారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక పోలీసులతోపాటు నెల్లూరు నగరం, సమీప మండలాలకి చెందిన పలువురు డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# మన పివి భారత'రత్నం'

>> నియా యూనివర్సిటీ, బాంబే, నాగ్‌పూర్ విశ్వవిద్యాలయాల్లో చదువుకున్నారు. స్వాతంత్ర్యోద్యమం సమయంలో దేశం కోసం పోరాడిన పివి ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి పూర్తిస్థాయి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1955-77 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకిప్రాతినిధ్యం వహించిన ఆయన పలు మంత్రిపదవులు నిర్వహించారు. 1971నుంచి 1973వరకూ ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రిగా కొనసాగారు. కేంద్రంలో మాజీప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రభుత్వాల్లో పనిచేసారు. హోం, రక్షణ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖలభాధ్యతలునిర్వర్తించారు. 1991లోనే రాజకీయాలనుంచి రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్న పివి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్యతో ఆనిర్ణయం విరమించుకున్నారు. 1991నుంచి 1996 వరకూ భారతప్రధానిగా ఉన్న ఆయన ఆ పదవిచేపట్టిన తొలి దక్షిణాది ఏకైక తెలుగు వ్యక్తిగా ఘనత సాధించారు. నెహ్రూ గాంధీ కుటుంబసభ్యులు కాకుండా కాంగ్రెస్‌నుంచి ప్రధానిగా ఎన్నికైన తొలివ్యక్తికూడా ఆయనే. 1991లో నంద్యాల లోక్‌సభ స్థానంనుంచి ఏకంగా ఐదు లక్షలమెజార్టీతో గెలిచారు. ప్రధానిగా పివి అనేక ఆర్థిక సంస్కరణలుప్రవేశపెట్టారు. సంగీతం, సినిమా, నాటకాలంటే అమితాసక్తి. తెలుగులో సుప్రసిద్ధ నవల వేయిపడగలను ఆయన సహస్రఫన్‌పేరుతో హిందీలోకి అనువదించారు. పివి 14 భాషలు అనర్గళంగా మాట్లాడేవారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలున్నారు.

**హరిత విప్లవపితామహుడు స్వామినాథన్**

ఎంఎస్‌స్వామినాథన్ 1925 ఆగస్టు 7న అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలోని కుంభకోణంలో జన్మించారు. ఆయన తండ్రి ఎంకె సాంబశివన్ సర్జన్.మెట్రిక్‌పూర్తిచేసిన తర్వాత స్వామినాథన్ కూడా తండ్రి బాటలోనే మెడికల్ స్కూలులో చేరారు. కానీ 1943లో బెంగాల్ కరవును కళ్లారాచూసిన ఆయన చలించిపోయారు. దేశాన్ని ఆకలినుంచి కాపాడాలన్న లక్ష్యంతో వైద్యరంగంనుంచి తన మనసు మార్చుకుని వ్యవసాయ పరిశోధనలవైపు అడుగువేసారు. భారత్‌లో హరిత విప్లవానికి నాందిపలికారు. దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని గణనీయంగాపెంచడంలో స్వామినాథన్ విశేషకృషిచేసారు. అధిక దిగుబడులిచ్చే వరి,గోధుమ వంగడాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు.

**కర్షక పక్షపాతి చరణ్‌సింగ్**

చౌదరి చరణ్ సింగ్ 1903 డిసెంబరు 23న యుపిలోని సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. మహాత్ముడి స్ఫూర్తితో స్వాతంత్ర్య సంగ్రామంలోకి అడుగుపెట్టారు. మొదట ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున చురుగ్గా వ్యవహరించిన ఆయన 1967లో భారతీయ క్రాంతిదళ్‌పేరిట సొంతంగా పార్టీని స్థాపించారు. జనతాపార్టీ, జనతాపార్టీ సెక్యులర్‌లోపనిచేసి 1980లో లోక్‌దళ్‌పేరిట సొంతంగాపార్టీని స్థాపించారు. 1967-68, 1970లో రెండుదఫాలు యుపి సిఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. ఎమర్జెన్సీ రోజుల్లో జైలుకుసైతం వెళ్లిన చరణ్‌సింగ్ రైతుల రుణవిముక్తి కోసంప్రత్యేక చట్టం తెచ్చారు. అన్నదాతల ఆత్మహత్యలను నివారించారు. మొరార్జీ దేశాయ్ ప్రధానిగా ఉన్న కాలంలో డిప్యూటీప్రధాని, హోంశాఖ బాధ్యతలు చూసారు. అంతేకాకుండా 1979 జులై 28నుంచి ఆగస్టు 20లమధ్య కేవలం 23రోజులపాటు దేశ ఐదోప్రధానిగా సేవలందించారు. చరణ్‌సింగ్‌కు ఆరుగురు సంతానం. ఆయనకుమారుడే ప్రస్తుత రాష్ట్రీయ లోక్‌దళ్ వ్యవస్థాపకుడు అజిత్‌సింగ్.

# పివికి భారత రత్న: సిఎం జగన్ హర్షం

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:**దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు భారతరత్న ప్రకటించడం పట్ల ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హర్షం వ్యక్తం చేసారు.ఎక్స్ వేదికగా ఆయన ఒక ప్రకటన ట్వీట్ చేస్తూ పీవీ నరసింహరావు రాజనీతిజ్ఞుడు, ఉన్నత రాజకీయ,నైతిక విలువలు కలిగిన పండితుడు,ఆయనకు అత్యున్నత పౌరపురస్కారాన్ని ప్రకటించడం తెలుగు ప్రజలందరికి గౌరవం అన్నారు. రైతుల కోసం పాటుపడిన మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్, వ్యవసాయరంగంలో అనేక ప్రయోజనాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చిన, హరిత విప్లవ పితామహుడు వ్యవసాయశాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాధన్‌కు భారతరత్న ప్రధానం చేయడం యావత్ జాతి గర్వించదగ్గ విషయం అంటూ జగన్ తన ట్వీట్‌లో ప్రశంసించారు.

## పోలవరం పూర్తి

>> సవరించిన అంచనాలను అనుసరించి నిధులను కేటాయించాలని శుక్రవారం సీఎం జగన్ తన ఢిల్లీ పర్యటనల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ,ఆర్థికమంత్రిని కలుసుకుని విజ్ఞప్తి చేసారు.

## భిన్నత్వంలో ఏకత్వమే

>> వ్యక్తిగతంగా నాకు తెలుసు. ఆయన కీర్తన వినగానే ఒక ప్రధానిగా కాకుండా ఒక భక్తునిగా నేను చప్పట్లు కొడుతున్నా' అని మోడీ చెప్పారు.

**మానవాళి సంక్షేమానికి దారి చూపిస్తున్న భక్తి**

'విజ్ఞానాన్ని, పరిశోధనను సంయక్తంగా ముందుకు తీసుకెళ్తున్న ప్రస్తుత యువత.. తమ సంస్కృతిని సగర్వంగా తలకెత్తుకుంటున్నారు. దేశానికి యువత నేతృత్వం వహిస్తున్నప్పుడు వారు చందమామపైకి రోవర్‌ను దింపగలరు, ఆ ప్రాంతానికి శివశక్తి అనే పేరు పెట్టడం ద్వారా సంప్రదాయాలను కాపాడగలరు. ఆధ్యాత్మికతతో పాటు అంకురాల ప్రాధాన్యం వారికి తెలుసు.



బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డా. హసన్ మహమూద్ శుక్రవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ దృశ్యం

# పోల'వరం' పూర్తి చేయండి

>> కోరారు. రాష్ట్ర సమస్యలపై ఆయన వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా విజ్ఞాపన పత్రంలోని పలు అంశాలతో సహా పలు విషయాలను ప్రధాని దృష్టికి తీసుకుని వచ్చారు సీఎం జగన్,పోలవరం ప్రాజెక్టు విష యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు సాగుతొందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేదిశగా ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుందన్నారు.ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రప్రభుత్వం తగిన సహకారం అందిస్తే కొద్దికాలంలోనే ఇది వాస్త వరూపంలోకి వస్తుందన్నారు. ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానా నుంచి ఖర్చు చేసిన నిధులు భారీగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని,వాటిని విడుదల చేయాలని కోరారు..పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్డయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా కోరుతున్నానన్నారు.మంచి నీటి సరఫరా అంశాన్ని కుడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలనా న్నరు. ప్రాజెక్టు నిరా ్మణంలో కాంపొనెంట్ వారిగా నిబంధనలను సడలించాలని విజ్ఞప్తి చేసారు. పోలవరం బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం ఇవ్వాలన్నారు. తెలంగాణా డిస్కంల నుంచి ఏపీ జెన్కోకు రావాల్సి న బకాయిలు అలానే ఉన్నాయన్నారు.2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉందన్నారు.వీటిని వెంటనే ఇప్పించాల్సిందిగా కోరుతున్నానన్నారు.జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్దిదారుల ఎంపికలో హేతుబద్ధత పాటించకపోవడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.దీని వల్ల పీఎంజీకేఏవై కార్యక్రమం కిందకు రాని, 56లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రేషన్ ఇస్తొందన్నారు.దాదాపు రూ.5,527 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తోందన్నారు.ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ చేసిన విజ్ఞప్తి సరైనదేన్నారు. నీతి ఆయోగ్ కుడా నిర్ణయించిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వినియోగించని కోటాను రాష్ట్రాన్ని కేటాయించాల్సిందిగా సీఎంజగన్ ప్రధాని నరేంద్రమోడీని కోరారు.రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం హామీ ఇచ ్చిందన్నారు.ఈ హామీని అమలు చేయడం వలన రాష్ట్రంలో అనేక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేసామన్నారు.ప్రతి జిల్లాకు సుమారు 18లక్షల మంది జనభా ఉన్నారు.కొత్తగా కేంద్రం అనుమతి మంజూరు చేసిన మూడు మెడికల్ కాలేజీలతో కలిపి మొత్ ్తంగా 14 వైద్య కళాశాలలు మాత్రమే ఉన్నాయని సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి వివరించారు.జిల్లాకు ఒక్కటి తగ్గకుండా మిగిలిన 12 కాలేజీలకు వీలైనంత త ్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరుతున్నానన్నారు.2014-15 ఆర్థిక సంవత్స రానికి సంబంధించి రిసోర్సు గ్యాప్ ఫండింగ్ కింద రూ.36.625 కోట్లు రూపాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విశాఖ నగరాన్ని భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుతో అనుసంధానించేలా ప్రతిపాదించిన బోగాపురం,భీమిలి,రుషికొండ, విశాఖపట్టణం పోర్టులను కలిపే 55కిలో మీటర్ల ఆరు వరుసల రహదారికి తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం ప్రధానిని కోరారు.విభజన చట్టంలో పేర్కొన్న విశాఖ- కర్నూలు హైస్పీడు కారిడార్‌ను వయా కడప మీదుగా బెంగుళూరు వరకు పొడిగించాలని,దీనిపై తగిన పరిశీలనలు పూర్తి చేసిన ఈ ప్రాజెక్టు సాకారం అయ్యేలా చూడాలన్నారు.కడప-పులివెందుల-ముదిగబ్బ- సత్యసాయి ప్రశాంతి నిలయం- హిందూపూర్ కొత్త రైల్వేలైన్‌ను దీంట్లో భాగంగా చేపట్టాలని,ఈ ప్రాజెక్టు వల్ల వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతానికి చక్కటి అనుసంధానత ఏర్పడుతుందని ప్రధానికి సీఎం జగన్ వివరించారు.విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు వీలైనంత త్వరగా ఆమోదం తెలపాలని ప్రధానిని కోరారు. సుమారు గంటన్నరపాటు పీఎం నరేంద్రమోడీతో సీఎం జగన్ పలు అంశాలపై మాట్లాడారు.సీఎం జగన్‌తో పాటు వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి పీఎం జగన్‌ను కలుసుకున్నారు,.ప్రధాని మోడీ సీఎం జగన్‌తో బేటీ సందర్భంలో రాష్ట్రంలో తాజా రాజకీయాలపైన పలు అంశాలు గురించి ఆరా తీసారంటున్నారు.సీఎం జగన్‌కు ఆయన ముందుగానే విజయోత్స వ అభినందనలు తెలుపుతున్నామని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించినట్లు వైకాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# రింగ్‌రోడ్డు కేసులో సీఐడీ ఛార్జిషీట్ దాఖలు

>> కు దగ్గరగా రూపొందించుకున్నారు.మాజీమంత్రి నారాయణ సొమ్ము పెట్టుబడిగా పెట్టి బంధువుల పేరున 58 ఎకరాలు కొన్నారు.సీడ్ క్యాపిటల్ ఏరియాను ఈభూములకు సమీపంలో డిజైన్ చేశారు.క్యాపిటల్ సిటీ ఏరియాలోని ఇతర ప్రాంతాల కంటే ముందుగా ప్రజాధనం రూ.5500 కోట్లతో సీడ్ క్యాపిటల్ ఏరియాను అభ్రివృద్ది చేస్తామని కమిట్‌మెంట్ ఇచ్చారు.తమ భూముల విలువ పెరిగేలా చేసినందుకు క్విడ్ ప్రోకోలో భాగంగా వ్యాపారవేత్త లింగమనేని రమేశ్..చంద్రబాబు,ఆయన కుటుంబ సభ్యులకు అద్దె లేకుండా ఇంటిని బహుమతిగా ఇచ్చారు.ఇన్నర్ రింగ్‌రోడ్డు డిజైన్ చేసిన స్థలానికి పక్కనే హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ 14 ఎకరాలు కొనుగోలు చేసింది.ఈ ఘటనలు ఐపీసీ సెక్షన్120(బి)409, 420,34,35,36,37 అవినీతి నిరోధక చట్టం సెక్షన్13(2) రెడ్‌విత్ 13(1)సీ,డీ కింద శిక్షార్హం అని పేర్కొన్నారు.ఈఛార్జిషీట్‌ను సీల్డ్‌కవర్లో ఏసీబీ కోర్టుకు అందజేశారు.

# ఒకే ఏడాదిలో ఐదుగురికి భారతరత్న పురస్కారాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** కేంద్ర ప్రభుత్వం ఈసారి ఒకే ఏడాదిలో ఐదుగురికి భారత రత్న పురస్కారాలనుప్రకటించింది. ఒకే సంవత్స రంలో ఎక్కువమందికి దేశ అత్యున్నత పురస్కారం ప్రకటించడం ఇదే మొదటిసారి. గతంలో 1999లో గరిష్టంగా నలుగురికి ప్రధానంచేసారు. 1954మొదలు ఈ అవార్డు జాబితాలో చోటు దక్కించుకన్నవారి సంఖ్య మొత్తం 53కిచేరింది. కేంద్రం 1954లో రెండు అత్యున్నత పౌరపురస్కారాలు భారతరత్న పద్మవిభూషణ్‌లను ఏర్పాటుచేసింది. పద్మవిభూషణ్‌లో మూడు విభాగాలు ఉండేవి. 1955లో వీటిని పద్మవిభూషణ్; పద్మభూషణ్, పద్మశ్రీలుగా మారినచంది ఏదైనా రంగంలో అసాధారణ సేవలందించి మంచి పనితీరు చూపినవారికి భారత రత్న అందచేస్తోంది. ప్రధానమంత్రి ఈపురస్కారానికి సంబంధించిన సిఫారసులు రాష్ట్రపతికి నివేదిస్తారు. అవార్డుకింద రాష్ట్రపతి సంతకంచేసిన ధృవపత్రం పతకం అందచేస్తారు. ఎలాంటి నగదు ప్రోత్సా హం ఉండదు. మొదటి ఏడాది 1954లో సర్వేపల్లి రాధాకృష్ణన్; సీ.రాజగోపాలాచారి, సీవీరామన్‌లకు ఈపురస్కారం లభించింది. 2019లో మాజీ రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ ఈపురస్కారం అందుకోగా భూపేన్ హజారికా, నానాజీ దేశ్‌ముఖ్‌లకు మరణానంతరంప్రకటించారు. 2020-23 మధ్యకాలంలో ఎవరికీ అందలేదు. 2024లో ఇప్పటివరకూ ఐదుగురికిఅందించారు. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, బిజెపి వ్యవస్థాపకనేతల్లో ఒకరయిన అగ్రనేత లాల్‌కృష్ణ అధ్వాని, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్‌సింగ్; వ్యవసాయ శాస్త్రవేత్త, హరిత విప్లవకారుడు ఎంఎస్ స్వామినాధన్‌లకు అందాయి.

# తాతకు భారత రత్న, మనవడు ఎన్డీయే కూటమిలో చేరిక

**లక్నో, ఫిబ్రవరి 9:** రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమి చేరుతారని ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే చౌదరి చరణ్‌సింగ్‌తో పాటు వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథ్‌కు భారత రత్న ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే చౌదరీ చరణ్‌సింగ్ మనవడే ప్రస్తుత ఆర్ఎల్డీచీఫ్ జయంత్‌చౌదరి, తన తాతకు భారత రత్న ప్రకటించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎన్డీయే కూటమిలో చేరికకు సంబంధించిన ప్రచారాన్ని దృవీకరించారు. గత ప్రభుత్వాలు చాలా యేళ్ల నుంచి చేయని పనిని ప్రధానమంత్రి నరేంద్రమోడీ దార్శనికతతో ఈ రోజు మాజీ ప్రధదాని చరణ్‌సింగ్‌కు భారతరత్న ప్రకటించారని ఆనందం వ్యక్తం చేశారు. వెలుగులోకి రాని వ్యక్తులను ప్రధానస్రవంతిలోకి తీసుకువచ్చిన ప్రధాని మోడీ ప్రభుత్వానికి కృతజతలు తెలిపారు. అయితే ఇదే సమయంలో బిజెపి సారథ్యంలోని ఎన్డీయేలో చేరుతారన్న ప్రశ్నకు మీకేమైనా అనుమానం ఉందా? నేను ఈ రోజు ఎలా తిరస్కరించగలను అని అన్నారు. దీంతో జయంత్ చౌదరి ఎన్డీయే కూటమి చేరిపోతారని సంకేతాలు అందించినట్లు అయింది. సమాజ్‌వాది పార్టీకి మిత్రపక్షంగా ఉన్న ఆర్ఎల్డీ, బిజెపి ఎన్డీయే కూటమిలో చేరుతుందని తెగ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ మాట్లాడారు. పార్టీలను ఎలా విడగొట్టాలో బిజెపికి బాగా తెలుసని, ప్రతర్థులపై ఎలా దాడి చేయాలో కూడా బిజెపికి తెలుసునన్నారు. పార్టీల్లో, నాయకుల్లో చీలికలు తీసుకురావడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలు అయిన ఇడి, సిబిఐ, ఐటిను ఎలా వాడుకోవాలో బిజెపి వాళ్లకు తెలుసుని ఆరోపించారు. ఎలా మోసం చేయాలో మొన్నటి చండీగఢ్ మేయర్ ఎన్నికల పోలింగ్‌తో అర్థం అవుతుందన్నారు. ఎవరిని ఎలా కొనుగోలు చేయాలో కూడా బాగా తెలుసని విదానాల్లోనే బిజెపి అతి పెద్దపార్టీగా అవతరిస్తోందని ధ్వజమెత్తారు. గత 2019లో లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం ఎస్పీ, బిఎస్పీ కూటమిలో భాగంగా ఆర్ఎల్డీ బరిలోకి దిగినప్పటికీ పోటీ చేసిన మూడు స్థానాల్లో ఓటమి పాలు కావటం గమనార్హం. జాట్ వర్గంలో ఆర్ఎల్డీకి మంచిపట్టు ఉండటం విశేషం.

## వారం - వర్జ్యం

తేది : 10-02-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
మాఘ శు.పాడ్యమి రా.12.48
ధనిష్ఠ రా.8.33, వ.రా.2.53-తె.4.17
దు.ఉ.06.45-8.19, ధనిష్ఠ కార్తె
శుభసమయం ఉ.7.45-8.15
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** క్రమశిక్షణకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. రాజకీయాలు అమితంగా ఆకర్షిస్తాయి.

**వృషభం:** కుటుంబ సభ్యులలోని ఒకరికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. శుభవార్త శ్రవణం.

**మిథునం:** ఒక పొరపాటు సమాచారాన్ని విని అదే నిజమని భ్రమిస్తారు. వస్తు కొనుగోలు.

**కర్కాటకం:** స్థిరాస్తి వ్యవహారాలు కొనుగోలుకు సంబంధించిన అంశాలు వివాదాలలో ఉంటాయి.

**సింహం:** ఉద్దేశ్యపూర్వకంగానే అందివచ్చిన ఒక అవకాశాన్ని జారవిడుస్తారు. ధనలాభం.

**కన్య:** నూతన కాంట్రాక్టులు దక్కుతాయి. స్తంభించిన ఆర్థిక వ్యవహారాలలో కదలిక ఏర్పడుతుంది.

**తుల:** కనుమరుగైనా యనుకున్న కొన్ని వస్తువులు తిరిగి మీకు చేతికందివచ్చే పరిస్థితి గోచరిస్తోంది.

**వృశ్చికం:** ముఖ్యమైన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** భూ వివాదాలు పరిష్కారమై లబ్ధిని పొందుతారు. ఆరోగ్య నియమాలు పాటిస్తారు.

**మకరం:** నూతన గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు ముమ్మరం చేస్తారు.

**కుంభం:** కుండబద్దలు కొట్టినట్లు ముక్కుసూటిగా వ్యవహరిస్తారు. ఆరోగ్యపరంగా జాగ్రత్తలవసరం.

**మీనం:** కుటుంబంలో ఇతరుల మితిమీరిన జోక్యానికి అడ్డుకట్ట వేయగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:09/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 439109
2nd Prize Rs.7000/- 47117
3rd Prize Rs.3500/-
01594 04931 06270 32708 42934
44472 53349 60238 73952 78674
4th Prize Rs.200/-
1185 1324 3072 4045 5379 5516 6929
6946 9429 9804
5th Prize Rs.100/-
0095 0479 1231 2382 4278 4377 5726
6316 8492 8858
6th Prize Rs.50/-
0008 2088 3415 5269 6267 7927 9112
0052 2257 3539 5290 6312 7962 9168
0708 2531 3904 5347 6419 8090 9261
0714 2574 4020 5352 6439 8145 9417
0725 2667 4149 5391 6578 8177 9583
0814 2713 4182 5434 6597 8281 9620
0925 2849 4234 5533 6932 8370 9636
0985 2861 4256 5627 7253 8554 9671
1054 2866 4440 5703 7441 8568 9755
1092 2940 4755 5844 7672 8608 9825
1377 2999 4792 5874 7734 8658
1394 3028 4807 5879 7815 8676
1447 3229 4862 5959 7824 8757
1639 3325 5076 6046 7883 8825
1771 3378 5224 6179 7887 9010

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 234861
2nd Prize Rs.7000/- 82430
3rd Prize Rs.3500/-
24499 25705 30294 35839 49313
60475 73819 90949 93065 99103
4th Prize Rs.200/-
1976 2298 3332 4023 4902 4956 5231
5934 6504 8552
5th Prize Rs.100/-
0140 1572 2830 2983 3333 5907 7191
8416 9061 9403
6th Prize Rs.50/-
0011 1470 2617 4352 5506 7977 9178
0036 1575 2683 4405 5531 8180 9222
0042 1594 2699 4453 5609 8191 9262
0144 1666 2745 4481 5663 8247 9290
0165 1667 3044 4517 5860 8248 9448
0305 1721 3106 4563 6470 8255 9580
0378 1753 3205 4765 6513 8325 9625
0384 1800 3473 4817 6597 8423 9644
0460 1806 3768 4877 6657 8448 9654
0789 2104 4034 4894 6718 8498 9694
0927 2153 4042 4977 7282 8528
0965 2225 4060 5026 7563 8619
0989 2274 4237 5118 7592 8775
1049 2292 4251 5182 7662 9160
1082 2316 4279 5493 7974 9168

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:09/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 562253
2nd Prize Rs.7000/- 76017
3rd Prize Rs.3500/-
03307 10567 24185 24370 26809
40227 75507 75964 78436 83281
4th Prize Rs.200/-
0954 3283 3505 5282 5971 7308 7485
7570 9058 9356
5th Prize Rs.100/-
1077 1734 1825 3253 4633 5889 6136
6321 7611 8399
6th Prize Rs.50/-
0171 0896 2902 4623 6104 7735 8998
0252 1083 2973 4757 6292 7737 9013
0380 1474 3007 5018 6375 7921 9115
0413 1526 3422 5049 6512 7970 9516
0480 1541 3429 5052 6516 8033 9522
0513 1548 3483 5058 6538 8086 9540
0524 1578 3670 5166 6903 8201 9622
0559 1654 3745 5434 6992 8228 9794
0571 1691 3802 5540 7005 8336 9799
0574 1840 3871 5773 7059 8456 9801
0576 2003 3973 5779 7070 8535 9902
0581 2416 3980 5836 7379 8598
0666 2578 3981 5947 7483 8621
0694 2727 4119 5991 7488 8637
0797 2840 4373 5998 7685 8680
0872 2847 4593 6060 7700 8772

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 373497
2nd Prize Rs.7000/- 70107
3rd Prize Rs.3500/-
07858 09638 28934 31877 39989
59878 66149 71688 74120 83937
4th Prize Rs.200/-
0399 1438 2185 2686 4722 4960 6759
7080 7675 9055
5th Prize Rs.100/-
0206 0244 1424 4730 4907 5996 7699
8935 9099 9601
6th Prize Rs.50/-
0041 1045 2098 3585 5160 6833 8704
0181 1067 2177 3725 5181 6895 8909
0228 1398 2271 3735 5228 6975 9001
0287 1448 2384 3838 5366 7359 9044
0317 1457 2554 3966 5679 7518 9326
0351 1465 2758 4010 5833 7667 9549
0398 1489 2769 4073 5976 7696 9647
0508 1605 2911 4144 6000 7697 9655
0521 1633 3020 4250 6090 7710 9710
0561 1644 3218 4303 6128 7914 9848
0606 1841 3359 4308 6139 8096
0746 1894 3465 4443 6587 8157
0933 1928 3509 4927 6801 8165
0959 1972 3528 4987 6813 8217
0965 1992 3575 5086 6826 8620

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:09/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 121345
2nd Prize Rs.7000/- 18564
3rd Prize Rs.3500/-
01135 03730 14246 35949 36484
40752 43448 67773 76158 84652
4th Prize Rs.200/-
0391 1088 2529 5526 5629 5870 6956
7708 8845 9978
5th Prize Rs.100/-
0807 5607 6400 6672 7121 7141 8396
8970 9878 9926
6th Prize Rs.50/-
0178 0881 2314 3671 5276 6745 8480
0209 0903 2440 3876 5308 6769 8835
0231 0971 2448 3995 5309 6789 8879
0239 0986 2583 4101 5636 6866 8960
0344 1060 2602 4114 5654 7143 9087
0348 1254 2646 4184 5677 7192 9302
0447 1591 2918 4282 5936 7239 9625
0623 1600 3015 4375 6244 7314 9831
0652 1676 3023 4828 6251 7330 9949
0670 1727 3033 4852 6328 7361 9971
0682 1745 3034 4873 6408 7405
0684 1783 3070 5077 6500 7843
0696 2066 3203 5164 6571 7930
0782 2205 3388 5219 6674 8012
0813 2251 3522 5271 6716 8303

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 725461
2nd Prize Rs.7000/- 41271
3rd Prize Rs.3500/-
06752 17686 18864 25220 31077
42510 46146 54375 58268 95841
4th Prize Rs.200/-
1391 1930 2803 4410 4571 5093 5218
6385 6443 9242
5th Prize Rs.100/-
0124 0271 3180 3424 4662 4992 5338
6404 8652 9551
6th Prize Rs.50/-
0198 1462 2629 4794 6238 8098 9187
0326 1521 3075 4971 6426 8190 9514
0522 1715 3088 5009 6722 8211 9709
0535 1805 3091 5125 6745 8219 9726
0606 1866 3148 5349 6750 8287 9784
0649 1870 3255 5422 6841 8309 9786
0673 1886 3600 5430 6891 8493 9792
0729 2147 3654 5445 7082 8566 9829
0822 2210 4404 5755 7254 8694 9838
0953 2241 4415 5775 7293 8744 9913
1005 2329 4417 5780 7669 8745
1024 2406 4488 5908 7764 8850
1110 2423 4654 6104 7771 9010
1351 2472 4747 6135 7816 9018
1426 2572 4764 6222 7856 9134

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:09/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 659296
2nd Prize Rs.7000/- 11581
3rd Prize Rs.3500/-
28243 30592 33345 40834 50253
50984 56412 64657 85749 87782
4th Prize Rs.200/-
0661 4716 6049 6651 6672 7552 8130
8212 8457 9874
5th Prize Rs.100/-
0428 1485 2390 3049 3248 3709 6749
7967 8019 9225
6th Prize Rs.50/-
0026 1653 3098 4025 5851 7344 8758
0136 1692 3099 4289 6068 7432 8869
0384 1714 3156 4350 6074 7487 8879
0403 1876 3184 4404 6137 7725 8923
0589 2035 3317 4455 6194 7746 9248
0606 2345 3382 4574 6257 7755 9283
0613 2365 3525 4594 6414 7819 9435
1096 2547 3621 4629 6639 7872 9560
1187 2589 3669 4860 6767 7921 9884
1279 2716 3706 4959 6809 7950 9905
1290 2742 3886 5209 6920 8027
1361 2745 3947 5354 6934 8318
1413 2836 3969 5546 6978 8390
1452 2840 3974 5566 7038 8579
1641 2885 3985 5725 7259 8646

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 971959
2nd Prize Rs.7000/- 94192
3rd Prize Rs.3500/-
10939 22605 28598 33641 40348
52141 65240 65961 88703 97603
4th Prize Rs.200/-
0784 0924 1410 2817 4498 5256 6480
7125 8993 9675
5th Prize Rs.100/-
0198 0684 3049 3267 5140 5217 5316
5899 6469 9759
6th Prize Rs.50/-
0080 1409 2805 3901 6438 8258 9157
0181 1527 2874 4020 6444 8286 9271
0208 1550 2947 4184 6497 8541 9364
0283 1773 2948 4859 6612 8557 9394
0529 1871 3018 5046 6757 8571 9630
0544 1877 3152 5114 6842 8580 9642
0554 2038 3229 5153 7275 8599 9705
0671 2134 3339 5283 7462 8621 9777
0825 2140 3537 5468 7492 8639 9874
0892 2160 3543 5523 7499 8652 9953
0942 2338 3569 5631 7623 8660
1097 2506 3617 5673 7665 8770
1146 2613 3619 5695 7836 8908
1216 2684 3702 5877 7875 8932
1401 2790 3887 5950 8007 9071

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:09/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 826536
2nd Prize Rs.7000/- 83272
3rd Prize Rs.3500/-
02160 24207 41572 47112 49492
51773 67799 71526 79654 94219
4th Prize Rs.200/-
0149 1419 1545 2168 3291 3651 4539
7513 8021 9279
5th Prize Rs.100/-
2486 6154 6190 6734 7054 7567 8275
8995 9038 9823
6th Prize Rs.50/-
0101 1191 2917 4584 6167 7381 9438
0123 1404 3216 4954 6214 7763 9460
0133 1500 3262 4976 6434 7873 9464
0247 1621 3406 4990 6465 7895 9542
0278 1644 3481 5150 6481 7997 9568
0298 1942 3484 5182 6535 8507 9636
0530 2113 3494 5278 6545 8520 9644
0642 2166 3600 5362 6546 8529 9865
0743 2336 3640 5478 6553 8616 9867
0751 2428 3937 5516 6555 8664 9868
0893 2668 4028 5519 6639 8710
0989 2736 4042 5623 6987 8776
1022 2752 4126 5842 7188 8900
1058 2818 4366 5930 7216 9308
1152 2845 4533 6023 7316 9426

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 583400
2nd Prize Rs.7000/- 67351
3rd Prize Rs.3500/-
02535 04575 14056 25903 28961
30386 33751 60228 64128 87968
4th Prize Rs.200/-
0767 1330 2562 2778 2785 4562 5546
5667 7772 8414
5th Prize Rs.100/-
3325 3672 3746 3758 3968 4520 4569
5115 5162 5582
6th Prize Rs.50/-
0015 1635 2873 4483 5937 8212 8976
0398 1690 2905 4624 5968 8273 9139
0412 1852 2942 4754 6061 8311 9407
0461 1939 3150 4794 6429 8334 9419
0528 1975 3187 4911 6647 8412 9541
0739 2055 3275 5025 7061 8537 9564
0763 2155 3277 5029 7095 8566 9912
0781 2180 3407 5108 7099 8597 9930
0949 2200 3476 5182 7213 8662 9959
1028 2342 3726 5362 7262 8665 9970
1173 2465 3732 5372 7303 8728
1216 2646 4004 5458 7336 8759
1392 2670 4061 5545 7398 8764
1523 2779 4246 5701 7742 8882
1588 2810 4431 5712 8085 8923

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:09/02/24

SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 948638
2nd Prize Rs.7000/- 37480
3rd Prize Rs.3500/-
15496 15902 26959 48256 59181
61631 72331 72814 83528 94282
4th Prize Rs.200/-
1116 1144 1932 3188 3442 6155 8123
8142 8151 8387
5th Prize Rs.100/-
1429 2797 5542 6296 6439 6965 7309
7427 8080 8225
6th Prize Rs.50/-
0023 1242 2641 4127 5763 7547 8985
0034 1250 2673 4253 5766 7604 9006
0111 1282 2697 4307 5842 7729 9018
0189 1312 2812 4539 6174 7745 9139
0277 1539 2889 4542 6265 7756 9280
0317 1684 2973 4615 6341 8273 9562
0604 1685 3058 4920 6414 8296 9572
0635 1727 3140 5132 6452 8313 9667
0736 2024 3239 5212 6669 8373 9679
0789 2053 3499 5222 6700 8439 9724
0821 2138 3676 5431 6887 8441
0829 2213 3721 5523 7065 8455
0926 2376 3833 5524 7282 8540
0970 2489 3843 5597 7321 8672
1212 2621 4065 5695 7333 8911

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 469363
2nd Prize Rs.7000/- 93334
3rd Prize Rs.3500/-
14401 14785 25616 36256 47649
58730 69988 71430 82201 93839
4th Prize Rs.200/-
2469 2517 3313 5125 5200 6175 7159
8065 9762 9963
5th Prize Rs.100/-
0378 1560 2770 2810 3109 4067 4852
7236 7678 7945
6th Prize Rs.50/-
0065 1366 2779 4369 5490 7001 8535
0086 1388 2918 4384 5609 7111 8652
0147 1395 2931 4569 5658 7174 8683
0238 1439 2972 4648 6188 7412 8729
0243 1571 3078 4661 6196 7571 8995
0268 1598 3158 4694 6214 7772 9470
0306 1635 3516 4727 6228 7806 9540
0517 2023 3820 4732 6531 7948 9642
0538 2164 3887 4803 6556 8054 9719
0561 2239 3896 4832 6603 8097 9814
0740 2248 3960 4866 6616 8200
0871 2272 3991 4990 6690 8224
1048 2381 4042 5103 6878 8312
1065 2573 4222 5350 6902 8441
1356 2699 4360 5390 6961 8532



# 'ఆడుదాం ఆంధ్ర' రాష్ట్ర స్థాయి ఫైనల్ పోటీలు

## - ప్రారంభించిన పర్యాటక, సాంస్కృతిక క్రీడా మంత్రి ఆర్ కె రోజా

**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర అనే బ్రాహత్తర కార్యక్రమంను క్రికెట్ , బాడ్మింటన్ , ఖో-ఖో కబడ్డి , వాలిబాల్ ఐదు క్రీడాంశాలలో గ్రామ, వార్డు మండల నియోజకవర్గం జిల్లా , రాష్ట్ర స్థాయిలో (5దశలలో) సుమారు 41రోజులు పాటు డిసెంబర్ 26, 2023 నుంచి ఫిభ్రవరి 13,2024 వరకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నం ఇందులో భాగంగా శుక్రవారం రాష్ట్ర స్థాయి పోటీలని ప్రారంభించటకు రాష్ట్ర పర్టాక సాంస్కృతిక క్రీడా శాఖ మంత్రి ఆర్ కె రోజా పాల్గొన్నారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి క్రీడా కారుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో పాల్గొనడం చాలా సంతోషంగా వుందన్నారు. జగనన్న ఈ కార్యక్రమం నిర్వహణ కీ 120కోట్లు కేటాయించడం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ పోటీలకు 37.35లక్షల క్రీడాకారులు నమోదు చేసుకున్నారు. అందులో 13.77క్రీడాకారిణిలు పాల్గొన్నారు అని తెలిపారు. నియోజకవర్గ స్థాయి లో విజేత జట్టుకు రూ.8,92,50,000/- జిల్లా స్థాయిలో గెలపొందిన జట్టకి రూ. 8,,92,50,000/- జిల్లా స్థాయిలో గెలపొందిన జట్లకి రూ. 2,41,80,000/- లకు 68,742 క్రీడాకారులకు నగదు బహుమతిగా అందించడం జరిగింది. ప్రాముఖ్యత కలిగిన ఈ క్రింద ఫ్రాంచిజీలు నియోజకవర్గం జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ గల క్రికెట్ బాడ్మింటన్ ఖో-ఖో ,కబడ్డీ క్రీడాకారులను గుర్తించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తుంచడం కోరకు ఫ్రాంచైజులు సిఎస్‌కె , ఏసిప, ప్రోఖబాడీ,బ్లాక్ హెక్స్ వాలిబాల్ , శ్రీకాంత్ సింధు బ్యాంట్మెంటన్ అకాడమి, ఖో-ఖో అసోసియేషన్ విశాఖపట్నం విచేస్తున్నారు అని తెలిపారు. మన ముఖ్యమంత్రి జగనన్న ప్రారంభించిన ఈ పోటీలు మళ్లీ జగనన్న చేతలు మీదనే ముగియబోతున్నాయి. సుమారు 45రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీలను క్రీడాకారులు నుంచే కాకుండా ఉత్సాహం ఉన్న సామాన్యుల నుంచి కూడా చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈకార్యక్రమంలో ఇండియన్ క్రికెట్ ప్లేయర్ భరత్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్ధ రెడ్డి, విశాఖ మేయర్ గొలగాని హరివెంకటకుమారి, శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రాద్యుమ్న , విశాఖ జిల్లా కలెక్టర ఎ. మల్లికార్జున, శాప్ విజిఎండి ధ్యాన్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## పివి, చరణ్‌సింగ్, స్వామినాథన్‌లకు 'భారతరత్న'ను స్వాగతిస్తున్నాం

### - కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు: అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్,హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌లకు భారతరత్న ప్రకటించటం చాలా సంతోషకరమని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. బహుభాషా కోవిదుడైన పీవీ నరసింహారావు, ప్రధానిగా దేశానికి అందించిన సేవలు మరువలేనివన్నారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులుపెట్టించారని అన్నారు. నేడు మనదేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందంటే ఆందుకు ఆర్జోఉ ఆయన వేసిన పునాదులే కారణమని తెలిపారు. ప్రధానిగా చరణ్‌సింగ్ అందించిన సేవలు మరువలేనివని, అలాగే ఎంఎస్ స్వామినాథన్ వ్యవసాయ రంగంలో విప్లవాత్తమక మార్పులకు శ్రీకారం చుటా ట్టరన్నారు. తన పరిశోధనలతో నూతన వంగడాలు సృష్టించటంతో భారతదేశ వ్యవసాయ ముఖచినరతమే మారి పోయిం దన్నారు.. ఇటువంటి భరతమాత ముద్దు బిడ్డలకు దేశంలోనే అత్యున్నత పురస్కారమైన 'భారతరత్న' ఇచ్చినకేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు ..అంటూ అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## పివి, చరణ్‌సింగ్, స్వామినాథన్‌లకు 'భారతరత్న' అభినందనీయం: చంద్రబాబు

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా తెలుగువాందరికీ గర్వకారణమైన మాజీ ప్రధాని పివి నరసింహారావుకు 'భారతరత్న' ప్రకటించటం అభినందనీయమని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.. ప్రముఖ పండితుడు, నాయకుడు, ఆర్థికవేత్త, బహుభాషావేత్త, మానవతావాది పివి అని కొనియాడారు. ఆయన నాయకత్వం, మార్గదర్శక ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని కష్ట సమయాల్లో నడిపించాయన్నారు. మన గొప్ప దేశాన్ని ప్రపంచ వేదికపై ఉంచారన్నారు. అనేక సందర్భాల్లో ఆయన్ని కలిసే గొప్ప అదృష్టం కల్గిందన్నారు. రాష్ట్రం, దేశం కోసం ఆయన సారించిన దృష్టి ప్రేరణగా నిలిచిం దన్నారు. అదేవిధంగా ఎంఎస్ స్వామినాథన్, చౌదరి చరణ్‌సింగ్‌లకు భారతరత్న ప్రకటించటం పట్ల సంతోషిస్తున్నానని తెలిపారు. భారతదేశ అభివృద్ధికి వారు చేసిన విశేష కృషికి ఈ పురస్కారం నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సంక్షేమం, వ్యవసాయం, హరిత విప్లవపితామహుడిగా కూడ పిలవబడే డాక్టర్ స్వామినాధ్ భారతదేశాన్ని ఆహార లోపభూయిష్ట దేశం నుంచి స్వయం సమృద్ధిగా మార్చటంలో కీలకపాత్ర పోషించారన్నారు. చౌదరి చరణ్‌సింగ్ రైతుల కోసం అవిశ్రాంతంగా పోరాడారని పేర్కొన్నారు.


# తిరుమల సమాచారం


# భగవన్నామస్మరణతోనే కష్టాలు తొలగిపోతాయి

## -పురందరదాసు కీర్తనలు యావత్తు లోకోక్తులే:విద్యాధీశతీర్థస్వామి

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో భగవన్నామస్మరణతోనే ఎంతటి కష్టమైనా దూరం అవుతుందని ఉడిపి పాలిమార్ మఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి తెలిపారు. హరినామస్మరణ చేస్తే ప్రజలకు మోక్షం లభిస్తుందన్నారు. పురందరదాసు కీర్తనలు యావత్తు లోకోక్తులేనన్నారు. మానవాళికి పురందరదాసు జీవితసారమే ఆదర్శప్రాయమన్నారు. పురందరదాసు ఆరాధనమహోత్సవాల్లో రెండవరోజు శుక్రవారం తిరుమలలోని ఆస్థానమండపంలో విద్యాదీశతీర్థస్వామి మంగళశాసనాలు, అనుగ్రహభాషణం చేశారు. కలియుగంలో కేవలం ధనార్జనే ప్రధానంగా భావించిన వ్యక్తి తాను ఎదుర్కొన్న కొన్ని సంఘటనల ద్వారా జ్ఞానసిద్ధిపొంది ప్రఖ్యాత హరిదాసులుగా ఖ్యాతిచెందారన్నారు. దాస పదాల ద్వారా అందరికీ అర్థమయ్యేలా సులువుగా



భగవంతుని తత్వాన్ని ,శరణాగతి విధానాన్ని ,ధర్మాన్ని, నైతిక విలువలను తెలియజేశారని వివరించారు. అనంతరం దాససాహిత్యంలో విశేష కృషి చేసిన 12మంది యువ కళాకారులకు ప్రతిభ పురస్కారాలు విద్యాదీశతీర్థస్వామి ,పాలిమార్ మఠం ఉత్తరాధికారి విద్యారాజేశ్వరతీర్థస్వామి కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి 3,500మంది భజనమండళ్ళ సభ్యులు పాల్గొన్నారు.

## 215మంది టిటిడి విద్యాసంస్థల విద్యార్థులకు అచీవర్ అవార్డులు ప్రదానం

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులందరూ ఎంతో అదృష్టవంతులని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా



నిలిచి ఇతర కళాశాలల విద్యార్థులకు అదర్శంగా నిలవాలని ఆయన కోరారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం "స్టూడెంట్స్ సక్సెస్‌మీట్-అఛీవర్ అవార్డుల" ప్రదానోత్సవం జరిగింది. అకడమిక్స్,ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ గేమ్స్, కరికులర్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్, ప్లేస్‌మెంట్స్ తదితర అంవాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 215మంది విద్యార్థినీవిద్యార్థులకు 5గ్రాముల వెండిడాలర్, ప్రశంసాపత్రం అందజేశారు. టిటిడి ఆధ్వర్యంలో 27 విద్యాసంస్థల విద్యార్థులందరినీ ఒక వేదికపైకి తీసుకువచ్చి అవార్డులు అందించడం సంతోషకరమన్నారు. అధ్యాపకులు విద్యార్థుల క్రమశిక్షణ విషయంలో రాజీపడకుండా చక్కగా చూసుకోవాలని, అవసరమైన పక్షంలో వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. టిటిడి కళాశాలల్లో అధ్యాపకుల కొరత తీర్చడానికి త్వరలో 120మంది జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ లెక్చరర్ల నియామకానికి చర్యలు చేపట్టినట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, టిటిడి డిఇఒ డాక్టర్ ఎం.భాస్కర్‌రెడ్డి, టిటిడి ముఖ్యగణాంకాధికారి శేషశైలేంద్ర, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, పిఆర్ఒ నీలిమ.పద్మావతి మహిళ డిగ్రీకళాశాల తెలుగుఅధ్యాపకురాలు డాక్టర్ కృష్ణవేణి,కళాశాలల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణగిరి ఉద్యానవనంలో దాసపదాల సంకీర్తనగానం



**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** పురందరదాసు ఆరాధనమహోత్సవాల్లో శుక్ర వారం సాయంత్రం తిరుమల నారాయణగిరి ఉద్యానవనాల్లో పురందరదాసు కీర్తనలతో మారుమోగాయి. సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఊరేగింపుగా ఉద్యానవనం చేరుకున్నారు. ఇక్కడ చల్లటిగాలులు వీస్తుండగా స్వామివారు ఉభయదేవేరులతో కలసి ప్రశాంతంగా దాసపదాల సంకీర్తనలను ఆలకించారు. పులకించారు. ఈ కార్యక్రమంలో డిపి పాలిమార్ మఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి,టిటిడి పండితులు,అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో తెలంగాణ జడ్జి జస్టిస్ నంద



**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి అభిషేక సేవలో అనిల్‌సింఘాల్

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం వేకువజామున అభిషేకసేవలో మాజీ టిటిడి ఇఒ. ఐఏఎస్ అధికారి అనిల్‌కుమార్‌సింఘాల్ పాల్గొన్నారు. ఆయనకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# పరాకాష్టకు చేరిన జగన్‌రెడ్డి కులపిచ్చి

## సొంత సామాజిక వర్గానికే పెద్దపీట

### - రేపల్లె ఎమ్మెల్యే సత్యప్రసాద్

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** పదవులన్నీ తన సొంత సామాజిక వర్గానికి కట్టబెట్టి బడుగు,బలహీనవర్గాలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అణచివేస్తున్నారని బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. రాష్ట్రం కంటే తన సామాజిక వర్గమే ఎక్కువని రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో జగన నిరూపించారన్నారు.. మూడు రాజ్యసభ సీట్లలో రెండు సొంత వర్గానికి కేటాయించటమేనా జగన్‌రెడ్డి చెబుతున్న సామాజిక న్యాయమంటే ? అంటూ నిలదీశారు.. రాయలసీమలో ప్రధానమైన బలిజ సామాజిక వర్గానికి చెందిన చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్‌కు మొదట రాజ్యసభ సీటు ఇస్తున్నట్టు ప్రకటించారని, తడి ఆరకముందే ఆయనను తొలగించి సొంత సామాజిక వర్గానికి చెందిన మేడా రఘునాథరెడ్డికి కేటాయించటం బలిజల గొంతు కోయటం కాదా? అని ప్రశ్నించారు.. రాజంపేట లోక్‌సభ సీటుకూడా సొంత సామాజిక వర్గానికే అప్పగించారని అన్నారు. ఇపుడు మరోసారి వంచించారని పేర్కొన్నారు. నమ్మించి మోసం చేయటం, నమ్మించి గొంతులు కోయటం మీ జీన్స్‌లోనే ఉందన్నారు. బడుగు, బలహీనవర్గాలంటే జగన్‌రెడ్డికి ముందునుంచీ చిన్నచూపే అని తెలిపారు. కులపిచ్చితో కక్షకట్టి రాజకీయ అవకాశాలకు వారిని దూరం చేశారని దుయ్యబట్టారు.. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బడుగు, బలహీనవర్గాలను అణచివేస్తున్న జగన్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో ఆయా వర్గాలు తగ్గిన బుద్ధి చెప్పటం ఖాయమని 'అనగాని'పేర్కొన్నారు.

# గంజాయి కేసులో ఇద్దరు ఆర్‌పిఎఫ్ కానిస్టేబుళ్లు అరెస్ట్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** గంజాయి పట్టుబడిన కేసులో ఇద్దరు ఆర్‌పిఎఫ్ కానిస్టేబుళ్లను అరెస్ట్ చేసినట్లు సీఐ టి.ఇమ్మాన్యుయెల్ రాజు చెప్పారు. ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ టౌన్ ఎస్సై వి.సత్యన్నారాయణకు అందిన సమాచారం మేరకు చిదంబరేశ్వర ఆలయం వద్ద ఇద్దరు మహిళలు అనుమానస్పదంగా ఉండడంతో వారి వద్ద నాలుగు సూట్‌కేసులు, నాలుగు బ్యాగులు రెవెన్యూ సిబ్బంది సమక్షంలో తనిఖీ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి 72 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.పర్లాఖిమిడికి చెందిన ఉత్తర గౌడ, కుషా బుయాన్, రంజు గొమాంగో ఈ ముగ్గురు మరో మహిళ మరియు రెండేళ్ల చిన్న పాపతో సహా ఈ నెల 5న పర్లాఖిమిడి నుంచి బరంపురం చేరుకుని బరంపురం నుంచి గంజాయి ప్యాకెట్లు తీసుకుని ఇచ్ఛాపురంలో పూణె వెళ్లేందుకు ట్రైన్‌టిక్కెట్లు తీసుకుని కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు సిద్ధంగా



ఉండగా ఆర్‌పిఎఫ్ కానిస్టేబుళ్లు దుదిష్టి బెహరా, బినోద్ బెహరాలు వీరిని బెదిరించి 5వేల రూపాయలు నగదును తీసుకున్నారని చెప్పారు. మరో 20వేల రూపాయలు కావాలని డిమాండ్ చేయగా కానిస్టేబుల్ బైక్‌పై ఎటిఎం వద్దకు వెళ్లి సంబంధిత యజమానితో ఫోన్‌పే చేయించి కుషా బుయాన్ ఎటిఎం నుంచి 10వేల రూపాయలు డ్రా చేశారు. ఫోన్‌పే ద్వారా మరో 8వేలు మొత్తం 23వేలరూపాయలు వసూలు చేసినట్లు చెప్పారు. ఈ క్రమంలో రైలు తప్పిపోవడంతో చిదంబరేశ్వర ఆలయం వద్ద ఉన్న వీరిని పట్టుకుని విచారించగా వ్యవహారం వెలుగులోకి వచ్చిందని చెప్పారు. ఒక్కొక్కటి రెండు కిలోలు చొప్పున 36 ప్యాకెట్లలో 72 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కుషా బుయన్, రంజు గొమాంగ్ ఇద్దరు ప్రేమికులు కాగా ఉత్తర గౌడ భర్త అత్యాచారం కేసులో శిక్ష పడి పర్లాఖిమిడిలో జైలులో ఉన్నారని పరారీలో ఉన్న పింకి అనే మరో మహిళ భర్త కూడా క్రిమినల్ కేసులో ఇదే పర్లాకిమిడి జైలులో ఉన్నారని చెప్పారు. తరచూ జైలు దగ్గర పరిచయం ఏర్పడి గంజాయి తరలించేందుకు ఒక్కొక్కరికి 8వేల రూపాయలు చొప్పున నగదు తీసుకుని తరలిస్తున్నారని చెప్పారు. వీరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చినట్లు చెప్పారు.సమావేశంలో టౌన్ ఎస్సై సత్యన్నారాయణ, రూరల్ ఎస్సై లక్ష్మణరావు, కవిటి ఎస్సై కె.రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కృష్ణాజిల్లాలో 'నిజం గెలవాలి'

## నందిగామ, జగ్గయ్యపేటల్లో భువనేశ్వరి పర్యటన

**అమరా వతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** 'నిజం గెలవాలి' పర్యటనలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా భువనేశ్వరి శుక్రవారం విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించారు.. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో నలుగురు కార్యకర్తల కుటుంబాలను పరామ ర్శించారు. కంచికచర్లలో దేవినేని చంద్రశేఖరరావు నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను పలకరించారు.. అనంతరం చంద్రశేఖరరావు చిత్రపటానికి నివాళులర్పించారు. మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావును భువనేశ్వరి పరామర్శించారు. చంద్రశేఖరరావుతల్లి సీతమ్మ, భార్య పల్లవి, కుమార్తెలను ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు.



కంచికచర్లలో దేవినేని చంద్రశేఖరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన భువనేశ్వరి. చిత్రంలో మాజీ మంత్రి దేవినేని ఉమ

**'నిజం గెలవాలి' ప్రత్యేక వీడియో సాంగ్**

'నిజం గెలవాలి' కార్యక్రమంపై విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు దంపతులు తయారుచేయించిన వీడియో సాంగ్‌ను నందిగామ నియోజకవర్గం కోనాయపాలెంలో భువనేశ్వరి ఆవిష్కరించారు. పాటను వీక్షించి సంతోషం వ్యక్తం చేశారు. మంచి పాట తయారు చేయించారంటూ గద్దె అనురాధను ప్రశంసించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చంద్రాలపాడు మండలం కొనాయపాలెం గ్రామంలో కార్యకర్త వనపర్తి మల్లికార్జునరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతోగత సెప్టెంబర్ 13న మల్లికార్జునరావు మృతిచెందారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కును ఆర్థిక సాయంగా అందజేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలులో కార్యకర్తల అలవాల గోపయ్య కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గోపయ్య అక్టోబర్ 22నగుండె పోటుతోమృతి చెందారు.. గోపయ్య కుటుసభ్యులను ఓదార్చి రూ.3లక్షల చెక్కును ఆర్థికసాయంగా అందజేశారు. జగ్గయ్యపేట రూరల్ మండలం గౌరవానిపాలెంలో కార్యకర్త కుక్కల ప్రకాశరావు, బలుసుపాడు గ్రామంలోకార్యకర్త గండమాల వెంకటేశ్వర్లు కుటుంబాలను పరామర్శించారు. ఆయా కుటుంబాలకు రూ.3లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

## తెలుగువారందరికీ నిజమైన గౌరవం: లోకేష్

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగువారి ముద్దుబిడ్డ పివి నరసింహారావుకు 'భారతరత్న' పురస్కారం లభించటం తెలుగువారందరికీ నిజమైన గౌరవం అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. తన సంస్కరణలతో మన దేశ ఆర్థిక పరిస్థితిని మార్చిన ఘనత ఆయనిది అని పేర్కొన్నారు. భారతదేశాన్ని ప్రపంచానికి నేడు పవర్‌హౌస్‌గా మార్చటానికి చాలా కృషిచేశారన్నారు. లక్షలాది మంది జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొచ్చిన గొప్పనాయకుడైన పివీకి వినయపూర్వక నివాళులు అపి లోకేష్ ట్వీట్ చేశారు.

## జగన్ తీరు అవమానకరం: లోకేష్ వ్యాఖ్య

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ప్రధాని దివంగత పివీ నరసింహారావుకు 'భారతరత్న' వంటి అత్యున్నత పురస్కారం దక్కటం తెలుగువారిగా మనమంతా గర్వపడాల్సిన సందర్భమని పేర్కొంటూ, దీనిపై స్పందించాలని ఎపి సిఎం జగన్‌ను నేషనల్ మీడియా కోరితే,, అందుకుఆయన తప్పించుకున్న ధోరణి చాలా అవమానకరమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇదేమీ సంస్కారం జగన్.. అంటూ లోకేష్ పేర్కొన్నారు. ఈమేరకు న్యూఢిల్లీలో దీనికి సంబంధించిన వీడియో క్లిప్పింగ్‌ను కూడ లోకేష్ విడుదల చేశారు.

## 11న విజయవాడలో 'మహా స్వాప్నికుడు' ఆవిష్కరణ

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుపై రూపొందిన 'మహా స్వాప్నికుడు' పుస్తకావిష్కరణ కార్యక్రమం ఈనెల 11న విజయవాడలో జరగనున్నట్టు ఆహ్వాన కమిటీ ఒక ప్రకటన చేసింది. ఆరోజు సాయంత్రం 4 గంటలకు రింగ్‌రోడ్ ఎన్టీఆర్ కాలనీలోని ది వెన్యూ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగేకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ, తెదేపా నేతలు యనమల రామకృష్ణుడు,టిడి జనార్ధన్, రాష్ట్ర సిపిఐ సెక్రటరీ కె.రామకృష్ణ,మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, డాక్టర్ రవికుమార్ వేమూరి,ఎన్నారై టిడిపి జీసిపి ప్రెసిడెంట్ రాధాకృష్ణ రావి, ప్రవాసాంధ్ర టిడిపి, కువైట్ మాజీ అధ్యక్షుడు సుబ్బారాయుడు ములకల తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# భరద్వాజతీర్థంలో స్వామి అమ్మవార్లకు గంధం అభిషేకం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం తై అమావాస్య సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది. స్థానిక భక్తులే కాక పొరుగున ఉన్న తమిళనాడు,కర్నాటక రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.దాంతో ఆలయంలో ఉదయం రాహుకాల సమయంలో భక్తుల తాకిడి అధికమైంది. సాధారణంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో 'తై అమావాస్య'కు ఎంతో ప్రాధాన్యత ఉంది. మహాశివరాత్రికి ముందు వచ్చే ఈ ఉత్సవాన్ని ఆలయంలో ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. శివుని కోసం తపస్సు చేసుకుంటూ స్నానమాచరించటానికి భరద్వాజ మహాముని కొలనను నిర్మించుకున్నారు. ఇక్కడకు ఏడాదిలో ఒకరోజు తై అమావాస్య సందర్భంగా మాత్రమే స్వామి అమ్మవార్ల ఇక్కడకు వస్తారు. భక్తుల పూజలందుకుంటారు.దర్శనమిస్తారు.వరాలు కురిపిస్తారు.శనివారం ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో శ్రీకాళహస్తీశ్వరుని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, కొందరు సభ్యులు హాజరు కాగా స్వామి అమ్మవార్లను చక్కగా ఆలంకరించి సన్నిధి వీధి గుండా ఊరేగింపుగా భరద్వాజ తీర్థంలోని భరద్వాజేశ్వరాలయం వద్దకు దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, సోమాస్కందమూర్తిగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరుని చేర్చారు.మేళ తాళాలు మంగళవాయిద్యాలతో బోయిలు మోసుకుంటూ స్వామి అమ్మవార్లను చేర్చి అక్కడ స్వామి అమ్మవార్లకు షోడషాభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ ఉత్సవం ప్రాధాన్యతను స్థల పురాణంలో పేర్కొన్నట్లు వేదపండితులు అర్థగిరి వివరించారు.

అనంతరం ఆలయ ప్రధానార్చకులు స్వామి అమ్మవార్లకు హారతులిచ్చి నైవేద్యం సమర్పించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో ప్రతి ఉత్సవానికి ఒక ప్రత్యేకత ఉంది.ఈ నేపథ్యంలో శనివారం జరిగిన తై అమావాస్య ఉత్సవంలో భరద్వాజ తీర్థంలో షోడషాభిషేకాలు నిర్వహించిన తరువాత స్వామి అమ్మవార్లను ఆలయానికి సమీపంలోని బ్రహ్మగుడి వద్ద ప్రతిష్టించి నైవేద్యాలు సమర్పించారు. తరువాత పట్టణంలో ఊరేగింపు జరిపారు.

# సంక్షేమపథకాలే జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాయి

## -రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత ఐదేళ్ళలో అమలైన సంక్షేమ పథకాలు, అన్ని వర్గాల ప్రజలకు వరంగా మారిందని, ఈ పథకాలే మళ్ళీ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేస్తాయని రాష్ట్రహోంమంత్రి తానేటి వనతి తెలిపారు. రాష్ట్రంలో ప్రజలందరూ ఎన్నికలు ఎప్పుడు వస్తాయి, మళ్ళీ జగన్‌ను సిఎంగా చేయాలని తాపత్రయపడుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన మంచిపనులు చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని, ప్రజలు త్వరలో జరగనున్న ఎన్నికల్లో మళ్ళీ జగన్‌ను సిఎం చేస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అవసరమైన శక్తిని ప్రసాదించాలని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. శుక్రవారం ఉదయం హోంమంత్రి తానేటి వనిత కుటుంబంతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. ఆమెకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, 2టౌన్ సిఐ సత్యనారాయణ ఆమెవెంట ఉన్నారు.


VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA, Visakhapatnam invites tenders on "e" Procurement Platform for 3 Nos of works with a total ECV of **Rs.209.93 Lakhs** with last dates as on **15-02-2024 and 16-02-2024 3.30 pm.**
for further details is logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA

వార్త

ఓర్పు చేదుగా ఉంటుంది. కానీ దాని ఫలితం మాత్రం మధురంగా ఉంటుంది.

-రూసో

# అప్పుల సాగులో అన్నీ తిప్పలే!

**నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉన్నదని, గ్రామస్వరాజ్యం సాధించిన రోజే నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. ఆ కోణంలో ఆలోచించాలి. ఇప్పుడు రైతులకు కావలసింది వాచావాత్సల్యం కాదు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సి న బాధ్యత అందరిపై ఉంది. ఇంతపెద్ద జనాభాకు కావలసిన ఆహార పంటలు వారి 'చెమట' పుణ్యమేననేది విస్మరించరాదు.**

**దామెర్ల సాయిబాబ**

'తల్లిగర్భం నుండి ధనం తేడెవ్వడు, వెళ్లిపోయేనాడు వెంటరాదు, లక్షాధికారైనా లవణమన్నమేకానీ మెరుగు బంగారం మింగబోడు, విత్తమార్జన చేసి విర్రవీగుటే కానీ కూడబెట్టిన సొమ్ము కుడువబోడు, పొందుగా మరుగైన భూమిలోపల పెట్టి దానధర్మంలేక దాచిదాచి తుదకు దొంగలకు ఇత్తురో, దొరలకవునో తేనెజుంటీగలీయ్యవా తెరువరులకు..' అని నర్సింహ్మాశతకకారుడు ఏనాడోచెప్పాడు. ఇందులోని పరమార్థం పట్టించుకునేవారు రానురాను తగ్గిపోతున్నారు. డబ్బు సంపాదనే ఏకైక లక్ష్యంగా జీవనం సాగించే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈ సంపాదన ఆరాటంలో మంచి, చెడులు, నీతి నియమాలు అన్నీ వదిలేస్తున్నారు. మానవతా విలువలు, నైతిక విలువలు అడుగంటిపోతున్నాయి. అందుకే స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా లక్షలాది కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆ ఫలాలు చేరవలసిన వారికి ఇంకా చేరడం లేదనే చెప్పొచ్చు. ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల్లో నాలుగోవంతు లబ్ధిదారులకు చేరినా దేశం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని స్వయంగా కేంద్ర పెద్దలే గతంలో సెలవిచ్చారు. కోట్లాది ధనం ఏమైపోతున్నదో, లోపం ఎక్కడున్నదో, ఎవరిలో ఉన్నదో సామాన్యులకు అర్థంకావడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా అరకొర వసతులతో గ్రామాల్లోనే ఉంటూ జీవనం సాగిస్తున్న కల్లాకపటం ఎరుగని కోట్లాది మంది రైతులపై ఈ భారం పడుతున్నది. భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనేది పాతకాలం నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులుదాపురించాయి. ప్రకృతి సహాయ నిరాకరణ,మరొకపక్క తోటిమనిషి చేస్తున్న దోపిడీతో రైతు కుదేలైపోతున్నాడు. విత్తే దగ్గర నుంచి విక్రయించే దాకా అనేక మోసాలకు లోనవుతున్నాడు. మరో జీవనోపాధిలేక, రాక, ఏ అవకాశం లేకనే గ్రామాల్లోనే ఉంటున్నారు. ఏమాత్రం అవకాశం దొరికినా వ్యవసాయాన్ని, పుట్టిన గ్రామాన్ని వదిలిపెట్టి పట్టణాల బాటపట్టేందుకు వెనుకాడడం లేదు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు నగరాలబాట పట్టారు. కరోనా ఉధృతసమయంలో ఎన్నికోట్ల మంది వ్యవసాయ కూలీలు, రైతులు వలసవెళ్లారో బయటపడింది. మరొకపక్క ప్రకృతి కూడా రైతులపై పగబట్టినట్లుగా వ్యవహరిస్తున్నది. అతివృష్టి, అనావృష్టితో రైతులు అతలాకుతలమవుతున్నారు.అలాని పాలకులు వ్యవసాయంపట్ల ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి లక్షలాది కోట్లు వెచ్చించారు. సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. ఇంత చేస్తున్నా, ఇన్ని ప్రోత్సాహకాలు ఇస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఎందుకు జరుగుతున్నది? మూలాల్లోకి ఎందుకు వెళ్లడం లేదు?అసలు పాలకులు ఇస్తున్న సబ్సిడీలు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రకటిస్తున్న కోట్లాది రూపాయలు ఏమేరకు అందుతున్నాయి? తదితర విషయాల జోలికి వెళుతున్నట్లు కన్పించదు. అన్నింటికంటే ముఖ్యంగా సకాలంలో రుణసహాయం అందించడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. రుణమాఫీ హామీ ఒక రాజకీయ నినాదంగా మారింది. రుణమాఫీ ఇచ్చినా సకాలంలో చేయకపోవడంతో వడ్డీలకు వడ్డీలు పెరిగి ఉపయోగం లేకుండాపోతున్నది. ఇంకొకపక్క ఈ రుణమాఫీ

## ఒక్క మాట

ఆశతో రుణాలు చెల్లించకుండా వేచి చూడడంతో రైతులకు అది గుదిబండలా తయారవుతున్నది. మళ్లీ కొత్తగా అప్పులు పుట్టడంలేదు. దీంతో ప్రైవేట్ వ్యాపారుల వద్దకు పోని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికీ రైతులు చేస్తున్న ప్రతి వెయ్యి రూపాయల అప్పులో సగానికిపైగా వడ్డీవ్యాపారుల నుంచే తెచ్చుకుంటున్నారు. ఇక వడ్డీల విషయం చెప్పాల్సిన పనిలేదు. నలభైశాతం మందికిపైగా రైతులకు సాధారణ వడ్డీకి అప్పులభిస్తుండగా పదిహేనుశాతం నుంచిముప్పై శాతంవరకు చక్రవడ్డీలకు తెచ్చుకుంటున్నారు. అప్పటికాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యామ్నాయం చేయకుండా ప్రైవేట్ అప్పులపై మారిటోరియం విధించడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రైతులకు రుణసహాయం అందించడం కోసమే ఏర్పాటు చేసిన సహకార రంగం రాజకీయజోక్యంతో కుదేలైపోతున్నది. ఇదంతా ఒక ఎత్తైతే వ్యవసాయరంగాన్ని నకిలీ,నాసిరకం విత్తనాలు సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. నాసిరకం, నకిలీ విత్తనాలు, క్రిమిసంహారక మందులు, ఎరువులను అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేరే చెప్పక్కర్లేదు. ఆ పరిణామాలు లోకంపోకడ తెలియని అమాయక బక్క రైతులపై పడుతున్నది. వ్యవసాయానికిమూలం విత్తనాలు అనేది అందరికి తెలిసిందే. ఆ విత్తనాల్లో కల్తీ జరిగో, నాసిరకం అయితేనో అవి విత్తిన రైతుల పరిస్థితి మాటల్లో వర్ణించలేం. తల తాకట్టుపెట్టి అప్పోసప్పో చేసి పెట్టుబడి పెట్టి నెలల తరబడి ఇంటిల్లిపాది కాయకష్టం చేసి నోటికందుతున్న దశలో తాము మోసపోయామని తెలిస్తే ఆ రైతే కాదు ఆయన కుటుంబం మొత్తం కుప్పకూలిపోతుంది. ఏంచేయాలో దిక్కుతోచదు. ఎవరు ఆదుకుంటారో అర్థంకాదు. పంటకోసం చేసిన అప్పులు ఎలాతీర్చాలో ఆలోచనలకు అందని పరిస్థితి. ఇంకోపక్క అప్పుల ముందు ఆత్మాభిమానం చంపుకొని తలవంచుకొని నిలబడలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గిట్టుబాటుధర కూడా పెద్ద సమస్యే. ఈ ఆటుపోట్లను అన్నింటిని తట్టుకొని పంటలు చేతికి వచ్చినతర్వాత అమ్ముకోవడం కూడా ఇటీవల గగనమైపోతున్నది. రైతుల సంక్షేమం కోసమే ఏర్పాటైన మార్కెట్ కమిటీల్లో అధికశాతం దళారుల ప్రయోజనాలనే కాపాడుతున్నాయి. ఇక ఇవన్నీ ఒక ఎత్తైతే గత మూడు, నాలుగు దశాబ్దాలుగా వ్యవసాయరంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. మనదేశంలో మొత్తం భూభాగంలో నలభైఆరు శాతానికిపైగా వ్యవసాయోగ్యమైనదనే అంచనా. చైనా వంటి దేశాల్లో పది, పదకొండు శాతానికి మించిలేదు. పారిశ్రామికంగా సాఫ్ట్‌వేర్‌వంటి సేవలపరంగా ఎంతటి అభివృద్ధి సాధించినా ఇప్పటికీ భారత్‌లో నూటికి అరవైశాతం మందికిపైగా గ్రామాల్లో వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ కేంద్రపెద్దలు అగ్రభాగంలో ఉన్న అధికశాతాన్ని విస్మరించి ముప్పై, నలభైశాతం ఉన్న ప్రజలమీదనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. అందుకే నగరాల్లో, పట్టణాల్లో లక్ష్మీపతుల సంఖ్యఎంత పెరిగిపోతున్నదో గ్రామాల్లో నిరుపేదల సంఖ్య అంతకు పదిరెట్లుగా పెరుగుతున్నది. ఇక పొరుగునున్నచైనా, తైవాన్,కొరియా, జపాన్‌వంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనలద్వారా పంటల దిగుబడి పెంచడమేకాక వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుంటూ పురోగాభివృద్ధివైపు అడుగులువేస్తుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలు దాదాపు మూలకుపెట్టి దశాబ్దాల నాటి కాలంచెల్లిన వంగడాలతో పొద్దుపుచ్చుతున్నారు. పెరిగిన అవసరాలకు, వాతారణ పరిస్థితులను తట్టుకునే విధంగా కొత్త వంగడాలు లేవు. నీటి యాజమాన్యంలో ఆధునీకరణలేదు. ఎరువులు, పురుగుల మందులు ఉపయోగించడంలో మెలుకువలు కనిపెట్టడంలేదు. అవసరం మేరకు గోడౌన్‌లుకానీ, శీతలగిడ్డంగులు కానీలేవు. అన్నింటికంటే ముఖ్యంగా ఏ సమయంలో ఏ పంటకు గిరాకీ ఉంటుందో, గిట్టుబాటు ధర వస్తుందో ముందుగా చెప్పే యంత్రాంగంలేదు. ఫలితంగా వ్యవసాయం నష్టాల ఊబిలో కూరుకుపోతున్నది. ఖర్చుపెరిగి, రాబడి తగ్గి అప్పుల పాలైపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉన్నదని, గ్రామ స్వరాజ్యం సాధించినరోజే నిజమైన స్వాతంత్ర్యఫలాలు అందినట్లని మహాత్ముడుచేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. ఆకోణంలో ఆలోచించాలి. ఇప్పుడు రైతులకు కావలసింది వాచావాత్సల్యం కాదు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు. వారికున్న ఒక్కఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సినబాధ్యత అందరిపైఉంది. ఇంతపెద్ద జనాభాకు కావలసిన ఆహార పంటలు వారి 'చెమట' పుణ్యమేననేది విస్మరించరాదు. •

# భారత 'రత్నాలు'

ఒక్క ఏడాదిలోనే ఐదుగురికి భారతరత్న పురస్కారాలనుప్రకటించి ప్రస్తుత ప్రభుత్వం తన బాధ్యతను గుర్తుచేసుకుంది. వివిధరంగాల్లో మహోన్నత సేవలందించిన మహనీయులకు ఇచ్చే అత్యుత్తన్నత పురస్కారాలుకొందరికి సకాలంలో అందినా మరికొందరికి ఆలస్యంగా అయినా అందించడం మెచ్చాలి. లోహపురుష్, బిజెపి వ్యవస్థాపకుల్లో ఒకరయిన లాల్‌కృష్ణ అద్వానితోపాటు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి జీవితాంతం కృషిచేసిన బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్‌కు తొలివిడతగా పురస్కారాలుప్రకటించిన కేంద్రం తాజాగా మరో ముగ్గురు మహనీయులకు ప్రకటించింది. వారే సంస్కరణల రూపశిల్పి మాజీప్రధాని పీవీ నరసింహారావు, ఆహారోత్పత్తుల్లో స్వయం సమృద్ధికి కృషిచేసిన శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ మరొకరు కాగా కర్షకపక్షపాతిగా ఎనలేని సేవలందించిన ఐదో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్‌లను అత్యున్నత పురస్కారాలతో గౌరవించింది. వ్యవసాయ రంగ సంస్కరణలపై ధీరోదాత్తుడిగాపోరాడిన లోక్‌దళ్‌నేతగా చరణ్‌సింగ్ పేరు పొందారు. ఆపద్ధర్మప్రధానిగా కూడా తనదైన ముద్రవేసుకుని తనజీవితాన్ని భావితరానికి స్ఫూర్తిగా నిలిపారు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి హరిత విప్లవానికి ఆద్యునిగా గణుతికెక్కిన శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాధన్. బెంగాల్‌కరవును కళ్లారా చూసి చలించిపోయిన ఆయన ఆకలినుంచి దేశాన్ని రక్షించాలన్న ఏకైక లక్ష్యంతో వైద్యరంగంనుంచి వ్యవసాయ పరిశోధనలవైపు తనదృష్టిని మళ్లించి ఆహారధాన్యాల ఉత్పత్తిని గణనీయంగా పెంచడంలో అవిరళ కృషిచేసిన శాస్త్రజ్ఞుడు. ఆహార ఉత్పత్తుల్లో స్వయసమృద్ధిని భారత్ సాధించేందుకు విశేష కృషిచేసిన విజ్ఞానవేత్త స్వామినాధన్. వివిధరరంగాల్లో సమున్నతసేవలందించిన వీరికి అత్యున్నత పురస్కారంతో గౌరవించుకోవడం మన పాలకుల ప్రధాన బాధ్యత కర్తవ్యం కూడా. వీరందరిలోను మనకు పీవీ చేసిన సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయనే చెప్పాలి. సంక్షోభం ఊబిలో కూరుకుపోతున్న భారతావనికి కొత్త రెక్కలు తొడిగి సంస్కరణల శరవేగంగా అమలుచేసి ప్రపంచ వ్యాప్తంగా భారత కీర్తిపతాకను ఎగురవేసిన వ్యక్తికి ఆలస్యంగా అయినా భారత ప్రభుత్వం స్పందించింది. మహోన్నత రాజకీయ కోవిదుడికి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నను ప్రకటించి తన గౌరవాన్ని ఇప్పటికయినా చాటుకుంది. వాస్తవానికి ఏనాడో రావాల్సిన భారతరత్న పివి నరసింహారావుకు ఆలస్యంగానే అందిందని చెప్పాలి. అంతర్గత భద్రతనుంచి ఆర్థికరంగం, భారత విదేశాంగ విధానం వరకూ అన్నింటిపైనా తనదైన ముద్రవేసిన తెలుగు బిడ్డ రాజకీయ కోవిదుడు, సాహిత్యాభిమాని, బహుముఖ ప్రజ్ఞాకోవిదుడుగా పీవీ గణుతికెక్కిన సంగతి తెలియనిది కాదు. ప్రధాని పదవిని చేపట్టిన తొలి దక్షిణాది ఏకైక తెలుగు వ్యక్తిగా నరసింహారావు ఘనతను సాధించారు. నెహ్రూగాంధీయేతర నేతగా కాంగ్రెస్‌నుంచి ప్రధానిగా ఎన్నికైన తొలివ్యక్తి అందులోనూ తెలంగాణకు చెందిన మహనీయుడు పీవీ కావడం విశేషం. దేశాన్ని ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడేసిన వ్యక్తి మన పీవీ. ప్రపంచంలోనే అత్యంత అప్పులున్న మూడో దేశంగా నిలిచిన భారతను ఆదుకునేందుకు ఆసమయంలో ప్రధాని అయిన పీవీ నాటి ఆర్థిక మంత్రి మన్మోహన్‌ను తోడుగాచేసుకుని సంస్కరణలను పరుగులుపెట్టించారు. లైసెన్స్ రాజ్‌కు బ్రేక్‌వేసి విశ్వవిపణికి భారత్‌ను అనుసంధానం చేసారు. 92నాటికి ఆర్థికసంక్షోభం అదుపుచేసి తాను పదవినుంచి దిగిపోయేనాటికి జిడిపి వృద్ధిని 7.6 శాతానికి చేర్చిన ఆర్థికరంగ నిపుణుడు పీవీ అని చెప్పుకోవాల్సిందే. సంస్కరణల దార్శనికత, ధైర్యం పీవీ చూపించడంవల్లనే భారత్ ఒడుదుడుకుల నుంచి బయటపడిందని అప్పటి విదేశీ రంగ నిపుణులుసైతం అంగీకరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలుచేపట్టేనాటికి భారత స్థూల దేశీయోత్పత్తి విలువ 26వేల కోట్ల డాలర్లు అయితే 2021నాటికి సుమారు మూడులక్షలకోట్ల డాలర్లకు పెరిగింది. యుపిఎ పాలనలో అమలుకు వచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకానికి రూపశిల్పి మన పీవీ వల్లనే పదేళ్ల తర్వాత అయినా ఆస్కీం అమలుకు వచ్చింది. విదేశాంగ విధానం లో తూర్పువైపుచూపు విధానానికి మన పీవీయే ప్రాణం పోసారు. అంతర్గత భద్రతకు పెనుసవాళ్లు ఎదురవుతున్న తరుణంలో జమ్ముకాశ్మీర్‌లో శాంతిభద్రతలు, ఈశాన్య రాష్ట్రాల్లో సామరస్య వాతావరణానికి పీవీ విశేష కృషి చేసారని నిస్సందేహంగా చెప్పాలి. సంస్కరణలతో భారత్ అభివృద్ధిని పరుగులు పెట్టించినా తర్వాత వచ్చిన ఎన్నికల్లో పరాజయంచూసి విదేశాలు సైతం విస్తుపోయాయి. పీవీ వల్ల జరిగినమేలును భారత ఓటర్లు విస్మరించారని విదేశీ దౌత్యనిపుణులుసైతం ఆనాడుచేసిన వ్యాఖ్యలు పీవీ దౌత్యనీతికి నిదర్శనంగా నిలుస్తాయి. పదవినుంచి దిగిపోయిన తర్వాత వెంటాడిన కేసుల్లో తన తరపు వాదించిన న్యాయవాదులకు చెల్లించేందుకు తనసొంత ఇంటిని సైతం అమ్మకానికి పెట్టి చిత్తశుద్ధి, నిజాయితీని నిరూపించుకున్నారు. మహానుభావులు ఎందరో చెప్పినట్లు రాజకీయ వ్యవస్థకన్నా దేశం గొప్పదని విశ్వసించే దేశభక్తుడయిన రాజకీయ వేత్త పీవీ మనవాడు కావడం మనకెంతో గర్వకారణం. అటు ఆర్థికవ్యవస్థను చక్కదిద్దిన నిపుణుడిగాను, ఎలాంటి సవాళ్లను అయినా సరే ఎదురొడ్డి నిలబడి సుస్థిర ప్రభుత్వాన్ని నడిపించిన మహనీయుడిగా పీవీ పేరు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందనడంలో సందేహంలేదు. భారతప్రభుత్వ అత్యున్నత పురస్కారం'భారతరత్న'కు పీవీ అర్హుడని చెప్పడంకంటే పీవీకి భారతరత్న ప్రధానంతో ఆ పురస్కారానికే గౌరవం వచ్చిందని భావించాలి.

జీవితం జీవించదగ్గది అని విశ్వసించండి. మీ నమ్మకం ఆ నిజాన్ని సృష్టించడంలో మీకు సహాయపడుతుంది.



విలియం జేమ్స్

ఒక వ్యక్తి పేదరికాన్ని, సంపదను నిర్ణయించేది అతడి ఆదాయానికీ, ఖర్చుకీ మధ్య ఉన్న వ్యత్యాసం మాత్రమే.



డేనియల్

# మాల్‌దీవులపై చైనా పెత్తనం!

**కనుమ ఎల్లారెడ్డి**

మాల్ దీవుల అధ్యక్షుడు మయుజ్జ భారత్ పట్ల వ్యతిరేక వైఖరి అనుసరిస్తున్నారు.గతంలో భారత్‌తో స్నేహపూరితవిధానం అవలంబించిన అధ్యక్షులకు మయుజ్జ పూర్తి తిరోగమన సిద్ధాంతాన్ని ప్రదర్శిస్తున్నారు. భారత్ చేసిన సాయం విస్మరించింది. మాల్ దీవ్స్‌కు రాడర్ స్టేషన్స్, నిఘా విమానాల వ్యవస్థను అందించిందే భారత్. ఇవి దీవులకు అత్యంత అవసరమైనవి. దీవుల అభివృద్ధికి,అక్కడ ఉన్న సైన్యబృందానికి, భారత్ సైన్యాలు సాంకేతిక సహాయాన్ని, రక్షణను అందిస్తున్నాయి. అటువంటి నైపుణ్యభారత్ సైన్యాన్ని దశలవారీగా వెనక్కు వెళ్లాలి అని హుకుం జారీ చేసి తన అయిష్టతను వెల్లడించాడు. గతంలో ఏ అధ్యక్షుడు ఈవిధంగా వ్యవహరించలేదు. మయుజ్జ భారత్‌ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో, దీని వెనుక ఎవరు ఉన్నారో భారత్‌కు అవగతం అయింది. లక్షదీవులను భారత్ ప్రధాని నరేంద్రమోడీ సందర్శించి, లక్షదీవుల అందాన్ని, అక్కడి దీవుల సముదాయాన్ని కొనియాడుతూ భారత్ పర్యాటకులకు ఓ సందేశం ఇచ్చారు. లక్ష దీవులు భారత్‌లో అత్యంత సుందర దీవులని, మాల్ దీవుల కంటే ఉన్నతమైనవి, లక్షదీవులను ప్రతివారు సందర్శించాలని అంటే అదేదో పెద్ద నెపం అన్న ధోరణిలో మాల్‌దీవులకు గండిపడుతుందని, పర్యాటకులు రారు అని మాల్దీవుల మంత్రులుభారత ప్రధానిని అనుచితంగా విమర్శించారు. ఈ విమర్శను భారత్ పౌరులు సహించలేకపోయారు. 'మా దేశం,మా దీవులు, మా అందం' అని లక్షదీవులను పొగిడితే వారికి వచ్చిన నష్టం ఏమిటో,దీనికి తగిన మూల్యమే మాల్ దీవులు చెల్లించుకున్నాయి. భారత్ ప్రధానిని విమర్శించినందుకు భారత్ పౌరులు మాల్ దీవుల పట్ల అయిష్టతను పెంచుకున్నారు. వారికి పర్యాటక ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది. అందు నిమిత్తమే మయుజ్జ ప్రభుత్వం భారత్ పట్ల ఎప్పుడూ లేని విధంగా ప్రవర్తించింది. ఈదిశలోనే ఆయన చైనా సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. చైనాపట్ల స్నేహాన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. ఈవిషయంపై అక్కడి పార్లమెంట్‌లో కూడా మయుజ్జా పైన విమర్శలు చేశారు. అందుకు మయుజ్జా తగ్గక మా భూభాగంలో ఉన్న భారత్ సైన్యాలు పూర్తిగా మే10వ తేదీ నాటికి వెళ్లాలి అని చెప్పడం, మా దేశ సార్వభౌమత్వాన్ని రక్షించుకునే సామర్థ్యం మాకు ఉంది అని ప్రకటించడం అందుకు ఇతర దేశాలతో దౌత్యచర్చలు జరుపుతున్నామని ప్రకటించారు. మాల్‌దీవులలో అక్కడి రక్షణ వ్యవస్థకు భంగం కలగరాదు అనేవిషయంపైన మాల్‌దీవులు కోరితేనే భారత్ సైన్యం అక్కడఉంది కాని వాటిపై అధికారం చెలాయించాలి అనే కోరిక భారత్‌కు ఏనాడూ లేదు. అయితే భారత్‌ను దూరం చేసుకోవడంఅక్కడి ప్రధానపార్టీలకు ఇష్టంలేదు. భారత్ మాకు అత్యంత విశ్వసనీయ దేశం అని అక్కడి పార్టీల భావన. చైనా ప్రలోభాలకు మయుజ్జా పడ్డారని ఆపార్టీలు విమర్శించాయి. మయుజ్జా చైనాకు అనుకూలంగానే ఉన్నారు. అందుకే భారత్‌సైన్యం వెనక్కివెళ్లాలని ప్రకటించడం వెనుక చైనాహస్తం ఉందని తెలుస్తోంది. ఇటీవల మయుజ్జా ప్రసంగాన్ని కూడా రెండు ప్రధాన ప్రతిపక్షపార్టీలు బహిష్కరించాయి. మా దేశంలో ఎవరి పెత్తనం ఉండదు అని మయుజ్జా ప్రకటించడం చైనాను చూసుకొనే. భారత్ చేసిన సాయాన్ని మయుజ్జా మరిచారు. •

# ప్రజావాక్కు



## మద్యాన్ని నిషేధించాలి

హైదరాబాద్ సహా పలునగరాల్లో, కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడే మద్యం దుకాణాలు ఉండడం వల్ల ప్రజలందరూ ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ఎక్సైజ్‌శాఖ నిబంధనల ప్రకారం జనవాసాలు, పాఠశాలలు, కళాశాలలుఉన్నచోట వైన్స్ షాపులు, బెల్ట్‌షాపులు ఉండకూడదు. కానీ ఈ నిబంధనలను కొంత మంది వ్యాపారులు పట్టించుకోకుండా వారి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అలాగే ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో మద్యం దుకాణాలు ఉండడంవల్ల అక్కడ గొడవలు, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశముంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి అధికశాతం రాబడిమద్యం ద్వారానే కొన్ని వేల కోట్ల రూపాయలు వస్తున్నాయి. ముఖ్యంగా పండుగ సమయాల్లో వీటినుంచి వచ్చే ఆదాయం మరింత పెరుగుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని కొంత మంది సంబంధిత అధికారులుజనవాసాలున్నచోట మద్యందుకాణాలు ఏర్పాటుచేసి వ్యాపారంచేసే వారిపైచర్యలు తీసుకోవడం లేదు.

-ఇట్టబోయిన రాజు, కొండాపూర్

## మహనీయుల చిత్రపటాలను ఏర్పాటు చేయాలి

దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగాఎందరో మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు జరుపుకోవడం మన సాంప్రదాయం. ఈవేడుకలు ప్రభుత్వసంస్థలు, పాఠశాలలు, పోలీసు స్టేషన్లు, వివిధశాఖపరమైన కార్యాలయాల్లో కూడా వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీ. మరీ పూర్తిస్థాయిలోఅన్ని కార్యాలయాల్లో ఆ మహనీయుల చిత్రపటాలులేవు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో తండాలు, గ్రామాలు పంచాయతీలుగా కొన్ని మండలాలుగా, మరికొన్ని పట్టణాలు రెవెన్యూ డివిజన్‌లు ఏర్పడ్డాయి. నూతనంగా ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో ఉచితంగా దేశ, రాష్ట్ర నాయకులచిత్రపటాలుఏర్పాటు చేసేలాచర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## సైబర్ నేరాలను అరికట్టాలి

ప్రస్తుతం అత్యధిక సంఖ్యలో సైబర్ నేరాలు జరుగుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణరాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని జాతీయ నేరాల నమోదు సంస్థ (ఎన్.సి.ఆర్.బి) తమ నివేదికలో వెల్లడించింది. కావునా ఇటువంటి సైబర్ నేరాలు జరగకుండా సంబంధిత అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-జి.యామిని, ములుగు జిల్లా

## పేదరికం తగ్గిందా?

పేదరికం నిజంగా తగ్గిందా అని అనిపిస్తుంది. ప్రపంచ ఆకలి సూచిలో 111వస్థానంలో ఉన్నది అంటే పేదరికం తగ్గినట్టేనా? దేశంలో 47శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతుంటే దేశంలో పేదరికం తగ్గినట్టేనా?దేశంలో పేదరికం తగ్గింది అని చెప్పడానికి అనుసరించిన ప్రామాణికాలు ఏమిటి అనేది స్పష్టత లేకుండా పేదరికం తగ్గింది అనుకుందామా? దేశంలో మానవ వనరుల అభివృద్ధి జరగకుండా పేదరికం ఎలా తగ్గుతుంది? దేశంలో వినియోగ వ్యయాల సర్వేలు జరపకుండానే పేదరికం తగ్గిందని చెబుతామా? దేశంలో నిజంగా పేదరికం తగ్గితే సికిల్‌సైకిల్ మిషన్ ఎందుకు ప్రారంభం చేయాల్సి వచ్చిందనేది పెద్ద ప్రశ్న. కాబట్టి మానవ వనరుల అభివృద్ధిని ఆధారంగా మాత్రమే పేదరిక అంచనాలు కట్టాలి.

-భారత అవినాష్, జనగామ

## క్రీడా మైదానాల ఏర్పాటు

విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి వారిలో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, పోటీతత్వం, కుశాగ్రబుద్ధిని పెంపొందించడానికి పాఠశాలల్లో ఆటవిడుపు దోహదపడాలి. కానీ మనదేశంలో ప్రస్తుతమున్న విద్యావ్యవస్థలో ఇటువంటి సదుపాయాలు క్రమంగా కనుమరుగవుతూవస్తున్నాయి. ఇందుకు సంబంధించిన తగిన వసతుల కల్పనే ప్రధాన సమస్యగా మారింది. ఇటీవలే నిర్వహించిన అఖిల భారత పాఠశాల విద్యా సర్వే ప్రకారం మనదేశంలో 62 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడామైదానాలు లేవు. అలాగే 52 శాతానికిపైగా ప్రైవేట్ స్కూళ్లలోను ఇదే దుస్థితి నెలకొంది. 2009 నాటి విద్యాహక్కు చట్టం ప్రకారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లల్లో విద్యార్థులందరూ ఆడుకోవడానికి ఆటస్థలాలు ఉండితీరాలి. అలాగే అవసరమైన క్రీడా పరికరాలను అందచేయాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## డాక్టరేట్లను గౌరవించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జన్మదినోత్సవం సందర్భంగా 14 ఏప్రిల్2024వ తేదీన తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంబేద్కర్‌గారి స్ఫూర్తితో ఉన్నత విద్యలను అభ్యసించిన రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల నుండి డాక్టరేట్ పట్టా పొందిన పరిశోధకులను సన్మానించాలి. ప్రశంస పత్రాలు ఇవ్వాలి. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తి అవార్డులను ప్రదానం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..**


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఫీజుల నియంత్రణకు దారేది?



మోటె చిరంజీవి

కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమై ఇన్ని రోజులు గడుస్తున్నా ఇప్పటికీ కార్పొరేట్ ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల కట్టడిపై ప్రభుత్వం మాట కూడా ఎత్తడం లేదు. దీంతో ఫీజులు మళ్లీ ఎలా పెంచుతారో అంటూ తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో 10,700 వరకు కార్పొరేట్ ప్రైవేటు స్కూల్స్ ఉండగా, వీటిలో 32 లక్షల మంది చదువుతున్నారు. బడ్జెట్ ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు కొంత తక్కువగానే ఉండగా మిగిలిన ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో మాత్రం భారీగానే వసూలు చేస్తున్నారు. ఒక్కో స్కూల్లో క్లాసును బట్టిరూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు యాజమాన్యం ఫీజలు వసూలు చేస్తుంది. నేటి బాలలే రేపటి పౌరులు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది పాఠశాలలే. కానీ అలాంటి పాఠశాలలే అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు బడులు విద్యార్థుల చదువును సంతలో సరుకుగా మార్చేశాయి. కొత్త విద్యాసంవత్సరం ఆరంభమైందంటే దోపిడి మొదలవుతుంది. అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్లని, బుక్స్‌కు సపరేట్ అని,యూనిఫామ్‌కు సపరేట్ అని,ఐఐటి పౌండేషన్ అయితే సపరేట్, బస్సు ఫీజు సపరేటు అని ఇలా రకరకాల పేర్లతో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారుపాఠశాలల యాజమాన్యాలు. తమ విద్యార్థులను ఉన్నతమైన, నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రులు కార్పొరేట్ మోజులో పడి ప్రైవేట్ విద్యాసంస్థలకు కాసుల వసూళ్లకు అవకాశంగామారింది. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెరతీశారు. పట్టణాల్లో చదవాలంటే హాస్టలు వసతికూడా వారికి అవసరమవుతుంది. దీంతో స్కూలు, హాస్టల్ పేరుతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రూ.30 వేల నుంచి రూ.50వేల వరకు, ఆ తర్వాత విద్యార్థులకు పాఠశాలను బట్టి రూ.60 వేలనుంచి సుమారు లక్ష రూపాయల వరకు వసూలుచేస్తున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు తాము తక్కువ కాదంటూ కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ఇదే సంప్రదాయానికి దిగాయి. సాధారణ చదువులతో ఐఐటీ ఫౌండేషన్‌అంటూ మరికొంత నొక్కుతున్నాయి. దీంతో విద్యార్థులను స్కూళ్లలో చేర్పించేందుకు వచ్చి,వెనక్కి వెళ్లలేక చేర్పించే సాహసం చేయలేక తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. ప్రధానంగా కార్పొరేట్, సెమీ కార్పొరేట్ తరహా పాఠశాలలను నిర్వహిస్తున్న యాజమాన్యాల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండాపోయింది. వీటిని నిరోధించాల్సినఅవసరం విద్యాశాఖ పర్యవేక్షణలో లేకపోవడంతో విచ్చలవిడిగా నిబంధనలకు పాతరవేస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు చైతన్యమై ప్రభుత్వనిబంధనలు,విద్యా హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిబంధనలు కనుక చూసినట్లయితే సెక్షన్ -6 ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు జరగాలి. సెక్షన్-11




ప్రైవేటు యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించే ఫీజు కంటే ఎక్కువ వసూలు చేయకూడదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలుచేస్తున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులోపెట్టాలి. సెక్షన్ 1,2 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వనిబంధనల ప్రకారంటీచర్లను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారివివరాలు,విద్యార్హత, వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీస్ బోర్డ్‌లో పెట్టాలని చట్టం చెబుతుంది. సెక్షన్ -12 ప్రకారం టీచర్, విద్యార్థుల నిష్పత్తి 1:20కి మించరాదు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు యాజమాన్యం 25% సీట్లను ఎస్సీ,ఎస్టీ, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. పాఠశాల యాజమాన్యాలు నోట్‌బుక్స్, యూనిఫారాలు, స్కూల్ బ్యాగులు, ఇతర స్టేషనరీని అమ్మరాదు. ఎక్కడ కొనుగోలు చేయాలో కూడా సూచించరాదు. డి.ఎడ్. లేదా బి.ఈడీ అర్హత ఉండాలి. ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల టీచర్లు డీఎడ్ లేదా బిఈడీ అర్హత ఉండి టెట్‌లో అర్హతసాధించి ఉండాలి. విద్యా ర్థుల ఫీజు వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచాలి. జీవో నెంబర్ 42 ప్రకారం డొనేషన్లను, క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేయరాదు. ఆటస్థలం తప్పని సరిగాఉండాలి. మున్సిపాలిటీ పరిధిలో పాఠశాలల్లో 1000 చదరపు మీటర్లు, గ్రామీణ ఇతర ప్రాంతాల్లో2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. పాఠశాల పక్కా భవనంలో నిర్వహించాలి. ప్రతిపాఠశాలలో సలహాలు, సూచనలకు ఫిర్యాదు బాక్సులు ఉండాలి. ఫీజు స్లిప్పులను చిన్నారుల చేతికి రాసి ఇస్తే జరిమానా ఉంటుంది. మీ అమ్మ,నాన్న ఇంకా ఫీజు చెల్లించలేదంటూ వారిని కించపరుస్తున్నారు. గతంలో చిన్నారి చేతికి రసీదు ఇచ్చిన ఓ ప్రైవేట్ స్కూలుకు చెందిన యజమాన్యానికి భారీఎత్తున జరిమానా విధించింది విద్యాశాఖ. అనుమతి లేకుండా స్కూళ్లను ప్రారంభించకూడదు. ప్రభుత్వ అనుమతితోనే ప్రారంభించాలి. ఆరునెలల్లోపు అనుమతులు పొందాలి. ప్రభుత్వ సూచనల ప్రకారం ఫీజులు తీసుకోవాలి. 20మంది చిన్నారులకు ఒక ఉపాధ్యాయుడు, ఒక సంరక్షకుడు ఉండాలి. రక్షణ భద్రత పారిశుద్ధ్యం పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. భవనానికి ప్రహరీఉండి, గాలి వెలుతురు బాగా వచ్చేలా ఉండాలి. చిన్నారులు నిద్రపోవడానికి ప్రత్యేకంగా విశ్రాంతిగది ఉండాలి. మరుగుదొడ్లు, స్నానాల గదిలో టవలు, సబ్బులు ఉంచి, పరిశుభ్రత చర్యలు పాటించాలి. సిసిటీవీలను అందుబాటులో ఉంచాలి. అగ్నిమాపక దళ అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రంపొందాలి. ప్లేస్కూలు రోజుకు మూడునుంచి నాలుగు గంటల్లోపు మాత్రమే నిర్వహించాలి. పిల్లలకు సంబంధించిన ఆటవస్తువుతోనే బోధనఉండాలి. పిల్లల్లకు గాయాలైనట్లయితే ప్రథమ చికిత్స కిట్టు, చిన్నపిల్లలకు అవసరమైనటువంటి మందు అందుబాటులో ఉండాలి. వైద్య నిపుణులతో ప్రతి మూడు నెలలకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి. ప్రవేశపత్రము, హాజరు, ఆరోగ్య రికార్డులు, స్టాకు ఫీజు, వగైరా రికార్డులు తప్పనిసరిగా నిర్వహించాలి. ప్లేస్కూల్‌కు తప్పనిసరిగా ప్లే స్కూల్ అని బోర్డు పెట్టాలి. ప్రవేశాలు పూర్తయిన తర్వాత తల్లిదండ్రుల కమిటీని నెలలోపు నియమించాలి. ఇందులో 50% తల్లులు, 25%ఉపాధ్యాయులు,25% తండ్రులుండేలా చూడాలి. ఈ కమిటీని ఏటా మారుస్తుండాలి. ప్రతినెల సమావేశం ఏర్పాటుచేసి వివరాలను నమోదుచేయాలి. పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని మాత్రమేఇవ్వాలి. ఇటువంటి నిబంధనలు చాలాస్కూళ్లు పాటించకుండానడుపుతూ ఉన్నాయి. అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేటు పాఠశాలలపైన కఠినచర్యలు తీసుకోవాలి. అవసరమైతే పాఠశాలల గుర్తింపును రద్దుచేసే విధంగాచర్యలు చేపట్టాలి. అప్పుడే ఫీజుల నియంత్రణ ప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది. •

# హరిత భగీరథుడు స్వామినాథన్

## 'భారతరత్న'తో గౌరవించిన కేంద్రప్రభుత్వం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** హరిత విప్లవంతో భారత వ్యవసాయ రంగం ముఖచిత్రాన్ని మార్చేసిన ఎం.ఎస్.స్వామినాథన్‌కు తాజాగా కేంద్రప్రభుత్వం అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. తినే ప్రతి గింజపై మన పేరు ఉంటుందంటారు. భారతీయులకు దాన్ని సార్థకం చేసిపెట్టిన వ్యక్తి దివంగత ఎం.ఎస్. స్వామినాథన్. మన దేశ వ్యవసాయ రంగంలో ఆయన పెనుమార్పులు తీసుకొచ్చిన భగీరథుడు. ఈరోజు ధాన్యం నిల్వల్లో భారత్ స్వయం సమృద్ధి సాధించి ఇతర దేశాలకు ఆహారోత్పత్తులను ఎగుమతి చేస్తుందంటే దానికి కారణం.. ఆయన చేసిన పరిశోధనలు, తీసుకొచ్చిన మార్పులే. హరిత విప్లవంతో భారత పంట పొలాల ముఖచిత్రం మార్చేశారు. పాడిపంటలే దేశ ప్రగతికి నిజమైన గీటురాళ్లని నమ్మారు. అందుకే.. ఆయనను భారత హరిత విప్లవ పితామహుడని ఈ దేశం గొప్పగా కీర్తించుకుంటుంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం అత్యున్నత భారతరత్న పురస్కారంతో గౌరవించింది.

**ఆకలితో ఎవరూ చనిపోకూడదని..** మాన్‌కొంబు సాంబశివన్ స్వామినాథన్ తమిళనాడులోని కుంభకోణంలో 1925 ఆగస్టు 7న జన్మించారు. అతనికి 15 యేళ్ల నిండకముందే తండ్రి చనిపోవడంతో అప్పటికే కుటుంబం నిర్వహిస్తున్న ఆస్పత్రిని చూసుకొనేందుకు వైద్యవిద్య చదవాల్సి వచ్చింది. కానీ, విద్యార్థిగా బెంగాల్‌లో దారుణక్షామాన్ని చూపిన స్వామినాథన్, ఆకలితో ఎవరూ చనిపోయే పరిస్థితి ఉండకూడదని తపించారు. తాను వైద్య వృత్తిని చేపట్టబోనని కుటుంబానికి తేల్చి చెప్పి కోయంబత్తూరులోని మద్రాసు అగ్రికల్చర్ కాలేజీలో చేరారు.

**ఐపిఎస్ వద్దనుకొని..** 1944లో మొదలైన స్వామినాథన్ వ్యవసాయ విద్యా ప్రస్థానం- జెనెటిక్స్‌లోని, పంటలు, దిగుబడుల మెరుగుదలవైపు సాగింది. చీడపీడలను తట్టుకొని ఎక్కువ దిగుబడినిచ్చే వంగడాలను తయారుచేస్తే రైతులకే కాకుండా యావత్ మానవాళికి మేలు జరుగుతుందనే తపనతో ఆయన అడుగులు వేశారు. పిజి పూర్తయ్యాక యుపిఎస్సీ పరీక్షల్లో ఐపిఎస్‌కు ఎంపికయ్యారు. కానీ, ఫెలోషిప్‌పై హాలెండ్‌లో వ్యవసాయ విద్యలో ఉన్నత చదువుకు అవకాశం రావడంతో అటువైపే మొగ్గు చూపారు. బంగాళదుంప జన్యు పరిణామంపై పరిశోధన చేశారు. తర్వాత అమెరికాకు వెళ్లి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ చేశారు. విస్కాన్సిన్ విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ అక్కడే మంచి జీతంపై అధ్యాపక పోస్టు ఆఫర్ చేసినా తిరస్కరించారు.1954లో కటక్‌లోని 'కేంద్ర వరి పరిశోధన సంస్థ'లో చేరి, తర్వాత భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థకు మారారు.

**అలా హరిత విప్లవానికి బీజం..** స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో యేటా 60 లక్షల టన్నుల గోధుమలు మాత్రమే పండేవి. విదేశాల నుంచి సరకు వస్తేగానీ పొట్ట నిండని పరిస్థితి. అమెరికా నుంచి గోధుమలను భారీగా దిగుమతి చేసుకునేవాళ్లం. 1960ల ఆరంభంలోనూ దేశంలో గోధుమల ఉత్పత్తి కోటి టన్నులు మాత్రమే. వరి దిగుబడి మరింత తక్కువ. 1966లో కరవు కారణంగా కోటి టన్నుల గోధుమల్ని అమెరికా నుంచి తెప్పించుకున్నాం. ఈ నేపథ్యంలో భారత వ్యవసాయ రంగముఖ చిత్రాన్ని మార్చాలని స్వామినాథన్ నడుం బిగించడంతో హరిత విప్లవానికి బీజం పడింది. అధిక దిగుబడినిచ్చే వంగడాల తయారీ,ట్రాక్టర్ల వంటి ఆధునిక పరికరాల వాడకం, సాగునీటి సదుపాయాలు మెరుగుపరచటం, ఎరువులు, పురుగు మందుల వాడకం, సాగు విస్తీర్ణం పెంచటం ఈ హరిత విప్లవంలో ప్రధానాంశాలు. 1967-68, 1977-78 మధ్య పరిస్థితిలో భారీ మార్పు మొదలైంది. భారత సంప్రదాయ వంగడాలు ఏపుగా, సన్నగా పెరిగి గాలికి వాలిపోయేవి. కాస్త తక్కువ ఎత్తుతో దృఢంగా నిలిచి ఎక్కువ దిగుబడినిచ్చే వరి వంగడాలపై స్వామినాథన్ బృందం చేసిన పరిశోధనలు కొంతమేరకు సత్ఫలితాలనివ్వడంతో రెట్టించిన ఉత్సాహంతో గోధుమలపై దృష్టి సారించారు. వరి, గోధుమ తదితర పంటలపై స్వామినాథన్ జరిపిన విశేష కృషితో దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగి హరిత విప్లవాన్ని సాధించింది. ఈ క్రమంలో స్వామినాథన్‌కు అమెరికన్ వ్యవసాయ శాస్త్రవేత్త ఒర్విలె వోగెల్ పరిచయమయ్యారు. ఆయన అప్పటికే ఓ మరుగుజ్జు గోధుమ వంగడాన్ని అభివృద్ధి చేశారు. కానీ తన వంగడం భారత వాతావరణ పరిస్థితుల్లో పని చేయకపోవచ్చంటూనే, అప్పటికే మెక్సికోలో ఇలాంటి గోధుమ వంగడాలను రూపొందించిన నార్మన్ బోర్లాగ్‌ను సంప్రదించాలని స్వామినాథన్‌కు సలహా ఇచ్చారు. ఆ విత్తనాలు భారత్ వాతావరణానికి కూడా సరిపోయేలా ఉండటంతో స్వామినాథన్ బోర్లాగ్‌ను కలిసి పరిస్థితి వివరించారు. బోర్లాగ్ తాను తయారుచేసిన వంగడాలను ఇవ్వడమే కాకుండా భారత్‌కు వచ్చేందుకు అంగీకరించారు. అలా 1963లో నార్మన్ బోర్లాగ్ (ఈయనకు 1970లో నోబెల్ బహుమతి లభించింది) తయారుచేసిన పొట్టి గోధుమ వంగడాలను భారత్‌లో తయారుచేయడం మొదలుపెట్టారు. ఆ పరిశోధన ప్రయత్నాలు ఫలించి హెక్టారుకు నాలుగున్నర టన్నుల దిగుబడి వచ్చింది. 1960కి ముందు హెక్టారుకు 2 టన్నులున్న వరి దిగుబడి సైతం రెట్టింపైంది. హరిత విప్లవ పితామహుడిగా స్వామినాథన్ పేరు మారుమోగింది.

# తెలంగాణ ముద్దుబిడ్డ..దేశానికి దిక్సూచి

## అపర చాణక్యుడు పివికి అత్యున్నత గౌరవం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 9:** బహుబాషాకోవిదుడు, అపరమేధావి,రాజనీతిజ్ఞుడుగా పేరొందిన దివంగత ప్రధాని పీవీ నరసింహారావుకు భారతప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారతరత్నను ప్రకటించి తన గౌరవాన్ని చాటుకుంది. పతనం అయిపోతున్న ఆర్థిక వ్యవస్థకు జీవంపోసిన ఆర్థికవేత్త పీవీ. కొన ఊపిరితో ఉన్న ఆర్థికవ్యవస్థకు ప్రాణం పోసారు. ఇక రాజకీయాలనుంచి వైదొలుగుతామనుకుంటున్న తరుణంలో ఆనాటి ప్రధాని రాజీవ్‌గాంధీ హత్యతో నాటి కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన పీవీ అనేక కీలక చట్టాలు తెచ్చారు. సంజీవరెడ్డి మంత్రివర్గంలో న్యాయశాఖమంత్రిగాను, ఆరోగ్యమంత్రిగా ప్రైవేటు ప్రాక్టీసుపై వేటు వేయడంలోను, దేవాదాయ మంత్రిగా కొత్తచట్టం తీసుకురావడం, విద్యామంత్రిగా ఆదర్శ ప్రభుత్వ పాఠశాలల నెలకొల్పడానికి శ్రీకారంచుట్టిన తెలుగువాడు మన పీవీయే. రాజీవ్ హత్యతర్వాత సంక్షోభంలో చిక్కుకున్న కాంగ్రెస్‌ను ఒడ్డున పడేయడంతో పాటు, ఆర్థికసంక్షోభంనుంచి భారత్‌ను గట్టెక్కించిన వ్యక్తిగా పీవీ మన్ననలు పొందారు. లైసెన్స్‌రాజ్‌ను రద్దుచేసి సరళీకృత ఆర్థిక సంస్కరణలు అమలుకు తెచ్చారు. ఐదేళ్లలోనే పీవీ దిద్దిన సంస్కరణల ఒరవడి కేంద్రంలో ఎవరు అధికారానికి వచ్చినా మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. ప్రధానిగా పివి నరసింహారావు పగ్గాలు చేపట్టే నాటికిద్రవ్యోల్బణం జీడిపిలో తొమినమదిశాతం, 16శాతానికి ఎగబాకింది. అంతర్జాతీయంగా భారత పరపతి రేటింగ్ అథోగతికి చేరింది. పంజాబ్, జమ్ముకాశ్మీర్, ఈశాన్యంలో ఉగ్రవాదం రెచ్చిపోతోంది. దేశమంతా మందిర్ మసీదు ఘర్షణలు, దిగుమతుల చెల్లింపులకు సైతం దిగాలుగా ఉండేది. 1991లో 27 వేల కోట్లడాలర్లుగా ఉన్న భారత జీడీపీ నేడు సుమారుగా 272.41 లక్షలకోట్లరూపాయలకు చేరిందంటే వాటికిముందు ప్రధానిగా పీవీ, ఆర్థికమంత్రిగా మన్మోహన్‌సింగ్‌లు చేపట్టిన సంస్కరణలే. పంజాబ్, కాశ్మీర్‌లలో ఎన్నికల నిర్వహణతో ఉగ్రవాదానికి చెక్‌పెట్టిన చాణక్యుడుగా పేరుపొందారు. భారత్‌ను అణుసంపన్నన రాజ్యంగా తీర్చిదిద్దిన మహనీయుడు, తూర్పువైపు చూపువిధానంతో తూర్పుప్రాంత దేశాలకు వాకిలి తెరిచి కొత్తమిత్రులను సాధించారు. 1991 జూన్ 21న ప్రధానిగా ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి ఎదురయిన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొన్న రాజకీయకోవిదుడు మన పీవీ. ఆర్థికవ్యవస్థను గాడినపెట్టేందుకు ఆనాటి ఆర్థికమంత్రి మన్మోహన్‌సింగ్‌తోకలిసి రూపాయి విలువలను రెండుదఫాలుగా తగ్గించారు. తొలిసారి తొమినమదిశాతం రెండురోజుల తర్వాత మరో 11శాతం విలువలు కుదించారు. ఎగుమతులు చౌకగా మారి అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీని తట్టుకుని నిలదొక్కుకునే స్థాయికి రూపాయి వచ్చింది. అలాగే ఆర్బీఐలో ఉన్న పసిడి నిల్వలను బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ వద్ద తాకట్టుపెట్టి 400 మిలియన్ డాలర్ల రుణం తీసుకున్నారు. అప్పటికే ఎస్బీఐ 20 టన్నుల బంగారాన్ని యూనియన్‌బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్‌కు విక్రయించి 200 మిలియన్ డాలర్లు సేకరించింది. దేశంలో పరిశ్రమలు పుట్టుకువచ్చేందుకుగాను మార్పులు తెచ్చింది. మోనోపాలిస్ అండ్‌రిస్ట్రిక్టివ్ ట్రేడ్‌ప్రాక్టీస్ చట్టంలో మార్పులు తెచ్చింది. వ్యాపారాల పునర్ వ్యవస్థీకరణ విలీనం కలయికలను సులభతరం చేసింది. జాతీయభద్రత మినహా ఇతరత్రా అంశాల్లో ప్రభుత్వ సంస్థల ఏకఛ్ఛత్రాధిపత్యాన్ని తొలగించింది. వీటిలో 51శాతం విదేశీప్రత్యక్ష పెట్టుబడులు ఆటోమేటిక్ విధానంలోకి తెచినచంది. 18రంగాల పరిశ్రమలుమినహా ఇతరత్రా పెట్టుబడితో సంబంధంలేకుండా లైసెన్స్‌ల అవ సరం తొలగించింది. పన్నురాబడి పెంచేందుకు 45శాతానికి కార్పొరేట్‌పన్ను పెంచారు. బ్యాంకు డిపాజిట్లు ఆర్థికలావాదేవీల్లో మూలం వద్దే పన్ను విధించేలా టిడిఎస్ విధానం తెచ్చారు. గ్యాస్ సిలిండర్లు,ఎరువు పెట్రోలు కిరోసిన్ ధరలపెంపు తోపాటు పంచదారపైనా రాయితీ తొలగించారు. సబ్సిడీలను తొలగించి ద్రవ్యలోటు కుదించారు. లెక్కల్లో చూపించని సొమ్మునుప్రకటించేందుకు అవకాశాలిచ్చారుఏ. కేసులు, వడ్డీలు జరిమా నాలనుంచి మినహాయింపులిచ్చారు. దిగుమతి పన్నులను గణనీయంగా తగ్గించారు.

మన్మోహన్ బడ్జెట్‌ప్రకటిం చిన రెండున్నరేళ్లలో ద్రవ్యోల్బణం 17 నుంచి 8.5శాతానికి దిగొచ్చింది. 1991 జూన్‌లో 1.2 బిలియన్ డాలర్లున్న విదేశీ కరెన్సీ నిల్వలు 1994 నాటికి 15 బిలియన్ డాలర్లకు చేరాయి. నాలుగేళ్లలో ఎగుమతులు రెండురెట్లు పెరిగాయి. ద్రవ్యలోటు 8.4శాతంనుంచి 5.7 శాతానికి తగ్గింది. వృద్ధిరేటు 1.1శాతంనుంచి 4శాతానికి పెరిగింది. పేదరికం తగ్గుముఖం పట్టింది. పేదలు, సంపన్నులమధ్య వ్యత్యాసం కొంత కుదించారు. దేశంలో సులభతర వాణి జ్యం షురూ చేసారు. ఆధునిక భారత ఆర్థిక వ్యవస్థకు పీవీసర్కారే ఆనాడు శక్తివంతమైన పునాదులు వేసింది. బహుభాషా కోవిదుడు అయిన పీవీ 14 భాషలను అనర్గళంగా మాట్లాడతారు. సుప్రసిద్ధ వేయిపడగలు నవలను హిందీ భాషలోకి సహస్రఫణ్ పేరిట అనువదించారు.

# రైతు పక్షపాతి చరణ్ సింగ్‌కు 'భారతరత్న' పురస్కారం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన చౌదరి చరణ్‌సింగ్ మహాత్ముడి అడుగుజాడల్లో స్వాతంత్ర్యోద్యమంలోకి అడుగుపెట్టి యుపి తొలి కాంగ్రెస్సేతర ముఖ్యమంత్రిగా సేవలందించిన వ్యక్తి. కర్షక పక్షపాతిగా పేరున్న చరణ్‌సింగ్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో గౌరవించింది. ఐదో ప్రధానిగా బాధ్యతలు నిర్వహించినా ప్రజలకు ఆయన కర్షక ప్రతినిధిగానే గుర్తుండిపోతారు. ఆయన్ను రైతు ఛాంపియన్ అని కూడా పిలు స్తారు. ఉత్తరప్రదేశ్‌లోని సామాన్య రైతు కుటుం బంలో చౌదరి చరణ్‌సింగ్ 1903 డిసెంబరు 23న జన్మించారు. మహాత్ముడి స్ఫూర్తితో స్వాతంత్ర్య పోరాటంలోకి వచ్చారు. ఐఎన్‌సి తరపున చురుగ్గా వ్యవహరించిన ఆయన అక్కడి విధానాలు నచ్చక సొంతపార్టీ పెట్టారు. 1967లో భారతీయ క్రాంతిదళ్‌ను స్థాపించారు. తర్వాత కాలంలోయూపీ సీఎంగా రెండుసార్లు బాధ్యతలు నిర్వర్తించారు. 1967 ఏప్రిల్ మూడునుంచి 1968 ఫిబ్రవరి 25వరకూ తొలిసారి సంకీర్ణ ప్రభుత్వం నడిచింది. రాష్ట్రపతిపాలన అమలుకు వచ్చినతర్వాత జరిగిన ఎన్నికలతో ఇందిరా కాంగ్రెస్ మద్దతుతో 1970 ఫిబ్రవరి 18 నుంచి అదే ఏడాది అక్టోబరువరకూ రెండోసారి సీఎంగా వ్యవహరించారు. ఇందిరాకాంగ్రెస్ మద్దతు ఉపసంహరణతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది. ఎమర్జెన్సీ కాలంలో ఆయన జైలుకువెళ్లారు. మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలోకేంద్ర హోం శాఖ, ఆయన హయాంలోనే 1979 జనవరి నుంచి జులైవరకూ డిప్యూటీ ప్రధానిగా ఆర్థిక మంత్రిగా పనిచేసారు. దేశ ఐదోప్రధానిగా 1979 జులై 28 నుంచి ఆగస్టు 20 మధ్య కేవలం 23రోజులు ప్రధానిగా వ్యవహరించారు. 1980 జనవరివరకూ తాత్కాలిప్రధానిగా వ్యవహరించారు. 1980లో లోక్‌దళ్‌పేరిట మరోసారి సొంతపార్టీని స్థాపించారు. అతిపెద్ద రాష్ట్రం అయిన యుపిలో వ్యవసాయం రూపురేఖలు మార్చివేసారు. 1939లోనే రైతులకోసం రుణవిముక్తి బిల్లును తెచ్చారు. అన్నదాతల ఆత్మహత్యలను తగ్గించడంలో కీలకభూమిక పోషించింది. యుపిసీఎం గోవింద్ వల్లభ్‌పంత్ మంత్రివర్గంలో రెవెన్యూ మంత్రిగా పనిచేసారు. జమీందారీ వ్యవస్థ నిర్మూలనచట్టం ల్యాండ్ హోల్డింగ్ చట్టం తీసుకొచ్చారు. భూస్వాముల చేతుల్లో మూలుగుతున్న భూమిపై పేదలకు హక్కులు కల్పించారు. 1980 జనవరి 14న ఆయన తుదిశ్వాస విడిచారు. రైతులకోసం చేసిన సేవలకుగాను రాజ్‌ఘాట్‌లో ఆయన స్మారకానికి కిసాన్‌ఘాట్ అని పేరు పెట్టారు. ఆయన జయంతిని కిసాన్ దివస్‌గా నిర్వహిస్తున్నారు.


### ఇండియా కూటమికి మరో షాక్..

# జయంత్ చౌదరి ఔట్




**లక్నో, ఫిబ్రవరి 9:** ప్రతి పక్ష ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆర్ఎల్డీ జయంత్ చౌదరి ఇండియా కూటమి నుంచి బయట కొచ్చారు. లోక్ సభ ఎన్నికల కోసం బిజెపితో పొత్తు పెట్టుకోనున్నారు. భాగ్పత్, బిజ్నోర్ స్థానాల నుంచి పోటీ చేస్తుంది. అలాగే రాజ్య సభ సీటు ఇస్తామని బిజెపి హామీ ఇవ్వడంతో బిజెపితో పొత్తు కుదుర్చుకున్నారు. మరో రెండు, మూడురోజుల్లో పొత్తుపై అధికారిక ప్రకటన వెలువడనుంది. ఉత్తరప్రదేశ్‌లోని పశ్చిమ ప్రాంతంలో ఆర్ఎల్డీ ప్రభావం అధికంగా ఉంది. జాట్ కమ్యూనిటీ ఓటు బ్యాంకుపై కన్నేసింది. ఆర్ఎల్డీతో లాభం పొందాలని చూస్తోంది బిజెపి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో బిజెపి 16 స్థానాలు కోల్పోయింది. అందులో ఏడు పశ్చిమ యుపిలోనివే. మొరాదాబాద్ డివిజన్ లోనూ 6 స్థానాల్లో పరాజయం పాలైంది. ఇండియా కూటమిలో సీట్ల సర్దుబాటులో విభేదాలు తలెత్తడంతో ఆర్ఎల్డీ ఎన్డీయేతో పొత్తుకు సిద్ధమైంది. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీల మధ్య సీట్ల పంపకాల చర్చల్లో కూడా ఎలాంటి పురోగతి లేదు. కాగా ఇప్పటికే అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని ఎస్పీ ఉత్తరప్రదేశ్‌లోని 16 స్థానాల్లో తన అభ్యర్థులను ప్రకటించడంతో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఆర్ఎల్డీకి ఏడు సీట్లు కేటాయిస్తామన్నారు అఖిలేష్ యాదవ్. కానీ దానిపై ఇంకా స్పష్టత రాఏదు. 2019 లోక్‌సభ ఎన్నికల నుంచి ఉత్తరప్రదేశ్‌లో ఆర్ఎల్డీ, సమాజ్‌వాదీ పార్టీలు మిత్రపక్షంగా ఉన్నాయి. 2019 ఎన్నికల్లో ఆర్ఎల్‌డి పోటీ చేసిన మూడు స్థానాల్లోనూ ఓడిపోగా, సమాజ్‌వాదీ పార్టీ ఐదు స్థానాలు గెలుచుకుంది. కాగా 2022 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్ పార్టీ పోటీ చేసిన 347 సీట్లలో 111 సీట్లు గెలుచుకోగా, ఆర్ఎల్డీ 33 నియోజకవర్గాల్లో పోటీ చేయగా, తొమ్మిది గెలుచుకుంది.

# ఫేస్‌బుక్ లైవ్‌లో కాల్పులు.. శివసేన నేత మృతి



**ముంబై, ఫిబ్రవరి 9:** శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వర్గం) నేత ఫేస్‌బుక్ లైవ్‌లో మాట్లాడుతుండగా దారుణ హత్యకు గురయ్యారు. అనంతరం నిందితుడు తనను తాను కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ముంబైలో చోటు చేసుకుంది. స్థానికంగా ఉంటున్న సామాజిక కార్యకర్త మౌరిస్ నోరాన్హ ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాల్పులకు సంబంధించిన విడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శివసేన వర్గానికి చెందిన అభిషేక్ ఘోసాల్కర్ గతంలో కార్పొరేటర్‌గా పనిచేశారు. అతడి తండ్రి వినోద్ పార్టీలో సీనియర్ నేతగా ఉన్నారు. స్థానిక ఉద్యమకారుడైన నోరాన్హ, అభిషేక్‌ల మధ్య కొంతకాలంగా వ్యక్తిగతవైరం ఉంది. ఈ క్రమంలో ముంబైలోని బొరివిల్లీ ప్రాంతంలోని ఐసి కాలనీ అభివృద్ధి పనుల కోసం మాట్లాడుకోవడానికి నోరాన్హ తన కార్యాలయానికి అభిషేక్‌ను ఆహ్వానించాడు. అక్కడికి వెళ్లిన అభిషేక్ ఫేస్‌బుక్ లైవ్‌లో మాట్లాడుతుండగా, నిందితుడు తుపాకీతో కాల్పులు జరిపాడు. పొట్టలో, భుజంలోకి తూటాలు దూసుకెళ్లడంతో బాధితుడు కుప్పకూలాడు. గమనించిన స్థానికులు అభిషేక్‌ను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. అనంతరం నోరాన్హ తనని తాను కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాల్పులఘటన అంతా ఫేస్‌బుక్ లైవ్‌లో రికార్డుఅయింది. ఈ ఘటనపై సిఎం ఏక్‌నాథ్‌శిండే విచారణకుఆదేశించగా, ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఎంపి సంజయ్‌రౌత్ డిమాండ్ చేశారు. మహారాష్ట్రలో శాంతిభద్రతలు కరవయ్యాయని మాజీ మంత్రి ఆదిత్య ఠాక్రే విమర్శించారు. ఇటువంటి ఘటనే ఇటీవల మహారాష్ట్రలో చోటుచేసుకుంది. శివసేన నేతపై పోలీసుకార్యాలయంలోనే బిజెపిఎమ్మెల్యే కాల్పు లకు దిగిన సంగతి చర్చనీయాంశమైన విషయం విదితమే.

# హల్ద్వానీ హింసలో ఐదుగురు మృతి..250 మందికిపైగా గాయాలు



**డెహ్రాడూన్, ఫిబ్రవరి 9:** ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో మదర్సా కూల్చివేత ఉద్రిక్తంగా మారింది. ఈ హింసలో అయిదుగురు మృతిచెందారు. మరో 250 మందికిపైగా గాయపడ్డారు. కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన మదర్సాను కూల్చివేసేందుకు అధికారులు యత్నించారు. మదర్సాను కూల్చివేసేందుకు అధికారులు, పోలీసులు యత్నించినప్పుడు మూక దాడి జరిగింది. దీంతో భారీగా హింస చెలరేగింది. ఘర్షణలో 50 మందికిపైగా పోలీసులు, మున్సిపల్ అధికారులు సహా సిబ్బంది గాయపడ్డారు. జర్నలిస్టులకు కూడా గాయాలయ్యాయి. రాళ్లు రువ్విన వారిపైకి పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీస్ స్టేషన్ బయట వాహనాలకు నిప్పంటించడంతో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. కోర్టు ఆదేశాలతోనే కూల్చివేతకు అధికారులు వెళ్లారని తెలిపారు. యాంటీ సోషల్ ఎలిమెంట్స్, మాత్రమే పోలీసులతో ఘర్షణ పడ్డారని, హింసకు అదే కారణమని స్పష్టం చేశారు. శాంతిభద్రతను కాపాడేందుకు అదనంగా పోలీసులు, కేంద్రబలగాలను మోహరిస్తున్నామని, ప్రజలు శాంతిని పాటించాలని కోరారు. మదర్సా, నమాజ్ సైట్‌లను ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించారని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ పంకజ్ ఉపాధ్యాయ్ గతంలో మదర్సా సమీపంలోని మూడు ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. సీనియర్ అధికారులతో సిఎం పుష్కర్ సింగ్ ధామి సమీక్ష నిర్వహించారు. హింసను నియంత్రించేందుకు కనిపిస్తే కాల్చివేత, కర్ఫ్యూ, ఉత్తర్వులను జారీచేశారు జిల్లా మెజిస్ట్రేట్. కర్ఫ్యూ విధించడంతో నగరంలోని దుకాణాలు, పాఠశాలలు మూసివేశారు. ఇంటర్నెట్ సేవలు కూడా నిలిచిపోయాయి. మరోవైపు గాయపడిన వారికి సోబన్ సింగ్ జీనా హాస్పిటల్ లో ట్రీట్‌మెంట్ అందిస్తున్నారు. చాలా మందికి తల, ముఖానికే గాయాలైనట్లు తెలిపారు డాక్టర్లు. మదర్సా కూల్చివేతను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ఉత్తరాఖండ్ హైకోర్టు విచారణ చేపట్టింది. కానీ కోర్టు స్టే విధించడానికి నిరాకరించడంతో కూల్చివేత కొనసాగింది. ఈ కేసుపై ఈ నెల 14న మరోసారి హైకోర్టులో విచారణ జరగనుంది.



# ఇండో-పసిఫిక్‌లో మాల్దీవులు కీలక భాగస్వామి: అమెరికా

**వాషింగ్టన్, ఫిబ్రవరి 9:**ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మాల్దీవులు తమకు కీలక దేశమని అమెరికా పేర్కొంది. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగ శాఖ పిటిఐకి వెల్లడించింది. 'మాల్దీవులతో సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి అమెరికా కట్టుబడి ఉంది. స్వేచ్ఛాయుత, సురక్షితమైన ఇండో-పసిఫిక్‌లో ఆ దేశం కీలక భాగస్వామి' అని పేర్కొంది. గత నెల 29-31 తేదీల మధ్య అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి డొనాల్డ్ లూ మాల్దీవుల్లో పర్యటించారు. ఈ పర్యటన వివరాలను కోరగా అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఈ మేరకు సమాధానం వచ్చింది. తన పర్యటనలో భాగంగా లూ మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జుతో భేటీ అయ్యారు. రక్షణ సహకారం, ఆర్థిక వృద్ధి, ప్రజాస్వామ్య పాలన వంటి అంశాలు చర్చకు వచ్చాయి. ఈ విషయాలను అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి వివరిస్తూ, 'మాల్దీవుల్లో అమెరికా దౌత్య కార్యాలయం ఏర్పాటుపై వారు చర్చించుకున్నారు. అది ఇరు దేశాల భాగస్వామ్యాన్ని, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు' అని పేర్కొన్నారు. ఆ తర్వాత లూ అక్కడి పౌరసమాజ ప్రతినిధులు, ఉన్నత విద్యాశాఖ అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యపాలన, పారదర్శకతపై చర్చలు జరిపారు. భారత్-మాల్దీవుల మధ్య దౌత్యఘర్షణ చోటు చేసుకున్న సమయంలో అమెరికా నుంచి ఈ స్పందన రావడం గమనార్హం. తాజాగా భారత్ మాల్దీవుల్లోని సైనిక సిబ్బందిని వెనక్కి పిలిపించి, ఆ స్థానంలో సాంకేతిక సిబ్బందిని భర్తీ చేయాలని నిర్ణయించింది. మరోవైపు భారత్‌తో వివాదం కారణంగా ముయిజ్జుపై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానాన్ని అక్కడి సుప్రీంకోర్టు నిలిపివేసింది.


# 'చిట్టి డ్రాగన్‌ను ఆహ్వానించండి'..

### పిల్లల్ని కనాలంటూ జంటలకు సింగపూర్ ప్రధాని సందేశం



**సింగపూర్, ఫిబ్రవరి 9:** పిల్లల్ని కనేలా యువ జంటలను ప్రోత్సహిస్తూ సింగపూర్ ప్రధాన మంత్రి లీ సీన్ లూంగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చైనా నూతన సంవత్సరం సందర్భంగా సందేశం ఇచ్చారు. ఫిబ్రవరి 10న చైనా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టనుంది. రాశుల ప్రకారం ఇది వారికి డ్రాగన్ ఇయర్. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి వస్తుంది. చైనా మూలాలు ఉన్న కుటుంబాలు డ్రాగన్ నామ సంవత్సరంలో జన్మించిన పిల్లలను అదృష్టంగా భావిస్తుంటారు. దీనిని లీ సీన్ లూంగ్ తన సందేశంలో ప్రస్తావించారు. 'యువ జంటలు మీ కుటుంబంలోకి చిట్టి డ్రాగన్‌ను ఆహ్వానించడానికి ఇది మంచి సమయం. మీకు ప్రభుత్వం అండగా ఉంటుంది. కుటుంబ వ్యవస్థ, తల్లిదండ్రుల ఆకాంక్షలకు తగ్గట్టుగా మా మద్దతును కొనసాగిస్తాం. అంతిమంగా సంతానం విషయంలో తమకున్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని జంటలు నిర్ణయం తీసుకుంటాయి. మాతృత్వంలో అంతులేని ఆనందాన్ని పొందుతారని నేను నమ్ముతున్నాను' అని లీ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. 'కుటుంబ వ్యవస్థ మన సమాజ నిర్మాణంలో అత్యంత కీలకమైనది. కుటుంబాలు ఎలాంటి పరిస్థితుల్లో అయినా మనకు మద్దతు ఉంటాయి. వీటి ద్వారానే మన ఆకాంక్షలు, విలువలు ఒక తరం నుంచి మరొక తరానికి అందుతాయి. ఈ మొత్తంలో ముఖ్యమైన అంశం సంతానాన్ని కలిగి ఉండడం. పిల్లల్ని ఈ ప్రపంచంలోకి తీసుకురావడం, వారి ఎదుగుదలను చూడడం కంటే మించిన ఆనందం తల్లిదండ్రులకు ఇంకేమీ ఉండదు. నా మాదిరిగా తాతలు ఆ సంతోషంలో భాగమవుతారు. పిల్లల్ని పెంచడంలో మేం తల్లిదండ్రులకు సహకారం అందిస్తుంటాం' అని లీ తన అనుభవాలను వెల్లడించారు.


## ఎన్ని సమన్లు పంపితే అన్ని పాఠశాలలు ఓపెన్ చేస్తా:కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఢిల్లీలోని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తేల్చి చెప్పారు. దర్యాప్తు సంస్థలు తనకు ఎన్ని సమన్లు పంపాయో ఢిల్లీ నగరంలో అన్ని పాఠశాలలను తెరుస్తానని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఢిల్లీలోని మయూర్ విహార్ ఫేజ్3లో ప్రభుత్వ పాఠశాలకు శంకుస్థాపన చేసిన సందర్భంగా కేజ్రీవాల్ ప్రసంగించారు. బిజెపి దేశానికి అతిపెద్ద ఉగ్రవాదిగా మారిందన్నారు. కేంద్రం పరిధిలోని అన్ని దర్యాప్తు సంస్థలన్నింటినీ తనపైకి బిజెపి ప్రభుత్వం ఉసిగొల్పుతుందన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలను సాకారం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులం దరికీ నాణ్యమైన విద్యను అందించి, పేదరికాన్ని రూపుమాపుతామన్నారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చాలా అద్భుతమైన పాఠశాలలను ప్రారంభించాము. ఇటీవల అనేక కొత్త పాఠశాలలు ప్రారంభించామని గుర్తు చేశారు. వీటిలో 1.5 లక్షల మంది పిల్లలకు చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు.

# ఐఎఫ్ఎస్ అధికారి ఇంట్లో కోట్ల కొద్దీ నోట్లు

### డబ్బు లెక్కించే మెషిన్లు చూసి షాకైన అధికారులు!



**డెహ్రాడూన్, ఫిబ్రవరి 9:** ఇడి సోదాల్లో అవినీతి అధికారి భాగోతం బట్టబయలైంది. అవినీతికి పాల్పడి అడ్డగోలుగా సంపాదించిన అతడి ఆస్తుల చిట్టా చూసి ఇడి అధికారులే నివ్వెరపోయారు. కోట్లకొద్దీ కరెన్సీ కట్టలు, కోట్లాది విలువచేసే నగలు, విలువైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఉత్తరాఖండ్‌కు చెందిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి సుశాంత్ పట్నాయక్ నివాసంలో పక్కా సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సమయంలో రూ.4.5 కోట్ల నగదు, మరో రూ.34 కోట్ల విలువైన నగలు, పత్రాలు బయటపడ్డాయి. హరిద్వార్‌కు చెందిన ఐఎఫ్ఎస్ అధికారి సుశాంత్ పట్నాయక్ అటవీ భూముల కుంభకోణంలో నిందితుడిగా ఉన్నారు. మనీల్యాండరింగ్‌కు పాల్పడ్డాడన్న ఆరోపణలపై కెనాల్ రోడ్‌లోని ఆయన నివాసంలో తనిఖీలు చేపట్టింది. ఆయన ఇంట్లో ఏకంగా డబ్బు లెక్కించే మెషిన్లు చూసి ఇడి అధికారులు విస్తుపోయారు. ఎన్వలప్ కవర్లలో కొంత నగదు పెట్టి, వాటిపై కొందరు ఐఎఫ్ఎస్, రేంజర్ స్థాయి అధికారుల పేర్లు రాసి ఉండటం ఇడి గుర్తించింది. త్వరలోనే వారిని కూడా విచారి స్తామని తెలిపింది. కాంగ్రెస్‌నేత, మాజీ మంత్రి హరకసింగ్ నివాసంతో పాటు ఢిల్లీ, ఉత్త రాఖండ్ సహా దేశవ్యాప్తంగా 16 చోట్ల ఏకకాలంలో దాడులు చేపట్టినట్లు ఇడి వెల్లడించింది. సుశాంత్ పట్నా యక్ నివాసంలో భారీగా నగదు పట్టుబడిన విషయంతెలియగానే ఆయనపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## అజయ్ కలామ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ , ప్రిన్సిపల్ ప్రభుత్వ సలహాదారు అజయ్ కల్లమ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ సి వి ప్రవీణ్ ఆదిత్య. శుక్రవారం కాకినాడకు విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ , ప్రిన్సిపల్ ప్రభుత్వ సలహాదారు అజయ్ కల్లమ్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ సి వి ప్రవీణ్ ఆదిత్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందచేశారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.8 లక్షల రూపాయల చెక్కు పంపిణీ

: మంత్రి వేణుగోపాలకృష్ణ

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కొండంత భరోసానిస్తోందని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన రూ. 8 లక్షల రూపాయల చెక్కును లబ్ధిదారాలైన తడాల రామ తులసికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాజమహేంద్రవరం రూరల్ మండలం కడియపులంక పంచాయతీ బర్రెలంక గ్రామానికి చెందిన తడాల ఏడుకొండలు లివర్ వ్యాధి సమస్యతో ఇటీవలి మరణించడం జరిగిందని, ఏడుకొండలుకు మంజూరు కాబడిన సీఎం రిలీఫ్ ఫండ్ ను వారి భార్య అయిన తడాల రామ తులసికి రు. 8 లక్షల రూపాయల చెక్కును నేడు అందిస్తున్నామన్నారు. వీరికి సీఎం రిలీఫ్ ఫండ్ త్వరిత గతిన వచ్చే విధంగా రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా కృషి చేసారని మంత్రి వేణుగోపాల్ అన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రం ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్య భద్రత కొరకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ. 25 లక్షలకు పెంపు చేసి ఖరీదైన కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేద వాడిని ఆదుకోవడానికి ఆరోగ్యశ్రీ పథకం వర్తించని జబ్బులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పేదప్రజలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఆదుకుంటున్నారని మంత్రి తెలిపారు.



## వైయస్సార్ ఆసరా మహిళలకు ఒక వరం

-వరుపుల సుబ్బారావు.

**ప్రత్తిపాడు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

ప్రత్తిపాడులో వైయస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కును డ్వాక్రా మహిళలకు, అందజేస్తున్న వైఎస్ఆర్సీపీ నియోజవర్గ ఇన్చార్జి వరుపుల సుబ్బారావు, ఎమ్మెల్సీ అనంత ప్రత్తిపాడులో ప్రత్తిపాడు మండల మహిళా సమైక్య కార్యాలయం ఆవరణలో నిర్వహించిన వైయస్సార్ ఆసరా నాలుగో వ విడత కార్యక్రమం ఎంపిపి గోళ్ళ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అనంత బాబు హాజరయ్యారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు చేతుల మీదుగా 10 కోట్ల 55 లక్షల చెక్కును డ్వాక్రా మహిళలకు అందచేశారు.1373గ్రూప్ లకు 13591 మంది మహిళలకు ఆసరా అందించడం జరిగింది.అనంతరం డ్వాక్రా మహిళలు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అనంతబాబు, నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల సుబ్బారావులు మాట్లాడుతూ సీఎం జగన్మోహనరెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్నారు, డ్వాక్రా మహిళలకు సంబంధించి ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి దొరబాబు , ఏపిఎం వెంకట్ , సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్ లు, ,యానిమేటర్ లు, భారీ ఎత్తున డ్వాక్రా గ్రూప్ మహిళలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మంచు కురిసే వేళలో...

## 'స్నో'యగాల తెరలు చూడతరమా..

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**

ప్రకృతి తన రమణీతను ఒక్కో కాలంలో ఒక్కొక్కలా ప్రదర్శిస్తుంటుంది. ప్రస్తుత మంచు కురిసే వేళలో.. కురుస్తున్న మంచు అందాలను చూసి తరించాల్సిందే. పచ్చని పైరులు సైతం తెల్లని మంచు సోయగంతో చూపరుల మనస్సు దోచుకుంటుంది. రహదారులు సైతం మంచుతో కప్పబడి ప్రయాణికులు మనస్సుతో దోబూచులాడుతుంది. గజగజ వణికే చలితో పాటు మంచు తెరలు రమణీతతో కనువిందు చేస్తుంది. ఇటువంటి స్నో" యగాలు పల్లెటూరుల్లోనే సాధ్యపడుతుందెమో..





## పది, ఇంటర్ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

సమన్వయ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా.

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

పది, ఇంటర్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి, పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో జిల్లాలో పది, ఇంటర్ పబ్లిక్ పరీక్షలతో పాటు ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్ఎస్సీ, ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా..రెవెన్యూ, పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఓపెన్ స్కూల్ సొసైటీ, పోస్టల్, జిల్లా పరిషత్, పోలీస్, రవాణా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్టీసీ, పంచాయతీ, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్ష కేంద్రాలు, పరీక్ష పత్రాల స్ట్రాంగ్ పాయింట్లు, పోలీస్ బందోబస్తు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో చర్చించారు. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి మొదటి, ద్వితీయ జనరల్ విద్యార్థులతోపాటు ఒకేషనల్ విద్యార్థులకు మార్చి 01వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 59 పరీక్ష కేంద్రాల్లో 44,179 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా మార్చి 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రెగ్యులర్ ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షలతో పాటు ఓపెన్ (ఎస్ఎస్సీ, ఇంటర్మీడియెట్) పరీక్షలు జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఉదయం 9 గంటల30 నిముషాలు నుంచి 12 గంటల45 నిముషాలు వరకు జరిగే రెగ్యులర్ పదో తరగతి పరీక్షలు మార్చ్ -2024కు సంబంధించి జిల్లాలో 137 పరీక్షా కేంద్రాల్లో 32,230 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని కలెక్టర్ వివరించారు. అదే విధంగా ఓపెన్ (ఎస్ఎస్సీ, ఇంటర్) పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల30 నిముషాలు నుంచి 5 గంటల30 నిముషాలు వరకు జరగనున్నట్లు తెలిపారు. వీటికి 8,751 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు వివరించారు. స్టోరేజ్ కేంద్రాల నుంచి పరీక్ష పత్రాలను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చడం దగ్గర నుండి జవాబు పత్రాలను తిరిగి పోస్ట్ ఆఫీస్ కు పంపేవరకు ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో



విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, పరీక్ష అనంతరం తిరిగి ఇళ్లకు చేరుకునేలా ఆర్టీసీ సర్వీసులు నడపాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంప్లు ఏర్పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని వైద్య ఆరోగ్యం, పంచాయితీ శాఖల అధికారులను ఆదేశించారు. 144 సెక్షన్ అమలు, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యల విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి డి. తిప్పే నాయక్, అడిషనల్ ఎస్పీ జేవీ.వి.భాస్కర రావు, జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్, జెడ్పీ సీఈవో ఎ. శ్రీరామచంద్రమూర్తి, డీపీవో కె.భారతి సౌజన్య, డీఈఓవో జీజీకే నూకరాజు, ఆర్టీసీ ఆర్ఎంవో ఎం శ్రీనివాస్, డీఎం అండ్ హెచ్ఓ డా.జే నరసింహ నాయక్, ఏపీఈపీడీసీఎల్ ఈఈ ప్రసాద్, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వి.రాజశేఖర్, డీసీఈబీ సెక్రటరీ ఎం.వెంకటరావు, ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారి పి.సాయివెంకట రమణ, ఎంహెచ్ఓ డా. పృథ్వీచరణ్, ట్రాన్స్ పోర్ట్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

## అమలాపురం లో 24 బస్తాల పిడిఎస్ బియ్యం పట్టివేత.

-సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త.**

అమలాపురం పట్టణములోని మార్కెట్ వీధిలో గల డోర్ నెం 2-4-63/2 నందు పి.డి.ఎస్(చౌక బియ్యం)అక్రమ నిల్వకు సంబంధించిన విశ్వసనీయ సమాచారంపై శుక్రవారం విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ మరియు సివిల్ సప్లయ్స్ అధికారులతో కలిసి సదరు ఇంటిని ఆకస్మిక తనిఖీ చేయగా 24 బస్తాలలో సుమారు 1200 కేజీల పిడిఎస్ బియ్యంను గుర్తించడమైనది. సదరు పి.డి.ఎస్(చౌక బియ్యం) అమలాపురం మండలంలోని నడిపూడి గ్రామమునకు చెందిన అరిగెల వీరాంజనేయులు కు చెందినది. సదరు పి.డి.ఎస్(చౌక బియ్యం) ను అరిగెల వీరాంజనేయులు అనే అతను అమలాపురం పరిసర ప్రాంతాల రేషన్ కార్డ్ దారుల నుండి కేజీ రూ. 20/- చొప్పున కొనుగోలు చేసి, రూ.రూ22/- లకు పరిసర గ్రామాలకు చెందిన చేపల చెరువు వారికీ, బజ్జీల వ్యాపారస్తులకు అమ్ముచున్నారు. సదరు బియ్యంకు సంబంధించి ఎటువంటి బిల్లులు లేనందున సివిల్ సప్లయ్స్ అధికారులు, అమలాపురం వారు సుమారు రూ 54,600/- లు విలువ గల సుమారు 1200 కేజీల పి.డి.ఎస్(చౌక బియ్యం)ను సీజ్ చేసి 6-ఎ క్రింద కేసు నమోదు చేసి, పిడిఎస్ బియ్యాన్ని అక్రమముగా కొనుగోలు చేసి, అమ్మకము చేస్తున్న అరిగెల వీరాంజనేయులు మరియు సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు కొరకు సిఫారసు చేయుటమైనది. ఈ సందర్భముగా ఎస్.పి. శ్రీ కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి, ఐ.పి.ఎస్ గారు మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస్(చౌక బియ్యం) అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుంది అని, ఎవ్వరైనా పి.డి.ఎస్(చౌక బియ్యం) కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలియచేసినారు. ఈ తనిఖీలలో కార్యాలయ ఇన్స్పెక్టర్ నాగ వెంకటరాజు, సబ్ ఇన్స్పెక్టర్ జగన్నాధ రెడ్డి, అమలాపురం సి.ఎస్.డి.టి భారతి, హెడ్ కానిస్టేబుల్ జీవానందం కానిస్టేబుల్ వీరబాబు మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు .

## వైసీపీ దే అధికారం... ప్రజా ఆశీస్సులు తమకే...

నియోజకవర్గాన్ని అభివృద్ధి బాట పట్టిస్తా...

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు...

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

వచ్చే ఎన్నికల్లో వైసీపీ దే అధికారమని మండపేట నియోజకవర్గ వైసీపీ ఇన్ ఛార్జ్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు.రాయవరం మండలం మాచవరం గ్రామంలో ఐదవరోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ సంక్షేమ ప్రభుత్వం గా గుర్తింపు పొందిన తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు తమకే ఉన్నాయని తెలిపారు. అనంతరం ఇంటింటికి పర్యటించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.మాచవరం గ్రామంలో దేవుడి కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కత్తుల శత మహాలక్ష్మి, ఉప సర్పంచ్ పడాల వసంత్ కుమార్ రెడ్డి, రాయవరం మండలం గ్రామ శాఖ అధ్యక్షులు తమలంపూడి గంగాధర్ రెడ్డి, మాచవరం గ్రామ శాఖ అధ్యక్షులు ఎం రామారెడ్డి , వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్య వెంకట్ రెడ్డి ,పడాల శ్రీనివాస్ రెడ్డి , రెడ్డి సంక్షేమ అధ్యక్షులు మేడపాటి వెంకటరెడ్డి , మాజీ ఉపసర్పంచ్ సభ్యుల కాశీశ్వర్ రెడ్డి, ద్వారంపూడి వెంకట కృష్ణారెడ్డి, నల్లమిల్లి చంటిబాబు, ఎంపీపీ చైర్మన్ సిరివరపు శ్రీనివాసరావు, ఎంపీపీ నవుడు వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యులు నల్లమిల్లి వెంకటరెడ్డి మంగాయారు, కొప్పూరు అప్పారెడ్డి , వైస్ ఎంపీపీ కొప్పూరు అమ్మిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పలివెల శోభన సతీష్, వైఎస్ఆర్సీపీ నాయకులు జగన్ న్యూస్ సభ్యులు వాలంటీర్స్ , సోమేశ్వరం గ్రామ సర్పంచ్ నిమ్మకాయల ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

## సిఐటియు భగత్

**దేవరపల్లి ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**

ఆశ కార్యకర్తల పట్ల దుర్మార్గంగా వ్యవహరించిన రాష్ట్ర ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సిఐటియు మండల కార్యదర్శి ఎస్ భగత్ పిలుపునిచ్చారు. ఆశ వర్కర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా దేవరపల్లి మండలంలోని యాదవోలు పిహెచ్ సి వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తుంటే అరెస్టులతో అణిచివేయటం అవివేకం అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సమస్యలు పరిష్కరించాలన్నారు పని భారాన్ని పెంచుతున్న ప్రభుత్వం కనీస వేతనం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు కే బుజ్జమ్మ, టి భారతి, అనిశెట్టి ద్రాక్షాయని, టి సరోజినీ, పి. ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



# ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి..

**అంబాజీపేట,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త..**

ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయాల వద్ద ఆశ వర్కర్లు రెండవ రోజు నిరసన చేపట్టారు. న్యాయమైన తమ డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతుంటే పోలీసులతో అణసివేయాలని చూడడం దారుణమన్నారు. ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. కనీస పనికి కనీస వేతనం ఇవ్వాలని, ఒక్కొక్క ఆశావర్కర్ కి నెలకు రూ. 26 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు బి.ఎస్తేరురాణి, ఎన్.వరలక్ష్మి,బి.స్వరూపారాణి, సిహెచ్.సుందరీకుమారి,ఎన్. రాజేశ్వరి,సిహెచ్.వసంత తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ పేదవాడికి సంక్షేమ ఫలాలు

## - నీరుకోండ.

**సీతానగరం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త.**

ప్రతీ వ్యక్తికీ సంక్షేమ ఫలాలు అందిస్తూ దేశంలో పేదవాడి సంక్షేమంలో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషిస్తూన్నదని రాజానగరం నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు. మండలంలో కాటవరం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న పధకాలను ప్రజలకు తెలియజెప్పే పల్లెకు పోదాం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అందుతున్న ప్రతీ సంక్షేమ పధకంలోనూ కేంద్ర ప్రభుత్వం భాగస్వామిగా ఉండి పదకాలు ప్రతీ లబ్ధిదారులకు అందేందుకు రాష్ట్రాలకు సహకరిస్తూన్నదని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం నుంచీ ఇళ్ల నిర్మాణం, చౌక ధరల దుకాణాల ద్వారా ఉచిత బియ్యం అందించడం, విశ్వకర్మ పదకం ద్వారా ఆర్థికాభివృద్ధి కల్పించడం, ప్రాజెక్టుల నిర్మాణం, రహదారుల అభివృద్ధి వంటి అనేక పదకాలతో పాటు దేశాభివృద్ధి సంక్షేమంలో స్వాతంత్ర్యానంతరం కేవలం నరేంద్ర మోడీ ప్రభుత్వంలోనే పురోభివృద్ధి జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు గూడపాటి జయరాం, సాంబెలపు బాలయోగి, సత్యం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ప్రేవేటు స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఎంపీఎస్ చిన్నారావు...

**మండపేట రూరల్ ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**



మండపేట మండల ప్రయివేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా మండపేట ఎంపీఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు ఎన్నికయ్యారు. కార్యదర్శిగా మండపేట విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ అధినేత కవల దుర్గా ప్రసాద్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండపేట జోనల్ ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం అన్నపూర్ణ స్కూల్ కరస్పాండెంట్ సతీష్, ద్వారంపూడి సిద్దార్థ స్కూల్ కరస్పాండెంట్ పి. శ్రీనివాస్ ల అధ్యక్షతన మండపేట ఎంపీఎస్ స్కూల్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు కార్యవర్గాన్ని ఎంపిక చేసుకున్నారు. తొలుత ఇటీవలే ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పదవీ విరమణ చేసిన, విద్యా వికాస్ విద్యా సంస్థల అధినేత వర్రే సత్యనారాయణ ను సభ్యులంతా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిన్నారావు మాట్లాడుతూ ప్రేవేటు పాఠశాల నిర్వహణ లో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రేవేటు యాజమాన్య సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జోనల్ కార్యదర్శి విజ్ఞాన్ రాంబాబు, శాంతి కాన్వెంట్ కరస్పాండెంట్ జి. రామకృష్ణ, సరదా కాన్వెంట్ కరస్పాండెంట్ ఎల్. గోవిందరాజులు, కేశవరం సీతారాం, సుమేద విద్యా నికేతన్ కరస్పాండెంట్ గుండు తాతరాజు, వికాస్ ప్రభాకరరావు, సర్వేపల్లి సీతారాం, అపోస్థలిక్ స్కూల్ కిషోర్, ఇప్పనపాడు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేద్దాం.. నులి పురుగులు నులిమేద్దాం :

## డా. కె. మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**




పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులి పురుగుల నివారణ లో భాగంగా 1 నుంచి 19 ఏళ్ల లోపు వయస్సు ఉన్న 3,88,268 పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 3,78,949 పంది పిల్లలకు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. కే.మాధవీలత పేర్కొన్నారు. జాతీయ నులిపురుగల నివారణ దినోత్సవాన్ని కార్యక్రమంను పురస్కరించుకొని నులి పురుగుల నివారణ మందు పంపిణి కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక సున్నిలాల్ జాజు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ మాధవీలత, వైద్యాధికారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. కె. మాధవీలత మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 3595 సంస్థల్లో నులి పురుగు నివారణ టాబ్లెట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు గల 3,88,268 పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 3,78,949 మందికి పంపిణీ చేసి 98 శాతం తో నిలిచామన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ, ప్రవేటు పాఠశాల, కళాశాల విద్యార్థులకు, ఇతర సంస్థల పంపిణీ చేస్తున్నా మన్నారు. కడుపులో నులి పురుగులు వృద్ధి చెందితే పిల్లలు అనారోగ్యానికి గురవుతారని, ఆహారం, మురుగు చేతుల ద్వారా లార్వా చర్మం లోపలికి చొచ్చుకుపోవడం వల్ల వీటి సంక్రమణ వల్ల అనారోగ్యంకి గురవుతారని పేర్కొన్నారు. ఆహారం తీసుకునే సందర్భాల్లో ఖచ్చితంగా విద్యార్థులు శుభ్రతను తప్పక పాటించాలన్నారు. నులి పురుగులు ఉన్న పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, బలహీతన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. అల్బెండో జోల్ మాత్రల తో వీటికి చెక్ పెట్టి ఆరోగ్యం గా ఉండవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. 2-19 సంవత్సరాల వయసు లోపల ఉన్న విద్యార్థులందరు ఒక ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని, ఈ మాత్రలు వలన ఏ విధమైన ఇబ్బందులు ఉండవని, ఏ విధమైన ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. చిన్నారులతో ముచ్చటించిన కలెక్టర్ డా. మాధవీ లత.. మనలో ఉన్న నులిపురుగు నివారణ కొరకు ప్రతి విద్యార్థి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా నులిపురుగులను నివారించవచ్చునన్నారు. తద్వారా మనలోని రక్తహీనతను అధిగమించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటామని ఆ దిశగా విద్యార్థులందరూ తప్పకుండా ఆల్బెండజోల్ జోన్ మాత్రలు వేసుకొని నులిపురుగులు నివారిద్దామని కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యంగా ఉంటే చదువుల్లో బాగా రాణిస్తామని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కే వెంకటేశ్వరరావు, డి ఎల్ ఎ టి ఓ డా. ఎన్. వసుందర, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. విన్నూత్న, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కేఎన్ జ్యోతి, ప్రోగ్రాం ఆఫీసర్ టి.డాక్టర్ రాజీవ్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించడమే జగనన్న ధ్యేయం

## -మాజీ మంత్రి తోట నరసింహం

**గండేపల్లి ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)**

మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల పాలన అందించారని మాజీ మంత్రి మాజీ పార్లమెంట్ సభ్యులు జగ్గంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తోట నరసింహం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ చలగళ్ళ దొరబాబు అధ్యక్షతన జరిగిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గండేపల్లి మండలం లోని 1189 డ్వాక్రా గ్రూపులకు నాలుగో విడత 8 కోట్ల 83 లక్షల రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని నాలుగు విడతలకు 35 కోట్ల 34 లక్షల రూపాయలను అందించడం జరిగిందన్నారు. గత ఐదేళ్లలో 124 సార్లు బటన్ నొక్కి వివిధ సంక్షేమ పథకాలకు నేరుగా సొమ్ములను లబ్ధిదారుల ఖాతాలోనికి వేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనన్నారు. వచ్చే ఎన్నికలలో రెండుసార్లు బటన్ నొక్కి మరోసారి జగన్ మోహన్ రెడ్డిని సీఎంగా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు విని మోసపోవద్దని నరసింహా సూచించారు. ఈ కార్యక్రమంలో తోట రాంజి ఓబిణ్ణి వీరబాబు,రామకుర్తి మూర్తి, పరిమి వెంకటేశ్వరరావు, మద్దిపట్ల రామకృష్ణ చౌదరి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఆశా వర్కర్ల నిరసన

**రావులపాలెం, ఫిబ్రవరి 09 (ప్రభాతవార్త) :**

కనీస వేతనాలు చెల్లించాలని, పనిభారాన్ని తగ్గించాలని తదితర డిమాండ్లతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో శుక్రవారం ఆశా వర్కర్లు తహాశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపట్టారు. ఇందులో భాగంగా రావులపాలెం తహాశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ డిమాండ్ల పరిష్కారం కోరుతూ విజయవాడలో తలపెట్టిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరిన ఆశా వర్కర్లను ఈనెల 7వ తేదీన పోలీసులు నిర్భందించడం దారుణం అన్నారు. అదుపులోకి తీసుకున్న నాయకులను వెంటనే విడుదల చేయాలని, ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ సెలవులు, రిటైర్మెంట్, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంక్షేమ పథకాలు అమలుచేయాలని, ఆశా నియామకాల్లో రాజకీయ జోక్యం తొలగించాలని, ప్రభుత్వమే నియామకాలు జరపాలని కోరారు. ఆశా వర్కర్స్కి కనీస వేతనాలు చెల్లించాలని, పనిభారాన్ని తగ్గించాలని, రిటైర్మెంట్ కాలాన్ని 62 ఏళ్ళకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించిన తరువాతే రిటైర్మెంట్ చెయ్యాలని డిమాండ్ చేసారు. గత 18 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న తమ సేవలను గుర్తించి కార్మికులుగా గుర్తించాలని ఇతర సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఆశా వర్కర్లకు సంబంధం లేని పనులు చేయించటం ఆపాలని, తమ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. సచివాలయల్లో పని చేస్తున్న ఏఎన్ఎంలు తమ పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# చోరికి గురైన 170 సెల్ ఫోన్స్ రికవరీ...

## జిల్లా ఎస్ పి శ్రీధర్ ...

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త.**

చోరీకి గురైన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు వారి ఫోన్లు లను శుక్రవారం డా.బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ యస్. శ్రీధర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ల మిస్సింగ్ కేసులు ఎక్కువైనందున, పోగొట్టుకున్న మొబైల్స్ ను బాధితులకు అందజేసే నిమిత్తం, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ ట్రాకింగ్ వ్యవస్థ ద్వారా మిస్సింగ్ మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేయడం జరిగిందని ,గత సంవత్సరం ఫిబ్రవరి 8వ తేదిన 'చాట్ బోట్ ' సేవలు ప్రారంభించిన అనతి కాలంలోనే దశల వారీగా అనగా గత సంవత్సరం మార్చి 6 వ తేదిన 85 ఫోన్ లను వాటి విలువ సుమారుగా రూ. 15,39,000/- ,గత సంవత్సరం ఏప్రిల్ 26 వ తేదిన 168 ఫోన్ లను వాటి విలువ సుమారుగా రూ. 26,50,000/- , గత సంవత్సరం జూన్ 10 వ తేదిన 145 ఫోన్ లను వాటి విలువ సుమారుగా రూ. 22,00,000/- , గత సంవత్సరం అక్టోబర్ 21 వ తేదిన 106 ఫోన్ లను వాటి విలువ సుమారుగా రూ. 17,24,000/- , ఈ సంవత్సరం ఫిబ్రవరి 9 వ తేదిన 170 ఫోన్ లను వాటి విలువ సుమారుగా రూ. 26,62,000/-,మొబైల్ ఫోన్లను రికవరీ చేసి భాధితులకు అందజేయడం జరిగిందని ఎస్పీ శ్రీధర్ తెలిపారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న వారికి తక్కువ వ్యవధిలోనే తిరిగి వారి ఫోన్లు వారి చేతికందడం జరిగింది. ' చాట్ బోట్ ' సేవలు ప్రారంబించిన తర్వాత ఈసారి అత్యదిక మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డా. భిఆర్ .అంబేద్కర్ కోనసీమ జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ. ఖాదర్ భాషా, అమలాపురం క్రైమ్ పోలీస్ స్టేషన్ సి ఐ అబ్దుల్ సలాం, ఎస్సై ఎన్ ఆర్ .కిశోర్ బాబు, ఎ ఎస్సైలు బాలకృష్ణ మరియు వారి సిబ్బంది హెచ్ సిలు , ఎం సిహెచ్ శేఖర్ రాజు, కె నాగేశ్వరావు, కెవి రమణ, ఎం వి శ్రీనివాసరావు, పిసిలు, ఎల్. శ్రీను, జి. కృష్ణ సాయి, ఎం. హరిబాబు, బిడివి. ప్రసాద్, డి. అర్జున రావు, ఏ. సుభాకర్, ఆర్.ఎస్. సిహెచ్.వి.ఎన్ ప్రసాద్, కె. సతీష్ లను అభినందించారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

## : తుమ్మలపల్లి నారాయణ రావు

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**

భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని కాకినాడ జిల్లా బిజెపి మీడియా ప్రతినిధి తుమ్మలపల్లి నారాయణరావు పేర్కొన్నారు.రూరల్ మండలం కొవ్వాడ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రతి ఇంటికి వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలు, క్యాలెండర్ల ను ప్రజలందరికీ పంచిపెట్టారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్

## టిడిపి క్యాంపైన్ స్టార్ట్

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త.**

అమలాపురం పార్లమెంటు నియోజకవర్గం అమలాపురం పట్టణంలో మెట్ల రమణబాబు స్వగృహం నందు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అమలాపురం అసెంబ్లీ ఇంచార్జ్ అయితా బత్తుల ఆనంద రావు పాల్గొన్నారు . ఈ సందర్బంగా ఆనంద్ రావు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండి కొత్తగా ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు తమరి మొదటి ఓటును చంద్రబాబు గారికి వేయాలని కోరుతూ మై ఫస్ట్ వోట్ ఫర్ సిబిఎన్ క్యాంపెయిన్ ప్రారంభించారు . రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి మెట్ల రమణబాబు గారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మొదటి ఓటు హక్కును అందరూ వినియోగించుకొని చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి , రాష్ట్ర మహిళా మీడియా కో ఆర్డినేటర్ మాకిరెడ్డీ పూర్ణిమ లు మాట్లాడుతూ హైదరాబాద్ లో ఈరోజు కొన్ని లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్న హైటెక్ సిటీ రూపకర్త చంద్రబాబు నాయుడని , ప్రస్తుత ముఖ్యమంత్రి ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ మాటే లేదని , మొదటి ఓటు హక్కును వినియోగించుకొని చంద్రబాబు గారిని ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కావున యువ ఓటర్లు అందరూ 96862 96862 నెంబర్ కు మిస్ కాల్ ఇచ్చి తమ మద్దతును తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి అల్లాడి సోంబాబు ,పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ,కర్రి రామస్వామి దంతులూరి శ్రీనివాసరాజు ,బొర్రా వెంకటేశ్వరరావు నల్లా స్వామి, బత్తుల ప్రసాదు,భాస్కర్ల రామకృష్ణ, శెట్టిబత్తుల దిన్నాబాబు,కుంచే వెంకన్న బాబు, వలవల శివరావు,జంగా అబ్బాయి వెంకన్న,నల్లా మల్లిబాబు,కైరం రాము,గిడ్ల వెంకటేష్, పొలమూరి ధర్మపాల్, చింతలపూడి సత్తిబాబు,గంధం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలి..

## ఉత్తరాంధ్ర జిల్లాల బీజేపీ ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జి సూర్యారావు..

**అంబాజీపేట ఫిబ్రవరి 9, ప్రభాతవార్త..**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత ముందుకు వెళ్లేందుకు కేంద్రంలో మరోసారి, రాష్ట్రంలో ఒక్కసారి అవకాశం కల్పించాలని ఉత్తరాంధ్ర జిల్లాల బీజేపీ ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జీ కొల్లి సూర్యారావు కోరారు. బీజేపీ 'పల్లెకుపోదాం' కార్యక్రమాన్ని బిజెపి మండలం ఇంచార్జీ కముజు శ్రీను అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. పల్లెకు పోదాం కార్యక్రమ మండల ప్రతినిధి గుంటూరి సత్యవర్మ నాయకత్వంలో మండలంలోని పసుపల్లి,ముక్కామల,వక్కలంక,కముజువారిలంక గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమములో అప్పన గణపతిరావు,గుత్తుల సత్యనారాయణమూర్తి, శ్రీఖాకోలపు పవన్,మద్దుల రామసూర్యనారాయణ,గోళ్ళ రాము,మల్లేపల్లి బ్రహ్మం తదిత రులు పాల్గొన్నారు.



# నులిపురుగుల నిర్మూలనకై అవగాహన సదస్సు

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త**

స్టానిక అమలాపురం పట్టణం కొంకాపల్లి జవహర్ లాల్ నెహ్రూ పురపాలక సంఘ ఉన్నత పాఠశాల లో శుక్రవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి రెడ్డి సత్య నాగేంద్ర మణి,మున్సిపల్ కమిషనర్ మనోహర్ ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా జాయింట్ కలెక్టర్ యస్ నుపూర్ అజయ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర, డి ఈ ఓ కమల కుమారి లు విచ్చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి ముఖ్య అతిథిగా హాజరవ్వగా 23 వ వార్డు లో లాల్ బహదూర్ శాస్త్రి మున్సిపల్ స్కూల్ లో కూడా నులి నిర్మూలనకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ తిక్కా సత్య లక్ష్మి, హెచ్ ఎం గానా సత్యనారాయణ ,వైద్య సిబ్బంది,సచివాలయం సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



# సీనియర్ పాత్రికేయులు సుబ్బారావుకు మాతృవియోగం..

**అంబాజీపేట,ఫిబ్రవరి 9, ప్రభాతవార్త..**



సీనియర్ పాత్రికేయులు, అమలాపురం పట్టణ సాక్షి రిపోర్టర్ పరసా సుబ్బారావుకు మాతృవియోగం కలిగింది. అంబాజీపేట కొర్లపాటివారి పాలెంకు చెందిన సుబ్బారావు మాతృమూర్తి పరసా లక్ష్మీదేవి (88)శుక్రవారం ఉదయం మృతి చెందారు. లక్ష్మీదేవి గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ కొర్లపాటివారిపాలెంలో స్వగృహం వద్ద మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మీదేవి భర్త రామకృష్ణారావు 12 ఏళ్ల క్రితమే మృతి చెందారు. లక్ష్మీదేవికి పుల్లయ్యనాయుడు,విఘ్నేశ్వరరావు,సుబ్బారావు ముగ్గురు కుమారులున్నారు. సుబ్బారావు తల్లి మృతి పట్ల అమలాపురం, అంబాజీపేట ప్రెస్ క్లబ్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే స్థానికులు సంతాపం వ్యక్తం చేసి లక్ష్మీదేవి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# ఆరోగ్య రక్షణకు జాగ్రత్తలు పాటించాలి..

## -జేసీ నుపూర్

**అమలాపురం,పిబ్రవరి9,ప్రభాతవార్త.**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్స వం అమలాపురంలో ప్రతిష్టాత్మకం గా నిర్వహించారు.అందులో భాగంగా 1-19 సంవత్సరాల వయ స్సు గల యువతీ యువకులకు ఆల్బెండజోల్ మాత్రలను మ్రింగించే కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ స్థానిక కొంకాపల్లి జవహర్లాల్ నెహ్రూ పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల చిన్ననాటి నుండే శ్రద్ధ వహించాలన్నారు.చేతులు సక్రమంగా పరిశుభ్రం చేసుకోక పోవడం ఇతర పరిశుభ్రత కార్యక్రమాల పాటించకపోవడం మూలంగా పరాన్నజీవులు క్రిములను శరీరంలో ప్రవేశించి ఆకలి మందగిస్తుందని ఈ మాత్రలు వాడకం మూలంగా రక్తహీనత,పోషకాహార లోపాలు సరిదిద్దబడి చదువుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు.మానసిక, శారీరకాభివృద్ధి మెరుగుపడు తుందన్నారు.పరాన్నజీవి పురుగులు ప్రజా రోగ్యానికి సంబంధించిన సమస్యగా పరిగణించబడట%శీ%తో ఏడాదిలో రెండు ధపాలుగా పిల్లలందరికీ నులిపురుగులు వేయడాన్ని విధాన నిర్ణయంగా ప్రభుత్వం తీసుకుని అంగన్వాడీలు, పాఠశాలల ద్వారా పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన మాత్రలు అందించడం ఆనవాయితీగా వస్తో%శీ%దన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర మాట్లాడుతూ1-2 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు 200ఎంజి లేదా అల్బెండజోల్ యొక్క సగం టాబ్లెట్ ఇవ్వబడుతుందని,2-19 సంవత్సరాల సమూహంలో ఉన్న వారికి 400 ఎంజి టాబ్లెట్ ఇవ్వ బడుతుందన్నారు.చిన్న పిల్లలకు, టాబ్లెట్ను నీటిలో కరిగించి ఇవ్వ చ్చని ఆరోగ్యశాఖ సూచించిందని అయితే పెద్ద పిల్లలు ఆహారం, మధ్యాహ్న భోజనం తర్వాత మాత్రలను మ్రింగాలని లేదా నమలవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి,కౌన్సిలర్లు తిక్కా సత్యలక్ష్మి, చిక్కాల రాంబాబు,కమిషనర్ ఎస్ మనోహర్,వైద్యాధికారి మనోహర్ ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాన్ లెవీ, జిల్లా విద్యాశాఖ అధికారిని ఎం కమల కుమారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.స్థానిక ఆదిత్య స్కూల్ నందు డీవార్మింగ్ డే సందర్భంగా ప్రిన్సిపాల్ రాంప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ సుధ అద్వర్యం లో స్కూల్ నందు విద్యార్థినీ, విద్యార్థులకు టాబ్లెట్స్ పంపిణీ జరిగింది.ఇందులో భాగంగా విద్యార్థినీ,విద్యార్థులు నేషనల్ డీ వార్మింగ్ డే ఆకృతి (ఎన్ డి డి) ప్రదర్శించారు.ఈకార్యక్రమం లో స్కూల్ సిబ్బంది,హెల్త్ సెక్రటరీ అన్నపూర్ణ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# గిరిజన గ్రామాల అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

## ప్రత్తిపాడు వైసిపి ఇన్చార్జి వరుపుల

**శంఖవరం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

ఉప ప్రణాళిక ప్రాంతంలోని గ్రామాల అభివృద్ధి వైసీపీ తనే సాధ్యమని, 2006లో పుంత రోడ్డు గా ఉన్న శంఖవరం వేలంగి రోడ్డు ను ప్రధాన రహదారిగా అభివృద్ధి చేసింది, తానేనని ప్రత్తిపాడు వైసిపి ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావు పేర్కొన్నారు. శంఖవరం మండలం వెలంగి గ్రామంలో ఉపాధి హామీ నిధులు 6.60 కోట్లతో నిర్మించనున్న వేలంగి శంకవరం ప్రధాన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ రెండు పర్యాయాలు శాసనసభ్యునిగా పనిచేసినప్పుడు గిరిజన గ్రామాలకు త్రాగు నీరు మౌలిక సదుపాయాల కల్పించి గ్రామాల అభివృద్ధి చేయడం జరిగిందని, ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పలు గ్రామాల నుండి సోదర సోదరీమణులు మన వద్దకు వచ్చినప్పుడు సమస్యలు ఏమైనా ఉన్నాయని కోరగా, తమ గ్రామాలకు రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రోడ్డు నిర్మించాలని కోరారని, ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకుని నెల రోజుల్లోనే గిరిజన గ్రామాలు సమస్యను ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, నిధులు మంజూరుకు ఎమ్మెల్సీ అనంత బాబు పూర్తి సహాయ సహకారాలు అందించారని , ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని మరలా ముఖ్యమంత్రి నీ చేస్తే పేద ప్రజలకు నవరత్నాలు కాకుండా, 18 రత్నాల పథకాలను ప్రవేశపెడతారని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ అనంత ఉదయబాబు మాట్లాడుతూ ఎంతో మంది పాలకలను చూసి ఉంటారని కానీ వరుపుల లాంటి పాలకుల్ని చూసి ఉండరని మాట ఇచ్చారంటే చేసి చూపిస్తారని, కల్మషం లేని జిమ్మక్కులు తెలియని ఏకైక వ్యక్తి వరుపుల అని, రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అవుతున్నాయని తెలిసి కూడా తెలుగుదేశం నాయకులు నిరసనలు ధర్నాలు చేపడుతున్నారని, ఇటువంటి జమ్మక్కులు తెలుగుదేశం ప్రభుత్వానికి తెలుసని, మూడు నెలల్లో గిరిజన గ్రామాలకు రహదారి నిర్మించి బస్సు సౌకర్యం కూడా కల్పిస్తామని తెలియజేశారు. గత పాలకులు వలే శంకుస్థాపన చేసి వదిలేయడం జరగదని నేటి నుండే మిషన్లు పని చేస్తాయని తెలియజేశారు. ఎంపీపీ రాజబాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఉన్న గిరిజన రోడ్డు కల నేడు సాకారం అయిందని, రాబోయే రోజుల్లో గిరిజన గ్రామాలకు మరిన్ని పథకాలు అమలు చేసి అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని, ప్రతి పది రోజులకు రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తానని అని తెలియజేశారు..నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు జెసిబి తో రోడ్డు మట్టిని సుబ్బారావు స్వయంగా తీశారు. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన వరుపులకు గిరిజనులు ఆరతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఈ ఈ డేవిడ్ రాజు, ఏఈ మహేష్ మండల పార్టీ కన్వీనర్ నరాల శ్రీనివాస్ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గాబు గంగాధర్ మండల కో ఆప్షన్ గాబు కృష్ణ ఎంపీటీసీ చల్లాప్రసాద్ చోప్ప రాంబాబు మంగాదేవి, వైసిపి నాయకులు వరుపుల సత్య సూరిబాబు, పెదమల్లాపురం సర్పంచ్ గుండు నాగదేవి,గుర్రజు కొప్పిశెట్టి బాబులు, పినకా సతీష్ పర్వత వివేక్ పి .నాగేశ్వరరావు ఆచంట వెంకటేశ్వరరావు అధిక సంఖ్యలో వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# సత్యదేవుని దర్శించుకున్న మంత్రి జయరాం

## ఆలయ మర్యాదలతో స్వాగతం

**అన్నవరం( శంకవరం) ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం సత్యనారాయణ స్వామి వారిని రాష్ట్రా లేబర్, ఫ్యాక్టరీ ల శాఖ మంత్రి గుమ్మనురు జయరాం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి గురువారం రాత్రి అన్నవరం చేరుకొని దేవస్థానం గెస్ట్ హౌస్ లో బస చేసి ఉదయాన్నే స్వామివారినీ దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన మంత్రిని ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజ అనంతరం పేద పండితులు వేద ఆశీర్వాదం అందించారు. ఆలయ సూపర్డెంట్ కృష్ణారావు స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు.. కార్యక్రమంలో సూపర్డెంట్లు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు

# ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్

## 'ఆదిత్ - 2కె24' పోస్టర్ ఆవిష్కరణ

**గండేపల్లి ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెంలోని స్థానిక ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్లో జాతీయస్థాయి మేనేజ్మెంట్ ఫెస్ట్ 'ఆదిత్ - 2కె24' పేరిట ఫిబ్రవరి 23,24 తేదీలలో నిర్వహిస్తున్నామని కళాశాల డైరెక్టర్ డా. ఎన్. సుగుణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు 'ఆదిత్ - 2కె24' లో ప్రత్యక్షంగా పాల్గొనడం ద్వారా పరిజ్ఞానం ను ఇచ్చి పుచ్చుకోవడానికి ఇది ఉపయోగ పడుతుందని తెలిపారు.విద్యార్థులు ఈ 'ఆదిత్ - 2కె24' లో వివిధ విభాగాలలో ఫైనాన్స్ , మార్కెటింగ్ ,హెచ్ ఆర్. బిజినెస్ క్విజ్ యంగ్ మేనేజర్, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచిన వారికి నగదు బహుమతులతో పాటుగా ప్రశంసా పత్రములను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు దేశ నలుమూలల నుంచి విచ్చేసి పాల్గుంటారని వివరిస్తూ, విద్యార్థులలో దాగియున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇటువంటి మేనేజ్మెంట్ ఫెస్టులు ఎంతగానో దోహద పడతాయని తద్వారా భవిష్యత్తులో వారు ఎంచుకున్న మార్గాలను (లక్ష్యాలను) త్వరితగతిన చేరుకోవడానికి ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ. విజయ భార్గవి , మేనేజ్మెంట్ విభాగాధిపతి ఎం. గోవర్ధన్ రెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు .




# మహిళా పిర్యాదుల పై అవగాహన సదస్సు

**గండేపల్లి ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాలలో మహిళా ఫిర్యాదుల సదస్సు ను నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ప్రఖ్యాత మనస్తత్వవేత్త,న్యాయవాది సోనియా మడికి ముఖ్య అతిథిగా పాల్గొని సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు మరియు వాటిని పరిష్కరించడం లక్ష్యంగా ప్రసంగించారు.మహిళలు సవాళ్లను అధిగమించడానికి వారిహక్కులను పొందడానికి సహాయపడటానికి ఆచరణాత్మక మార్గదర్శనం వ్యూహాలు అందించారు.విద్యార్థినీలకు విలువైన సలహాలు అందిస్తూ, ఫిర్యాదులను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో ఆమె తన వ్యక్తిగత జీవితంలో ఎదురైన కొన్ని సంఘటనలను వివరిస్తూ తాను నైపుణ్యం తో ఏ విధంగా అధిగమించింది పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. సతీష్ కుమార్,జి.శ్రీదేవీ,సి.హెచ్. లక్ష్మీ మాధవి ఇతర మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఇంటింటికి తెలుగుదేశంలో జ్యోతుల నవీన్

## -జ్యోతుల నెహ్రూని గెలిపించండి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించండి

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**

జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ జగ్గంపేట మండలం మామిడాడ గ్రామం నుంచి ఇంటింటా తెలుగుదేశం ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాన్ని పంపిణీ చేసి తెలుగుదేశం పార్టీ తరపున తన తండ్రి పోటీ చేస్తున్నారని ఆయనకు సైకిల్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి గా పోటీ చేయుచున్న జ్యోతుల నెహ్రూ గెలుపు కోసం ఆయన తనయుడు జ్యోతుల నవీన్ ఈరోజు ముహూర్తం చూసుకుని ఇంటింటి ప్రచారం ప్రారంభించారని ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని నెహ్రూని గెలిపిస్తే నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి త్రాగునీరు సాగునీరు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, విద్యా, వైద్యం మౌలిక వసతులు కల్పిస్తారని తెలియజేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపిస్తే ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సంక్షేమం అభివృద్ధి సమానంగా అందించే ఏకైక నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కిర్లంపూడి ఎంపిపి తోట రవి, తోట గాంధీ, కోర్పు సాయి తేజ, అడబాల వెంకటేశ్వరరావు, జీను మణిబాబు, వీరం రెడ్డి కాశి బాబు, అనుకుల శ్రీకాంత్, అడబాల భాస్కరరావు, కందుల విజయ్, కందుల వినయ్, మామిడాడ గ్రామ టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



# అశాల కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళన

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని, 8 తేదీన ఛలో విజయవాడ కార్యక్రమానికి వెళు తున్న ఆశా కార్యకర్తలను నిర్బంధించడం దారుణ మంటూ శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కే. నాగేశ్వరరావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి గుర్రాల అప్పారెడ్డి మద్దతు తెలిపారు.



# 14 వ ఇర్రిపాకలో జ్యోతిర్లింగాల ప్రతిష్ట

### -చురుగ్గా సాగుతున్న ఏర్పాట్లు

### -పర్యవేక్షిస్తున్న జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలంలో ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద కోటి మట్టి శివలింగాలతో మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్న ప్రాంతంలో ఫిబ్రవరి 14 వ తేదీన జ్యోతిర్లింగాల ప్రతిష్ట విభజన మహోత్సవం నిర్వహించబడుతుందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ 11, 12, 13 తేదీలలో ప్రతిష్టించే జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించుట దేశంలోని 12 ద్వాదశ జ్యోతిర్లింగాలను ఆ పీఠాల వద్ద ప్రాణ ప్రతిష్ట చేయించి పవిత్ర నది జలాలతో అభిషేకం చేయించి ఈనెల 14వ తేదీ ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని అన్నారు. ఈ మహా యజ్ఞంలో భక్తులందరూ పాల్గొని ఆ శివుడి కృపకు పాత్రులు అవుతారని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కందుల చిట్టిబాబు, తోట రవి, తోట గాంధీ సుంకవిల్లి రాజు, పైడిపాల సత్తిబాబు, సుంకవిల్లి వీర్రాజు, బోండా శీను బాబు, సుంకవిల్లి వీర్రాజు, గొల్లవిల్ల అప్పలరాజు, పడాల విష్ణు, పైలా శివరామకృష్ణ, గద్దె మారుతి, కాపవరపు వెంకటరమణ, పల్లికొండ భద్రం, జగ్గంపేట నియోజకవర్గంలోని మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# యాక్సిడెంట్ లో కాలు విరిగిన సుబ్బారావు పాస్టర్ కు ఆర్థిక సహాయం.

**గోపాలపురం, ఫిబ్రవరి 9. ప్రభాత వార్త,**

మండలంలోని హుకుంపేట గ్రామానికి చెందిన చిడిపి సుబ్బారావు పాస్టర్ కు మండల రక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం 6,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సుబ్బారావు పాస్టర్ గా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి మంచానికే పరిమితమై ఉన్నారు. గత రెండు నెలలగా రక్షణ సేవా సమితి స్పందించి హుకుంపేటలో చీపు సుబ్బారావు ఇంటి వద్దకు ఇంటికి వెళ్లి రెండు సార్లుఇప్పటికీ ఆర్థిక సహాయం నిత్యాసర సరుకులు అందించడం జరిగింది. ఆయనకు ఇల్లు గడవడం కష్టమైందనిదని, రక్షణ సేవా సమితికి తెలియజేయడంతో మరల మూడోసారి 6,000 రూపాయలు నగదును అందజేశారు. సుబ్బారావు కి 20 వేల రూపాయల వరకు రక్షణ సేవా సమితి ద్వారా ఆర్థిక సహాయం అందించారు. మండల రక్షణ సేవా సమితి అధ్యక్షులు గెల్లా ఎలీషా ఆధ్వర్యంలో సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవాధ్యక్షులు జి శాలెం ఉపాధ్యక్షులు కే శ్యాంబాబు సంస్థ ముఖ్య సలహాదారులు దాసరి రామారావు తదితరులు పాల్గొన్నారు.



# గోకవరం గర్భిణీలకు భోజనాలు ఏర్పాటు

**గోకవరం, ఫిబ్రవరి 9, (ప్రభాతవార్త):**

గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గర్భిణీలకు శుక్రవారం ఫాస్టర్ జి డేవిడ్ పాల్ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి అధికారులు డాక్టర్ వనజ కుమారి వెల్లడించారు. ఇక్కడ పరీక్షలకు వచ్చిన గర్భిణీలు అందరికి వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి సుమారు 100 మంది గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవడం జరుగుతుందని వైద్యాధికారులు తెలిపారు. అనంతరం వచ్చిన గర్భిణీలు అందరికీ గుడ్డుతో భోజనం ఏర్పాటు చేశారు. పాస్టర్ జి డేవిడ్ పాల్ మాట్లాడుతూ ప్రతి నెల 9, 10వ తేదీన వచ్చిన గర్భిణీలకు వాళ్లతో పాటు వచ్చిన అందరికీ భోజనం ఏర్పాటు చేస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసుక్రీస్తు మందిరం సంఘ సభ్యులు సహకారంతో ఈ కార్యక్రమం నిర్వ హించామని జి డేవిడ్ పాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ ఆఫ్ జీసస్ క్రైస్ట్ మోడరన్ కాలనీ ఎలకల దెబ్బ సంఘ సభ్యులు ఆస్పత్రి ప్రధాన వైద్యురాలు డాక్టర్ వనజ కుమారి పాల్గొన్నారు



# ఆశా వర్కర్ల నిరసన దీక్షలు.

**మామిడికుదురు.ఫిబ్రవరి 09 ప్రభాతవార్త.**



ఆశా వర్కర్ల సమస్యలపై చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆశా వర్కర్లపై పోలీసులు అక్రమంగా కేసులు బనాయించి అక్రమ అరెస్టులు చేసినందుకు గాను ఫిబ్రవరి 9,10 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్న జిల్లా నాయకుల సూచన మేరకు శుక్రవారం మామిడికుదురు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.ఆశాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.సూర్యావతి,సిహెచ్.దుర్గాదేవి, ఎం.రత్నకుమారి,డి.కామేశ్వరి,కె.పావని,కె.సావిత్రి,వి.ప్రభావతి తో పాటు మండల పరిధిలోని 60 మంది ఆశాలు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలు ప్రగతికి అవరోధాలు

### -జెవివి సైన్స్ కళాజాతా

**అమలాపురం,ఫిబ్రవరి9,ప్రభాతవార్త.**

జెవివి స్థానిక గడియార స్తంభం సెంటర్లో నిర్వహించిన కళాజాతా అందరినీ ఆకట్టుకుంది.గేయాలు, సైన్స్ రూపకాలు,నాటికల ద్వారా 21 మంది కళాకారులు 2 గంటల పాటు ప్రదర్శన నిర్వహించారు. హిందూ,ముస్లిం,క్రైస్తవుడు పేరేదయినా మానవుడే ఇలా అనేక కళారూపాలతో మూఢ నమ్మకాలను ఎండగట్టారు.అమ్మ కొడుకులు అందరూ అన్నదమ్ములే సుందర భారతం అందరిదీ అంటూ గొంతెత్తి పాడారు.కళాజాత ముందు సభ జరిగింది.జిల్లా జేవీవీ అధ్యక్షుడు డాక్టర్ ఇ.ఆర్. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా ఎంఎల్సీ లు కుడుపూడి సూర్యనారాయణ రావు, ఐ.వెంకటేశ్వర రావు, చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్రమణి, రాష్ట్ర జేవీవీ గౌరవాధ్యక్షులు డాక్టర్ స్టాలిన్,ఛాంబర్ అధ్యక్షులు కల్వకోలను తాతాజీ పాల్గొని ప్రసంగించారు.కళాజాతాకు రాష్ట్ర జెవివి నాయకులు జి.మురళీధర్ నాయకత్వం వహించారు.జిల్లా జేవీవీ కార్యదర్శి ఖాజా మొహిదీన్ స్వాగతం పలికారు.



# ప్రజలకు అండగా ఉంటా ఆశీర్వదించండి

### -వేణుగోపాల్

**మామిడికుదురు.ఫిబ్రవరి 09 ప్రభాతవార్త.**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను పి.గన్నవరం నియోజకవర్గ ఇంచార్జ్ గా నియమించారని మీరందరూ నన్ను,నాతోపాటు జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు కోరారు.శుక్రవారం ఆయన పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని మొగలికుదురు, బి.దొడ్డవరం గ్రామాల్లో పర్యటించి ప్రజల ఆశీర్వచనాలు తీసుకున్నారు.తాను ఎల్లప్పుడూ ప్రజలకు తోడుగా,అండగా ఉంటానన్నారు. ప్రతిపక్షాలు ఎంతమంది కలిసి, ఎన్ని కుట్రలు పన్నినా మరలా వచ్చేది జగనన్న ప్రభుత్వమే నన్నారు.రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలోనూ అమలు కావడం లేదని విప్పర్తి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ముల రాము. జేసీఎస్ ఇంచార్జ్ జక్కంపూడి వాసు, పార్టీ నాయకులు జక్కంపూడి తాతాజీ,తోరం సూర్యభాస్కర్,నెల్లి దుర్గాప్రసాద్,కడి అరుణ కుమారి, కొప్పిశెట్టి దుర్గా పార్వతి,కేదారిశెట్టి మల్లి, తాడి శేఖర్,గెద్దం వెంకటేశ్వరరావు,పిల్లి శ్రీను,చెల్లుబోయిన రామ శివ సుబ్రహ్మణ్యం,తేతల మోహన్ రెడ్డి,కొల్లబత్తుల మధువాసన్, సజ్జాద్ హుస్సేన్,చిక్కం బుజ్జిబాబు,బత్తుల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ నులిపురుగుల నిర్మూలనలో మాత్రలు పంపిణీ

**అల్లవరం, ఫిబ్రవరి 09 (ప్రభాతవార్త) :**

బోడసకుర్రు హైస్కూల్ వద్ద గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి సమక్షంలో వైద్య సిబ్బంది జాతీయ నులిపురుగుల నిర్ములన కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ మరియు శిష్ట అప్పలస్వామి మెమోరియల్ జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిదంగా తుమ్మలపల్లి ప్రధాన పాఠశాలలో ఎంపీటీసీ సభ్యురాలు పులుసుగంటి రాజేశ్వరి ప్రమోద్ సమక్షంలో వైద్య సిబ్బంది జాతీయ నులిపురుగుల నిర్ములన కార్యక్రమంలో భాగంగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.



# జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీరు

**అల్లవరం, ఫిబ్రవరి 09 (ప్రభాతవార్త) :**

జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీరు సరఫరాకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మండలాధ్యక్షుడు యిళ్ల శేషారావు పేర్కొన్నారు. మండలంలోని కొమరగిరిపట్నం పంచాయతీ వెంకన్నచెరువు ప్రాంతంలో జలజీవన్ మిషన్ లో భాగంగా చెరువు అభివృద్ధి చేయాల్సిన ప్రాంతాన్ని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. ఆర్.డబ్ల్యు.ఎస్ సూపరెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ చెరువు ప్రాంతాన్ని పరిశీలించి అభివృద్ధికి తీసుకోవాల్సిన పనులు జాగ్రత్తలపై స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, డి.ఇ.ఇ పార్థసారధి లతోపాటు సర్పంచి రాకాపు విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు పెచ్చెట్టి వెంకటేశ్వరావు, ఎ.ఇ. స్వామి, పంచాయతీ కార్యదర్శి చంటి తదితరులు పాల్గొన్నారు.



# నక్కారామేశ్వరంలో ఘనంగా చొల్లంగి

**అల్లవరం, ఫిబ్రవరి 09 (ప్రభాతవార్త) :**

చొల్లంగి అమావస్య సందర్భంగా నక్కారామేశ్వరంలో కొలువై ఉన్న శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునుండే భక్తులు పెద్దఎత్తున పవిత్ర సముద్రస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద తీర్థమహోత్సవం జరిగింది. స్వామివారి ఆలయం వద్ద భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఛైర్మన్ అంగాని రామారావు ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి ఎస్.సత్యమహేంద్రలు అన్ని చర్యలు తీసుకున్నారు. సముద్రస్నానాలు చేసే ప్రాంతంలోనూ ఏవిదమైన ప్రమాదాలు జరగకుండా హెచ్చరికబోర్డులను ఏర్పాటుచేశారు.



# పెదమల్లాపురంలో బిజెపి పల్లెకు పోదాం

**శంఖవరం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

మండలంలోనిగిరిజన గ్రామాల్లో బిజెపి పల్లెకి పోదాం కార్యక్రమం నిర్వహించారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలు మేరకు ప్రత్తిపాడు అసెంబ్లీ కన్వీనర్ గంట బాలు దొర ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు . శంఖవరం మండలం పి .మల్లపురం లో శుక్రవారం పర్యటించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లటం అలాగే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా బాలు దొర మాట్లాడుతూ వేలంగి గ్రామంలో ఎస్ టి సర్టిఫికెట్ లు విషయంలో గిరిజనులుఇబ్బందులకు గురి అవుతున్నామని తెలిపారని, నిజానికి సమస్య పై పలుమార్లు అధికారుల దృష్టీ కి తీసుకెళ్లడం జరిగిందని, గత పాలకులు ప్రస్తుత పాలకులు ఈ విషయంలో స్వార్థ ప్రయోజనాల కోసం తాడువాయి వెలంగి లో ఉన్న వాల్మీకి లకు అన్యాయం చేస్తున్నారని , ఈ సమస్యను పార్టీ అధిష్టానం దృష్టికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని బాలుదొర తెలిపారు.



# ఆశ వర్కర్లపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపడం సరికాదు

**గండేపల్లి ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు తమ డిమాండ్స్ నెరవేర్చకపోగా ఉక్కు పాదం మోపడం సరికాదని ఆశా వర్కర్ల యూనియన్ సభ్యులు తెలిపారు. ఎనిమిదో తారీఖున తమ డిమాండ్స్ కొరకు చలో విజయవాడ వెళ్తున్న ఆశ వర్కర్లను ప్రభుత్వం పోలీసులతో నిరంకసంగా వ్యవహరించిన తీరుపై శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం తాసిల్దార్ చిరంజీవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన జీవో ప్రకారంగా జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని తమ డిమాండ్స్ నెరవేర్చాలని కోరుకుంటూ రెండు రోజులు పాటు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల సంఘ అధ్యక్షులు లలిత దివ్య శాంతి తదితరులు పాల్గొన్నారు




# టీడీపీని గెలుపించుకుందాం... సుపరిపాలన తెచ్చుకుందాం.

### భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో సంజీవ్.

**కొత్తపేట ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**



రాష్ట్రంలో 2019కి ముందున్న సుపరిపాలన తెచ్చుకునేందుకు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు తనయుడు, యువ నాయకుడు బండారు సంజీవ్ కోరారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం కలువచర్లలో సంజీవ్ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం నాయకులు ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో అవకాశం ఇస్తే మన బతుకులన్నీ భారమవుతాయన్నారు. ప్రస్తుతం మనం పడుతున్న కష్టాలన్నీ తొలగి ఆనందంగా జీవించాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిందేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ఉపయుక్తంగా ఉందన్నారు. రోడ్లు లేకుండా, రంగులు వేసి అభివృద్ధి అంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. అభివృద్ధి అంటే ఏం చేయాలో ఎలా చేయాలో కావాలంటే తమని అడిగి తెలుసుకోవాలని, గతంలో తాము చేసిన అభివృద్ధి పనులు ఇంకా చెక్కుచెదరకుండా అలానే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# వచ్చేఎన్నికల కురుక్షేత్రంలో టిడిపిదే గెలుపు: భువనేశ్వరి



శుక్రవారం 'నిజం గెలవాలి' పర్యటనలో భాగంగా నందిగామలో మాట్లాడుతున్న భువనేశ్వరి

**అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని టిడిపి అధినేత నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆశాభావం వ్యక్తం చేశారు. నిజం గెలవాలి.. పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో పర్యటించారు.. ఈసందర్భంగా భువనేశ్వరి మాట్లాడారు.. టిడిపిని గెలిపించేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగాఉన్నారని తెలిపారు.. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా టిడిపి గెలుపును అడ్డుకోలేరని పేర్కొన్నారు. జగన్ పన్నిన కుట్రల్లో భాగంగానే చంద్రబాబునుపై కేసులుపెట్టి జైలుకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక పలువురుకార్యకర్తలు బాధాకరమన్నారు. మృతిచెందిన కార్య కర్తలకుటుంబాలను పరా మర్శించటంతో పాటు ఆదుకోవాలని జైల్లో ఉన్నపుడు చంద్రబాబు తనతో చెప్పారని భువనేశ్వరి అన్నారు. . బిడ్డల్లాంటి కార్యకర్తలను ఆదుకోవటం తన కర్తవ్యమన్నారు.. అందులో భాగంగానే మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను నేరుగా పరామర్శించి ఆర్థికంగా ఆదుకుంటున్నానని తెలిపారు. ఇప్పటికీ 90 కుటుంబాలను పరామర్శించానని తెలిపారు. చంద్రబాబు ప్రజల మనిషి అని , ఆయన ధ్యాస అంతా ప్రజలు,కార్యకర్తలే అని అన్నారు. నిరంతరం కార్యకర్తల గురించి పరితపిస్తుంటారని, చంద్రబాబును కార్యకర్తల నుండి శక్తి వేరుచేయలేరన్నారు. తమకుటుంబం కష్టాల్లో ఉన్నపుడు రాష్ట్ర ప్రజలు అండగా నిలబడి చూపిన అభిమానం ఎప్పుడూ మరువలేనని అన్నారు. తమ కుటుంబం కోసం నిలబడిన ప్రతి ఒక్కరికి రుణపడిఉంటామని భువనేశ్వరి అన్నారు.

# వచ్చే 14 నెలల్లో షార్ నుంచి 30 ప్రయోగాలు




భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం శ్రీహరికోట

## ఇందులో 7 గగన్‌యాన్‌కు సంబంధించినవే
## ప్రైవేట్ సంస్థల ప్రయోగాలు మరో 7 ఇన్‌స్పేస్ మేనిఫెస్టో వెల్లడి

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాలతో శ్రీహరికోట మరింత హుషార్ కానుంది. వచ్చే 14 నెలల్లో ఏకంగా 30 రాకెట్ ప్రయోగాలు ఇక్కడి నుంచి జరగనున్నాయి. ఈ మేరకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు చెందిన ఇన్‌స్పేస్ వెల్లడించింది. తన మేనిఫెస్టోలో భవిష్యత్ ప్రయోగాల గురించి ఇన్‌స్పేస్ స్పష్టం చేసింది. అతి త్వరలోనే ఏడు గగన్‌యాన్‌కు సంబంధించిన ప్రయోగాలు జరుగుతాయని ఇన్‌స్పేస్ అధికారులు తెలిపారు. స్కైరూట్, అగ్నికుల్ వంటి ప్రైవేటు సంస్థల వారు కూడా మరో ఏడు ప్రయోగాలను చేపట్టనున్నారు. ఈ నెల 17న జీఎస్ఎల్వీ ఎఫ్14 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చనున్నారు. మార్చిలో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వీ) 3ని ప్రయోగిస్తున్నారు. వీటితో పాటు మరిన్ని పిఎస్ఎల్వీ, జిఎస్ఎల్వీ, ఎల్వీఎం3 వంటి ప్రయోగాలు షార్ నుంచి జరగనున్నాయి. అంతరిక్ష పరిశోధనలో ఇన్ని ఎక్కువ ప్రయోగాలు ఒకేసారి నిర్వహించడం ఇది తొలిసారి. ఇప్పటికే ఎన్నో ప్రతిష్టాత్మక ప్రయోగాలు చేపట్టిన ఇస్రో ప్రస్తుతం కీలక ప్రయోగాలకు సిద్ధమైంది. త్వరలో జరగనున్న ప్రయోగాలతో అంతరిక్ష వాణిజ్య విభాగం ఇన్‌స్పేస్ కూడా ఇస్రోలాగా క్షణం తీరిక లేకుండా ఉంది. ప్రపంచంలో అంతరిక్ష ప్రయోగ కేంద్రాలు లేని పలు దేశాలకు చెందిన ఉపగ్రహాలను శ్రీహరికోటకు తరలించి ఇక్కడి నుంచే ప్రయోగాలు చేపడుతున్నారు. వీటికితోడు మన స్వదేశీ ఉపగ్రహాలు ఉండనే ఉన్నాయి. విభిన్న రాకెట్లు తయారు చేసుకునే అవకాశం, వాటిని ప్రయోగించడానికి అనుకూలమైన లాంచ్ ప్యాడ్లు మన తెలుగు నేల శ్రీహరికోటలో సిద్ధంగా ఉన్నాయి. దీనికితోడు రాకెట్లు అనుసంధాన భవనాలు కూడా ఇక్కడ అందుబాటులోకి వచ్చాయి. ఇస్రోకు గుండెకాయలాగా మారిన శ్రీహరికోటలో స్వదేశీ, విదేశీ ఉపగ్రహాల ప్రయోగాలతో శాస్త్రవేత్తలు బిజీబిజీగా గడుపుతున్నారు. ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ (ఇన్‌స్పేస్) ధృవీకరించిన మేరకు పిఎస్ఎల్వి సి-59, పిఎస్ఎల్వి సి-60, పిఎస్ఎల్వి సి-61, పిఎస్ఎల్వి సి-62, పిఎస్ఎల్వి సి-63 రాకెట్ల ద్వారా వివిధ ఉపగ్రహాలను ప్రయోగిస్తారు. ఎస్ఎస్ఎల్వి డి-3తో పాటు ఎల్వీఎం3 ఎం5, జిఎస్ఎల్వి ఎఫ్14, జిఎస్ఎల్వి ఎఫ్15, జిఎస్ఎల్వి ఎఫ్16, జిఎస్ఎల్వి ఎఫ్17 రాకెట్లు, ప్రైవేటు వారి అగ్నిబాణ్, విక్రమ్ తదితర ప్రయోగాలు జరపనున్నారు. వీటిలో కొన్ని గగన్‌యాన్ ప్రయోగానికి ముందు జరిగే ప్రయోగాలు ఉంటాయని ఆ తర్వాత మానవ సహిత ప్రయోగం శ్రీహరికోట నుంచి నిర్వహిస్తామని ఇన్‌స్పేస్ ప్రకటించింది. ఇటీవల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ఇస్రో కార్యక్రమాలను వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నారు. హైదరాబాద్‌లోను ఒక కార్యక్రమంలో పాల్గొని అక్కడి రాష్ట్ర ప్రభుత్వాధినేతలతో కూడా ఒప్పందం కుదుర్చుకున్నారు.

# ప్రజల దృష్టంతా అభివృద్ధి వైపే

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలోని ప్రజలంతా ఎవరు అభివృద్ధి పనులు బాగా చేశారు, ఎవరి కారణంగా తమ సమస్యలు వేగవంతంగా పరిష్కారం అవుతున్నాయి అనే విషయాలపైనే దృష్టిసారించారని, అభివృద్ధికి చిరునామాగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం రూపుదిద్దుకుంటుందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టిటిడి పాలక మండలి సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పలువురు పార్టీ నాయకులతో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించే పనులను ప్రభుత్వం చేపట్టినట్లు ఆయన తెలిపారు. పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన పాసింజర్ రైలు జగ్గయ్యపేటలో పట్టాలెక్కబోతుందన్నారు. మోటమర్రి విష్ణుపురం డబుల్ లైన్, మోటమర్రి వద్ద రైలు ఓవర్ రైలుకు రూ.1.746 కోట్ల అంచనా వ్యయానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించటం హర్షనీయమన్నారు. అలాగే కోటి రూపాయలతో హైవే బస్టాండ్, రూ.3.50 కోట్లతో టిటిడి కాళ్యాణ మండపం నిర్మాణంలో ఉన్నాయని, రూ.65 కోట్లతో కృష్ణానదిపై వంతెన నిర్మాణం, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో రహదారుల నిర్మాణం జరుగనున్నాయని, రూ.14 కోట్లతో చిల్లకల్లు-జగ్గయ్యపేట రహదారిని నాలుగు లైన్లగా విస్తృత పర్చటం జరిగిందన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో ఊరచెర్వు ఆధునీకరణ, సందరీకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరి కొద్దికాలంలోనే పనులు పూర్తిఅవుతాయని, అక్కడే రూ.45 లక్షలతో ఫుట్‌పాత్ నిర్మాణం కూడా జరుగుతుందని, చెరువు రూపురేఖలు మార్చి బోటింగ్, వాకింగ్ ట్రాక్, లైటింగ్, గ్రీనరీ తదితర అన్ని రకాల వసతులను కల్పిస్తున్నామని అన్నారు. వైఎస్ఆర్‌సిపిలో చురుకైన కార్యకర్త, పార్టీకి విధేయుడైన అంభోజి కృష్ణ ప్రమాదంలో మృతి చెందటం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తంచేశారు. తాను అంత్యక్రియల్లో పాల్గొనటం జరిగిందని, అతని కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. కాగా కార్యక్రమంలో యార్డు ఛైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, కెడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, తిరుమలగిరి ట్రస్టు ఛైర్మన్ కె రవీంద్ర భరద్వాజ్, నాయకులు ఆకుల బాజీ, ఆవాల భవానీప్రసాదు, మంగు సాయిశర్మ, ఎక్సైడ్ బాషా తదితరులు పాల్గొన్నారు. యువతలో సమైక్యతా భావాలు, క్రీడా స్ఫూర్తి ఇనుమడింపజేసేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ అన్నారు. శుక్రవారం జగ్గయ్యపేట పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసి బస్‌డిపో క్రీడా మైదానంలో దివంగత సరా ్ధర్ సామినేని విశ్వనాథం-పద్మావతమ్మల మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్స్‌ను ఆయన ప్రారంభించారు. క్రీడల్లో రాణించే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు.

## హైదరాబాద్-విజయవాడకు ప్రత్యామ్నాయ రైల్వే మార్గం

తెలంగాణాలో కీలకంగా ఉన్న మోటుమర్రి-విష్ణుపురం సింగిల్ రైల్వే లైన్(88.81 కి.మీ)ను డబుల్ లైనుగా విస్తరించనున్నారు. ప్రధానమంత్రి అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఈ మేరకు ఆమోదం తెలిపింది. ఈ పనుల అంచనా వ్యయం రూ.1,746.20 కోట్లు.ఈ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్-విజయవాడకు మరో ప్రత్యామ్నాయ మార్గంతో పాటు దగ్గరి దారవతుంది. ఈ డబ్లింగ్ ప్రాజెక్ట్‌లో మోటుమర్రి వద్ద 10.87 కి.మీ మేర రైల్ ఓవర్ రైల్ ప్రాజెక్టు రానుంది. కింద ఒక రైలు వెళుతుంటే దానిపై వంతెన నుండి మరొకటి వెళుతుంది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఇలాంటిది విజయవాడలో ఒకటి ఉండగా,ఇది రెండోది అవుతుంది.

# ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం కొనసాగేనా?

## ప్రస్తుతం కొనసాగుతున్న స్కూళ్లకే బడ్జెట్ కేటాయింపులు కోరిన విద్యాశాఖ
## రాష్ట్రంలో 28వేలకుపైగా ప్రభుత్వ పాఠశాలలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందజేసే పథకాన్ని గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రారంభించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయాలని అయితే రాష్ట్రంలో ఉన్న 28,637 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకాన్ని విడతల వారీగా ప్రారంభించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా మొదటి విడతలో 3700 పాఠశాలల్లో పథకాన్ని ప్రారంభించారు. అనంతరం విడతల వారీగా వచ్చే విద్యా సంవత్సరం 2024-25 విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యేలోపు అన్ని స్కూల్స్‌లో ప్రా రంభిం చాలని అనుకున్నా రు. ఈ పథకం ప్రారంభించిన అనంతరం నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయనున్న అల్పాహారం పథకాన్ని మిగిలిన అన్ని స్కూల్స్‌లో అమలు చేస్తారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. రేపు అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న సందర్భంగా అన్ని ప్రభుత్వ శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థిక శాఖ కోరింది. అందులో భాగంగా ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న 3700 స్కూల్స్‌లో అల్పాహారం పథకం కొనసాగించడం కోసం సుమారు రూ. 370 కోట్లు అవసరం ఉంటుందని ప్రతిపాదనలు పంపించారు.

## మేడారం జాతరకు టిస్ఆర్టీసి ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మేడారం మహా జాతరను పురస్కరించుకుని టీఎస్ఆర్టీసీ శుక్రవారం నుంచి ప్రత్యేక బస్సులను ప్రారంభించింది. ఈమేరకు ప్రతీ రోజూ మూడు ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు రంగారెడ్డి రీజినల్ మేనేజర్ ఎ.శ్రీధర్ తెలిపారు. ఈ మూడు సూపర్ లగ్జరీ బస్సులు ఎంజీబీఎస్ నుంచి ఉదయం 6 గంటలకు 6.30 గంటలకు, జేబీఎస్ నుంచి ఉదయం 7 గంటలకు బయల్దేరుతాయని వివరించారు. ఈ బస్సులు ఉప్పల్, హన్మకొండ, వరంగల్ మీదుగా మేడారం చేరుకుంటాయని తిరగి మేడారం నుంచి మధ్యాహ్నం 2 గంటలకు, 2.30 గంటలకు, 3 గంటలకు బయల్దేరు తాయని తెలిపారు. కాగా, మేడారం ప్రత్యేక బస్సులకు పెద్దలకు రూ.750, పిల్లలకు రూ.450లు చార్జీలుగా నిర్ణయించామని ఆర్ఎం శ్రీధర్ వివరించారు.

# ఉచిత బస్సు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలపై అసెంబ్లీలో రగడ

## కాంగ్రెస్ హామీలను 420 ఫీట్లలో పాతిపెట్టారు
## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో ప్రజాభవన్‌లో విన్నపాల స్వీకరణ
## ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్లకు పది లక్షలు పరిహారం చెల్లించాలి: పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపేందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి ప్రసంగం అసెంబ్లీలో కాక రేపింది. బిఆర్ఎస్ వాళ్లు ఇంకా అధికా రంలో ఉన్నామని మేం ఏమి చెబితే మీరు వినా లనే పోకడతోనే ఉన్నారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దుయ్యబట్టారు. రాజేశ్వర్‌రెడ్డి సూచనలు చేయడం మాని రాజకీయాలతో చట్టసభలను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని శ్రీధర్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. సెంటి మెంట్‌తో ఇతరులను రెచ్చగొట్టి ఆత్మహత్య లకు పురిగొల్పడం బిఆర్ఎస్ వాళ్లకు వెన్నతోపెట్టిన విద్య అని మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసింది. మంత్రి కొండా సురేఖ.. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రసంగం చేస్తున్నంత సేపు వ్యాఖ్యానం చేశారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకంలో 13 అంశా లను మేనిఫెస్టోలో పెట్టిన ఇతర 420 అంశాలను గవర్నర్ ప్రసంగంలో స్పృశించకపోవడం దుర దృష్టకరమని, హామిలను 420 ఫీట్ల లోతులో పాతరేయడమేనని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజ్వేర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రగతిభవన్ గతంలో ప్రజలకు ప్రవేశం లేనట్లు ఇప్పుడే కొత్తగా ప్రజలకు ప్రవేశం కల్పించినట్లు ప్రచారం చేసుకోవడం ఆపాలని ఆయన కోరారు. గత ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌లో అంగన్‌వాడీలతో భోజనం చేసివారికి సంక్షేమపథకాలు ప్రకటించడానికి ప్రగతి భవన్ వేదిక అయిందని, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు తెలుసు.. దళితులతో సహపంక్తి భోజనం చేసివారి ఆర్థిక అభివృద్ధికి దళితబంధు పథకం ప్రకటించారు. రైతుబంధు, సింగరేణి కార్మికుల బోనస్ కారుణ్య నియమకాలు వంటివి ఇదే ప్రగతిభవన్‌లో కార్మికులతో నేరు సమావేశమై సంక్షేమ పథకాలకు గత సిఎం పురుడు పోశారని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రజాభవన్‌లో వచ్చే ఫిర్యాదులు ఇప్పుడు ఔట్‌సోర్సింగ్ కం ప్యూటర్ డాటా ఆపరేటర్లు స్వీకరిస్తున్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఎవరికైనా పదిలక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేశారా అని నిలదీశారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500 ఎప్పుడు ఇస్తారని అడిగారు. కాంగ్రెస్ 30 మోసాలు, అరువై అబద్ధాలతో గవర్నర్ ప్రసంగంలో అరచేతిలో వైకుంఠం చూపారని, ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకోకుండా నెలకు పదివేల రూపాయలు చెల్లించాలని, ఆత్మ హత్య చేసుకున్న 21మంది ఆటో డ్రైవర్లకు పదిలక్షల నష్టపరిహారం చెల్లించాలని పల్లారాజేశ్వర్‌రెడ్డి అనడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఆది శ్రీనివాస్, బీర్ల బీరయ్య మహిళ ఉచితబస్సు ప్రయాణానికి మీ పార్టీ వ్యతిరేకమా అనుకూలమా స్పష్టం చేయాలని డిమాండ్ చేయడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య వివాదం మొదలైంది.

బీర్ల బీరయ్య ఎమ్మెల్సీ కవితను, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని వ్యక్తిగతంగా నిందించడంతో టిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకనంద స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి స్పీకర్‌తో వాదిస్తూ కనపడ్డారు. మాజీ మంత్రు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, ప్రశాంతరెడ్డి వివేకానందను వెనక్కి పిలిచి సంయమనం పాటించాలని హితవు చెపుతూ కనిపించారు.

"మహిళా ఉచిత ప్రయాణంపై బిఆర్ఎస్ పార్టీ విధానం స్పష్టం చేయాలని ఉచితంను అనుకూలంమా ప్రతి కూ లమా స్పష్టమైన సమాధా నం ఇవ్వాలని పల్లా రాజేశ్వర్ రెడ్డిని శాసనసభ వ్యవహారాల మంత్రి డి శ్రీధర్‌బాబు నిలదీ శారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం మా బాధ్యత వారి అభివృద్ధికి భరోసా కూడా ఇస్తామని ఆయన తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రతిపక్షపార్టీది అతి ఆయన ఆటోడ్రైవర్లకు రుణమాఫీ కూడా చేయాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి అనగానే మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. బిఆర్ఎస్ అధికారులు ఇంకా అధికాంలో ఉన్నామనే భ్రమలో ఉన్నారని మేం ఏది చెబితే అది వినాలనే ఫీలింగ్‌లో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటోడ్రైవర్లను ఆత్మహత్యచేసుకొనేలా బిఆర్ఎస్ నేతలు ప్రేరేపిస్తున్నారని అక్కా చెల్లెలకు ఉచిత ప్రయాణం అవకాశం ఇస్తే ఈర్ష్య పడుతున్నారని ఆమన అన్నారు.

ఆర్టీసిని ప్రక్షాళన చేస్తున్నాం ఆటోవారికి న్యాయంచేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల బీరయ్య ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిలు యాదాద్రిని అడ్డాగా చేసుకొని దోచుకున్నారని అభివృద్ధిపేరుతో 50శాతం నిధులు మళ్ళించుకున్నారని ఆరోపిం చారు. వేల కోట్ల రూపాయలతో యాదాద్రిని నిర్మించి 500 మంది ఆటోడ్రైవర్లను గుట్టపైనికి రానివ్వలేదని దీనితో 15మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోడ్రైవర్లపై మాట్లాడేహక్కు బిఆర్ఎస్‌కు లేదని ఆయన హితవు చెప్పారు.

మంత్రి సీతక్క మాట్లా డుతూ ఆర్టీసి బస్సు చార్జీలుపెంచి భారం వేసింది బిఆర్ఎస్ ప్రభుత్వంకాదా అని ప్రశ్నించారు. రైతు బంధు పేరుతో ధనవంతులకు డబ్బులు వేసిన చరిత్ర మీది పేదలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది పేదలకు ఉచిత బస్సు ప్రయాణం వద్దని బిఆర్ఎస్ అసెంబ్లీలో డిమాండ్ చేయడం ఏంటని సీతక్క నిలదీశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి వెంటనే సీతక్కకు సమాధానంఇస్తూ ఉచిత బస్సు ప్రయాణానికి మా పార్టీ సంపూర్ణ మద్దతు ఉంది కానీ పెరిగిన ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు.

## ఆరు గ్యారంటీలు మినహా
# మిగితావి పట్టించుకోని గవర్నర్ ప్రసంగం

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సిఎం రేవంత్ వలే చురుకుగా లేదు: బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఆరు గ్యారంటీలు తప్ప తాము ఏమీ పట్టించు కోమనేలా గవర్నర్ ప్రసంగం ఉందని ప్రభు త్వంపై బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శలు చేశారు. గవర్నర్ ప్రసంగానికి శంకర్ ధన్యావాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సిఎం రేవంత్‌రెడ్డి వలే చురుకుగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఏర్పాటుకు సహక రించిన వారిని గుర్తుంచుకోవాల్సిందే ఆ జాబితాలో సుష్మాస్వరాజ్‌ను మరిచిపోవడం ప్రభుత్వ సంకుచిత ధోరణికి అద్దంపడుతోందని అన్నారు. గవర్నర్ ప్రసంగంలో అనేక అంశాలకు స్పష్టత లేదని ఆయన అన్నారు. బెల్ట్ షాపులు మూసివేస్తామని చెప్పారు.. గవర్నర్ ప్రసంగంలో మద్యం కట్టడికి ఏ చర్యలు తీసుకుంటారో వివరించలేదని అన్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిని ఎలా గాడిన పెడుతారని ప్రశ్నించారు. తెలంగాణకు ఉన్న అప్పుల విషయంలోను గత బిఆర్ఎస్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు వాస్తవాలు చెప్పడం లేదన్నారు. కొత్త ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.40 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చిందని ఇందుకు సంతోషమేనని కానీ వెనుకవడిన జిల్లాల్లోనూ ఉపాధి అవకాశాలు పెట్టుబడులు తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. జిల్లాల పునర్విభజన వల్ల గందరగోళం నెలకొందని ఉద్యోగం ఉపాధి అకావాలు తగ్గిపోయాయి అని ఆయన అన్నారు.

కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు మాకు పోటీ పార్టీలే మేం కామారెడ్డిలో రెండు పార్టీలను ఓడించాం మాకు బిఆర్ఎస్‌తో సంబంధం లేదు. కాంగ్రెస్‌తో సంబంధంలేదు మాపై బురదజల్లడం మానుకోవాలని పాయల్ శంకర్ అన్నారు.



# మిల్లెట్స్ రీసెర్చ్ వ్యవస్థాపక దినోత్సవంలో గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఐసిఎఆర్ ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ వ్యవస్థాపక దినోత్సవం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సమక్షంలో జరిగింది. విలువ ఆధారిత ఉత్పత్తులు, చిరు ధాన్యాలను గురించి ఇందులో ప్రదర్శించారు. పోషక ఆహార విలువలు కలిగిన చిరుధాన్యాల వినియోగం పెంచేందుకు అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లా డుతూ ఐఐఎంఆర్ చారిత్రా త్మక అప్‌గ్రెడేషన్‌పై ప్రస్తా వించారు. వీటికి సంబంధించి మూడు ఈ ప్రచు రణలను విడుదల చేశారు. జొన్న నూడుల్స్, ఐఐఎంఆర్ సిబ్బంది సాధించిన ప్రత్యే క విజయాలకు అవార్డులను అందచేశారు. డాక్టర్ ఎల్ మెహతా చేసిన విశేషసేవలకు తమిళిసై ఈ పుస్కారాన్ని అందుకున్నారు.

# వాయిదాలతో కొనసాగిన శాసన మండలి సమావేశాలు

## నాలుగుసార్లు వాయిదా పడిన సభ
## ముఖ్యమంత్రి సభకు వచ్చి క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ సభ్యుల డిమాండ్
## నల్లకండువాలతో సభకు హాజరైన బిఆర్ఎస్ సభ్యులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం రాష్ట్ర గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. శుక్రవారం శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంను ప్రవేశ పెట్టాలని ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగానే మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసనమండలి సభ్యులు జీవన్ రెడ్డిని కోరారు. జీవన్ రెడ్డి తీర్మానాన్ని ప్రవేశ పెడుతుండగా.. ఛైర్మన్ కలగజేసుకొని బీఆర్ఎస్ సభ్యులు సభకు నల్లకండువాలు ధరించి రావడం ఉచితంగా ఉండదని.. దయచేసి వాటిని తొలగించాలని ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు. అంతకు ముందు ఎమ్మెల్సీ కవిత శాసనసభ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం ఏర్పాటుపై వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించగా.. అందుకు ఛైర్మన్ తిరస్కరించారు. నల్లకండువాలను తొలగిం చాలన్న ఛైర్మన్ సూచనను తిరస్కరించని బీఆర్ఎస్ సభ్యులు .. తాము ఇచ్చిన ప్రివిలేజ్ మో షన్‌పై చర్చ జరగాల్సిందేనని పట్టుబట్టారు. ముఖ్యమంత్రి మండ లికి రావాలని .. వచ్చి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రివేజ్ కమిటీకి రెఫర్ చేశామని.. ప్రివిలేజ్ కమిటీ పూర్తిస్థాయిలో లేదని.. కానీ దానిపై చర్చించాలంటే వేరే విధంగా నోటీసులు ఇవ్వాలని ఛైర్మన్ సభ్యులకు సూచించారు. అందుకు బీఆర్ఎస్ సభ్యులు అంగీకరించకుండా.. సభ్యులు వెల్‌లోకి వచ్చి నిరసన తెలియజేస్తుండటంతో ఎంత చెప్పినప్పటికీ సభ్యులు వినకపోవడంతో మొదటిసారి సభను 10 నిమిషాలు వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభం కాగానే కొత్తగా ఎన్నికైన వెంకట నర్సింగ రావు బల్మూరిని సభకు పరిచయం చేశారు. అనంతరం జీవన్ రెడ్డి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను ప్రారంభించడానికి ప్రయత్నించారు. బీఆర్ఎస్ సభ్యులు తమ నిరసనను తిరిగి కొనసాగించారు. ముఖ్యమంత్రి సభకు రావాలని.. బేషరతుగా క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. మరోసారి సభను 10 నిమిషాలు వాయిదా వేశారు. అనంతరం మూడోసారి సభ ప్రారంభంకాగానే గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరపడానికి జీవన్‌రెడ్డి ప్రయత్నం చేయగా.. తిరిగి తమ నిరసనను కొనసాగించారు. సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంత చెప్పినప్పటికీ బీఆర్ఎస్ సభ్యులు వినకపోవడంతో మరోసారి వాయిదా వేశారు. నాలుగోసారి సభ ప్రారంభం కాగానే శాసనమండలిని అగౌరవ పరచిన సీఎం క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు నినాదాలతో నిరసన కొనసాగించారు. ఉపముఖ్యమంత్రి మాట్లాడుతారని.. మీరు చెప్పాలనుకున్న విషయాలను చర్చ సందర్భంగా చెప్పాలని మండలి వైస్‌ఛైర్మన్ బండ ప్రకాష్ సభ్యులకు సూచించారు.

# పాటలతో గిన్నిస్ వరల్డ్ రికార్డు



ఒక్కొక్కరికీ ఒక్కో రకమైన అభిరుచి ఉంటుంది. కేరళకు చెందిన పద్దెనిమిదేళ్ల సుచేతకు తన పాటలతో వరల్డ్ రికార్డులు సాధించాలన్నది కల. అందుకోసమే అలుపెరగని కృషి చేస్తోంది. గతంలో 120 భాషల్లో 7 గంటలు పాడి, గిన్నిస్ వరల్డ్ రికార్డుని అందుకుంది. తాజాగా 9 గంటల్లో 140 భాషల్లో పాడి మరోసారి ఆ ఘనత సాధించింది.

సంగీతానికి సరిహద్దులుండవు. అందుకే, దేశవిదేశీ భాషల్లో నా ప్రతిభను నిరూపించుకోవాలనుకుంటున్నా' అంటోంది గాయని సుచేత సతీష్, ఆమె స్వస్థలం కేరళలోని కన్నూర్. తల్లి సుమిత గృహిణి. తండ్రి సతీష్ డెర్మటాలజిస్టు. ఆయన వృత్తిరీత్యా సుచేత కుటుంబం ఆమె చిన్నతనంలోనే దుబాయ్‌లో స్థిరపడింది. బిడ్డ

**కడుపులో ఉన్నప్పుడే..** ఆ దంపతులు తమకు ఎవరు పుట్టినా వారికిష్టమైన రంగంలో ఎదగనివ్వాలని అనుకున్నారట. అందుకే, సుచేతసంగీతంపై ఆసక్తి చూపించడంతో దాన్ని గుర్తించి ప్రోత్సహించారు. అలా మూడేళ్ల వయసు నుంచే కర్ణాటక సంగీతం నేర్చుకోవడం ఆరంభించిందామె. ఎనిమిదేళ్లకు హిందుస్థానీ సంగీతంలో పట్టు తెచ్చుకుంది. మలయాళం, తమిళం, తెలుగు, గుజరాతీ, బెంగాలీతోపాటు ఫ్రెంచ్, హంగేరియన్, జర్మన్ వంటి విదేశీ భాషల్లోనూ పాడటం నేర్చుకుంది. ఈ ప్రత్యేకతకు ఓ గుర్తింపు తెచ్చుకోవాలని భావించి గిన్నిస్‌బుక్ స్థానం కోసం యత్నించింది. .

**మరోసారి బ్రేక్ చేసి..** సుచేత పన్నెండేళ్ల వయసులో 85 భాషల్లో పాడగలిగింది. 2021లో ఏడుగంటల్లో 120 భాషల్లో తన గాత్రాన్ని వినిపించి రికార్డు సృష్టించింది. తర్వాత పుణెకు చెందిన మంజుశ్రీవోక్ దాన్ని బ్రేక్ చేయగా, సుచేత తాజాగా 140 లాంగ్వేజ్‌స్‌లో పాడి మరోసారి గిన్నిస్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. అంతేకాదు, ఈసారి వాతావరణ మార్పులపై కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఈ పనిచేసింది. ఇందుకు 'కన్సర్ట్ ఫర్ క్లైమేట్'ని వేదికగా చేసుకుంది. దీనికోసమే తాను 145 భాషల్లో పాడగలిగినప్పటికీ, వాతావరణ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యే దేశాల ప్రాతినిధ్యానికి సూచికగా 140 నంబరును ఎంచుకుంది. నాకు పదేళ్లప్పుడు నాన్న స్నేహితురాలైన ఓ జపనీయురాలి దగ్గర జపనీస్ పాట విన్నాకే.. బహుభాషల్లో పాడాలన్న ఆసక్తి మొదలైంది. ఏం నేర్చు కున్నా రెండు మూడు గంటల్లోనే దాన్ని ఒంటపట్టించుకోగలగడం నా అదృష్టం అనే సుచేత. తన సుస్వరాలను మ్యూజిక్ బియాండ్ బౌండరీస్ పేరుతో ప్రదర్శిస్తోంది. □

# నాట్యంతో మట్టికి రూపమిస్తూ..

**సాధారణంగా శాస్త్రీయ నృత్య ప్రదర్శనలంటే ఏం గుర్తొస్తాయి? తగ్గ వస్త్రధారణ, వేదికపై తాళానికి తగ్గట్టుగా చేసే అభినయం అవునా! మట్టి వస్తువులను అందంగా తీర్చిదిద్దడం కూడా అభినయమే అంటారు విద్యా తిరునారాయణ్.అందుకే ఈ రెంటినీ కలిపి ప్రత్యేక నృత్యరూపకంగా తీర్చిదిద్దారీమె. అదెలాగో తెలుసుకుందాం..**

ఊహ తెలిసినప్పటి నుంచీ విద్యకి నృత్యమే లోకం. భరతనాట్యంలో ప్రావీణ్యం సంపాదించిన ఆమె దాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలనుకున్నారు. చెన్నైకి చెందిన విద్య, మద్రాస్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్, ఫైన్షియల్ ఆర్ట్స్‌లో పిజి డిప్లొమాతోపాటు లండన్ యూనివర్సిటీ నుంచి కల్చరల్ పాలసీ అండ్ మేనేజ్‌మెంట్‌లో ఎంఎ చేశారు. 1994లో సంకల్పం పేరుతో అంతర్జాతీయ టూరింగ్ డ్యాన్స్‌ని ప్రారంభించారు. విదేశాల్లో ప్రదర్శనతో పాటు కొన్ని నృత్య రూపకాలకు కొరియోగ్రఫీ కూడా చేశారు. ఆర్ట్స్ కౌన్సిల్ ఇంగ్లాండ్ సహా పలు ప్రతిష్ఠాత్మక సంస్థలతో కలిసి పనిచేశారు. ఫండింగ్‌లనీ అందుకున్నారు. పాతికేళ్ల నృత్య ప్రయాణం. ప్రపంచమంతా పర్యటించారు. ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారు. ఆసక్తి ఉన్నవారికి శిక్షణనీ ఇచ్చారు. ఇన్నేళ్లలో విశ్రాంతి అన్న మాటే ఎరుగరు. అప్పుడే ఈ ప్రయాణం నుంచి కొంత విరామం కావాలి అనిపించిందామెకు. కొత్తగా ఏదైనా ప్రయత్నించాలి అనుకుంటున్న ఆమెను పాటరీ ఆకర్షించింది. శిక్షణనీ తీసుకున్నారు.

మట్టికే మాటవస్తే ఏం చెబుతుంది?





పూర్వకాలంలో మహిళల పరిస్థితుల్నా..నేటి తరం ఆశయాలకు అన్న ఆలోచన వచ్చింది. నృత్యం, పాటరీ.. ఎన్ని దశాబ్దాల నాటి కళలు. ఎన్ని తరాలను చూసుంటాయి. నృత్యంలోనే కాదు మట్టి కోరిన రూపంలోకి రావాలన్నా అభినయానిదే ప్రధాన పాత్ర. పైగా రెండిట్లో ఏది చేస్తున్నా మనసుకి తెలియని ప్రశాంతత. ఇది గ్రహించాక ఈ రెంటినీ కలపాలన్న ఆలోచన వచ్చింది. అంటారీమె. రెండేళ్లు దీనిపై పరిశోధన చేశారు విద్య. ప్రపంచవ్యాప్తంగా భిన్నరకాల డ్యాన్సర్లను కలిసి ప్రయోగాలెన్నో చేశారు. అంతా సిద్ధమయ్యేనాటికి కొవిడ్. అయినా ఆన్‌లైన్ ప్రదర్శనలతో గుర్తింపు తెచ్చుకున్నారు. శాస్త్రీయ నృత్యాన్ని వేదికపైచేస్తారు కదా. ఈవిడ మాత్రం ఇనుప తెరలాంటిది ఏర్పాటు చేసుకొని దాని మధ్యలో ఓవైపు నృత్యం చేస్తేనే మట్టిని కలపడం దగ్గర్నుంచి పాత్ర రూపకల్పన పూర్తి చేస్తారు. ఈ నృత్యరీతికి లైవ్స్ ఆఫ్ క్లే'అనిపేరు పెట్టారు. అలా రూపొందించిన పాత్రలని డ్యాన్సింగ్ పాట్స్ పేరుతో ఆన్‌లైన్‌లో అమ్ముతున్నారు. కూడా వివిధ సంస్థ ఆర్ట్ థియేటర్లతో కలిసి దేశవిదేశాల్లో ప్రదర్శనలిస్తున్న విద్య.. క్లే డ్యాన్స్‌కీ ఆదరణ ఎక్కువే! □

# లెహంగా లుక్కే వేరు



టాప్ వేడుకలలో ప్రత్యేకంగా వెలిగిపోవాలన్నా.. యంగ్‌లుక్‌తో మెరిసిపోవాలన్నా.. అన్నింటికీ ఒకే ఆన్సర్‌గా సమాధానం లెహంగా టాప్ అనేది నవతరం మాట. దానికి తగ్గట్టు ఇండోవెస్ట్రన్ లుక్‌తో మెరిసిపోయే ఈ డిజైన్స్ రానున్న పెళ్లిళ్ల సీజన్‌కు వైవిధ్యంగా ముస్తాబై రానున్నాయి. ఏ పట్టు, జార్జెట్, బ్రొకేడ్.. మెటీరియల్ ఏదైనా లెహంగా గ్రాండ్‌గా వెలిగిపోతుంది. దానిమీదకు ధరించే టాప్ మాత్రం కాలర్‌టైప్, పెప్లమ్, సింగిల్ షోల్డర్.. వంటి డిజెన్స్ అయితే మోడర్న్‌గా ఆకట్టుకోవచ్చు. సంప్రదాయ వేడుకలకు ప్రత్యేక కళను తీసుకురావచ్చు









# అటుకుల పోహా కేక్

కావల్సినవి :...

మైదా పిండి - 3 కప్పులు, అటుకులు-ఒకటిన్నర కప్పులు (నానబెట్టి గుజ్జులా చేసుకోవాలి. అరటిపండు - 2 (ముక్కలు చేసుకోవాలి), పంచదార - 2 కప్పులు పీనట్ బటర్, బటర్ - పావు కప్పు చొప్పున, బేకింగ్ సోడా-2 టీ స్పూన్లు, పాలు- 2 కప్పులు వెనిలా ఎసెన్స్ - అర టీ స్పూన్ .

**తయారీ విధానమిలా...**

ముందుగా మిక్సీ బౌల్లో పంచదార వేసుకుని పొడి చేసుకుని, అందులో బటర్, పీనట్,అరటిపండు ముక్కలు వేసుకుని మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. ఒక బౌల్లోకి ఆ మిశ్రమాన్ని తీసుకుని.. అందులో బేకింగ్ సోడా, పాలు, మైదాపిండి, అటుకుల పేస్ట్ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బాగా కలపుకోవాలి. అనంతరం నచ్చిన షేప్‌లో కేక్ మేకర్ తీసుకుని.. అందులో ఈ మిశ్రమం వేసుకుని సుమారు 45 నిమిషాల పాటు ఓవెన్ బేక్ చేసుకోవాలి. ఆ కేక్‌ని కాస్త చల్లారనిచ్చి.. నచ్చిన విధంగా క్రీమ్, ఫ్రూట్స్‌తో డెకరేట్ చేసుకుని,కట్ చేసుకుని చేసుకుంటే



## చెలి చిట్కా

✦ అందంగా కనిపించాలనుకునే వారు నిద్ర విషయంలో అత్యంత జాగ్రత్త వహించాలి. పగలు ఎక్కువగా నిద్రించ కూడదు. గృహిణులు అరగంట నిద్రపోతే అలసట పోయి ఫ్రెష్‌గా కనిపిస్తారు.

✦ అన్నం వండుటప్పుడు పొంగకుండా వుండాలంటే గిన్నె అంచుకలు వెన్న రాయండి. □

# పిల్లల్లో కండ్ల కలక-2

**ఆరోగ్య భాగ్యం**



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

రకాలు : వ్యాధి తీవ్రతను బట్టి 3-4 రోజుల్లో తగ్గిపోతుంది.

**సివియర్ కంజెక్టివైటిస్ :** వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లల్లో ఇన్ఫెక్షన్స్ వల్ల వ్యాధి తీనరవత ఎకునకవగా ఉంటుంది.

**రికరెంట్ కంజెక్టివైటిస్ :** స్టీవెన్స్ జాన్సన్ సిండ్రోమ్, ఎలర్జీల వల్ల కొందరిలో తరుచుగా లేదా ప్రతి సంవత్సరం కండ్ల కలక వస్తుంది.

**అక్యూట్ కంజెక్టివైటిస్ :** వ్యాధి లక్షణాలు 1-2 వారాలకి తగ్గిపోతుంది.

**క్రానిక్ కంజెక్టివైటిస్ :** వ్యాధి లక్షణాలు తగ్గడానికి 4-5 వారాలు పడుతుంది.

**వ్యాధి లక్షణాలు :** దురదలు, ఇరిటేషన్, కనురెప్పల వాపు, కళ్ళు ఎర్రబడడం, నీళ్ళు కారడం, కళ్ళ మంటలు,

**అక్యూట్ కంజెక్టివైటిస్:** వ్యాధి లక్షణాలు 1-2 వారాలకి తగ్గిపోతుంది.

**క్రానిక్ కంజెక్టివైటిస్:** వ్యాధి లక్షణాలు తగ్గడానికి 4-5 వారాలు పడుతుంది.


**వ్యాధి లక్షణాలు :** దురదలు, ఇరిటేషన్ కనురెప్పల వాపు, కళ్ళు ఎర్రబడడం, నీళ్ళు కారడం, కళ్ళ మంటలు, వెలుతుర్ని చూసిన నొప్పి, కండ్లు పొడిబారినట్లు, ఇసుకపోసినట్లుండి, తాకినా బాధగా ఉంటుంది. కళ్ళ నుండి పల్చటి / చిక్కటి స్రావాలు వల్ల కనురెప్పలు ఉదయాన అంటుకొని పోతాయి. కనురెప్పలపై పక్కులు కట్టడం, జ్వరం, చూపు మసకగా ఉండడం, చెవి, ముక్కు, గొంతు ఇన్ఫెక్షన్స్, దగ్గు, జలుబు వంటి లక్షణాలుంటాయి.

**వ్యాధి నిర్ధారణ...** కన్ను వ్యాధి లక్షణాల్ని బట్టి వ్యాధిని నిర్ధారించవచ్చు.

**కాంప్లికేషన్స్ :** కార్నియా అల్సర్, కంటిపై మచ్చలు, తరుచు ఇన్ఫెక్షన్స్ రావడం, కనురెపనపలవాపు, కన్నీటి గ్రంధులు బ్లాక్ కావడం వంటి కాంప్లికేషన్స్ వస్తాయి.

**జాగ్రత్తలు : చికిత్స :** ఏ కారణం వల్ల, ఏ రకం కండ్ల కలక వచ్చిందో గమనించాలి. 5% మందిలో ఎటువంటి కారణం కన్పించదు. బయట దుమ్మూ ధూళీ, ఎండ కారణంగా ముఖంపై

అంటువ్యాధులు (మీజిల్స్, చికెన్‌పాక్స్) ప్రబలినపుడు వ్యాధి వ్యాపించకుండా చూడాలి. ఇంట్లో, స్కూల్‌లో ఎవరికైనా కండ్లకలక ఉంటే సపరేట్‌గా ఉంచాలి. తాకినా, దగ్గినా, తుమ్మినా, స్రావాల వల్ల, రోగి వస్తువులు వాడినా వ్యాపిస్తుంది. కాబట్టి రోగికి క్లోజ్‌గా ఉండరాదు. రోగి వస్తువుల్ని సపరేట్‌గా ఉంచాలి. మురికి చేతులతో కళ్ళు పూసుల్ని తీయరాదు. గోర, వెచ్చని శుభ్రమైన క్లాత్ లేదా దూదితో తడిపి క్లీన్ చేయాలి. కంటిని శుభ్రమైన నీటితో కడగాలి. చల్లని క్లాత్ అప్లై చేయడం వల్ల వాపు, నొప్పి తగ్గుతుంది. దురదలున్నప్పుడు కళ్ళు రుద్దకూడదు. గర్భిణీల్లో గనేరియా, క్లామిడియా వంటి సఖవ్యాధులు లేకుండా ఆంటినేటల్ చెకప్‌లో చూసుకోవాలి. ఆంటి హిస్టమిన్ ఐ డ్రాప్స్ ఇన్ఫెక్టివ్ కంజెక్టివైటిస్‌కి వాడాలి. ఇవేగాక నోటి ద్వారా మందులు, డ్రాప్స్, ఆంటి ఎలర్జిటిక్ మందుల్ని వాడాలి.ఇవేగాక నోటి ద్వారా మందులు, డ్రాప్స్, ఆంటి ఎలర్జిటిక్ మందుల్ని వాడాలి. గోరు వెచ్చని నీటితో స్రావాల్ని, కంటిని క్లీన్ చేసి కాపడం పెట్టాలి. చేతుల పరిశుభ్రత పాటించాలి.



**హోమియో చికిత్స :** ఎకోనైట్ 6-30 కండ్లలో ఇసుక పోసినట్లు బాధ, వాపు, కళ్ళు ఎర్రబడి వెలుతుర్ని చూడ లేక పోవడం, చంటి పిల్లల్లో వచ్చే కండ్లకలకి మంచి మందు. **బెల్లడోనా :** 3-30 : కండ్లు ఎర్రబడి నీళ్ళు కారడం, కండ్లు ఆర్చుకోని పోయినట్లుండి వెలుతుర్ని చూడలేకపోవడం ఉన్నప్పుడు అక్యూసెటీ కంజెక్టిటిస్‌కి మంచి మందు.

**యుఫ్రేషియా 3-30 :** కనురెప్పలు వాచి ఎర్రబడి బరుపు కలించే నీళ్లవంటి స్రావం, ముక్కు గొంతు ఇన్ఫెక్షన్స్, పొంగు, చికెన్ పాక్స్ వ్యాధులున్నప్పుడు ప్రివెంటివ్‌గా వాడుకోదగ్గ మందు. □

# బీట్‌రూట్ ప్యాక్ వేస్తారా?



**మొటిమలు, రంగుల్లో తేడా వస్తుంటాయి. ఈ సమస్యకి బీట్‌రూట్ ప్యాక్ బాగా పని చేస్తుంది. అదెలాగో చూద్దామా!**

✦ టేబుల్ స్పూన్ పెరుగులో చెంచా బీట్‌రూట్ రసం కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాలపాటు ఉంచి గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇది టాన్‌ను తగ్గిస్తుంది.

✦. మూడు స్పూన్ల బీట్‌రూట్ రసంలో కాస్త నిమ్మరసం కలపాలి. దీన్ని ముఖం, మెడ చుట్టూ రాయాలి. పావుగంట తర్వాత చన్నీళ్లతో కడిగేస్తే చర్మం కాంతిమంతంగా మెరిసిపోతుంది.

✦. మూడు స్పూన్ల బీట్‌రూట్ రసం లో కాస్త తేనె కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాలు ఆరనివ్వాలి. ఆపై కడి గేస్తే.. బీట్‌రూట్‌లోని విటమిన్ సి, తేనెలోని తేమ ముఖాన్ని ప్రకాశవంతంగా మారుస్తాయి. □

# కురుల ఆరోగ్యానికి మెంతి ..

**ఇతర ఆకుకూరలతో పోలిస్తే మెంతికూర కొంచెం తక్కువే వినియోగిస్తాం కదూ.** నిజానికి ఇది చాలా శ్రేష్టమైంది. ఇందులో ఎ,సి,ఇ విటమిన్లు, కెరోటిన్ క్యాల్షియం, ఐరన్,సోడియం, కాపర్, మెగ్నీషియం, జింక్, పొటాషియం, సెలెనియం, మాంగనీస్, ప్రొటీన్లు విస్తారంగా ఉన్నాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. ఇన్సులిన్ స్థాయి సమంగా ఉంటుంది. మధుమేహం అదుపులో ఉంటుంది. ఉబ్బసం, కడుపుబ్బరం, తగ్గుతాయి. యాంటీఆక్సిడెంట్లు విస్తారంగా ఉన్నందున వ్యాధినిరోధకంగా పనిచేస్తుంది. ఇందులోని కె విటమిన్ దంతాలు, ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతుంది. మెదడులోని న్యూరాన్లు నాశనం కావనీ, అల్జీమర్స్, క్యాన్సర్‌లను తగ్గించడంలోనూ తోడుపడుతుందనీ ఇటీవలి అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు రాలడం, చుండ్రు లాంటి సమస్యలు తలెత్తవు. కాలేయం, మూత్రపిండాలకు మంచిది. బాలింతలకు పాలు పడతాయి. మెంతికూరలోని పీచు జీర్ణప్రక్రియను మెరుగుపరిస్తే.. ఫోలిక్ యాసిడ్ గర్భిణీలకు మేలు చేస్తుంది. ఇది రక్తహీనత, గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది. తక్కువ కెలొరీలు ఉన్నందున ఊబకాయం రాదు. లావైపోతామన్న బెంగ అవసరం లేదు. ఇది కూరల్లోనే కాదు సలాడ్స్, సూప్స్‌లోనూ బాగుంటుంది. □

# శ్రీ రామ భక్తుడు

**హనుమంతుడు** గొప్ప రామ భక్తుడని అందరికీ తెలుసు. ఆయన చిరంజీవి కావడంవలని అన్ని అవతారాల కాలంలోనూ మనకు కన్పిస్తాడు. కృష్ణావతార కాలంలో హనుమంతుడు ద్వారకా నగరంలోని ఒక వనంలో ప్రవేశించి, అక్కడి పరిసరాలను చిందరవందర చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తాడు. ఆయన ఎవరో ఎవ్వరికీ అంతుపట్టలేదు. ఏదో బలమైన కోతి అల్లకల్లోలం చేస్తున్నదని ప్రజలు శ్రీకృష్ణుడికి తెలియజేస్తారు. ఆ కోతిని పట్టుకోవడానికి శ్రీకృష్ణుడు కొందరు బలవంతులను పంపుతాడు కానీ, ఆ కోతి ఎవ్వరికీ లొంగకపోవడంతో అప్పుడు శ్రీకృష్ణుడు ఆ కోతిని తన ఆస్థానానికి తీసుకురమ్మని గరుత్మంతుడ్ని పంపుతాడు. శ్రీకృష్ణుని ఆస్థానానికి రావాలని హనుమంతునికి తెలియజేస్తాడు గరుత్మంతుడు. శ్రీకృష్ణుడు అయితే నాకేంటి, నేను హనుమంతుణ్ణి. శ్రీరాముని అజ్ఞ తప్ప మరొకరి ఆజ్ఞను పాటించను. అని చెబుతాడు హనుమంతుడు. ఆ తర్వాత శ్రీకృష్ణుడు మరొకరిని పంపుతాడు. శ్రీరాముడు నిన్ను రమ్మని పిలుస్తున్నాడు. ఆయన దర్శనానికి రావాలి అని చెప్పగానే హనుమంతుడు వెంటనే సవినయంగా అతని వెంట వెళతాడు అప్పుడు శ్రీకృష్ణుడు, శ్రీరాముని రూపంలో అతనికి దర్శనిమిస్తాడు. వెంటనే హనుమంతుడు ఆయనకు సాష్టాంగ నమస్కారం చేసి, తన కన్నీటితో శ్రీకృష్ణుని పాదాలు కడుగుతాడు. తరువాత శ్రీకృష్ణుని ఆజ్ఞను శిరసావహిస్తూ ద్వారాకనగరానికి ఎలాంటి హానీ తలపెట్టకుండా అక్కడనుండి వెళ్లిపోతాడు.

ఆధ్యాత్మికం

\- కాయల నాగేంద్ర

# స్నేహం కోసం..

**కొంత మంది స్నేహితుల మధ్య ఉండే స్నేహం చూసినవారెవరైనా ఆశ్చర్యపోతారు. అటువంటి స్నేహితులు కూడా ఆకస్మాత్తుగా విడిపోవడం అందరినీ విస్మయానికి గురి చేస్తుంది. ఎంతటి స్నేహాన్నైనా కలకాలం నిలుపుకోవలంటే కొన్ని నియమాలను అనుసరించాల్సిందే అంటున్నారు నిపుణులు.**



రోజూ ఎందరినో కలుస్తుంటాం. అయితే కొందరే మనసుకు దగ్గరవుతారు. వారితో స్నేహం చేయాలనిపిస్తుంది. అలాగే అవతలివారు కూడా మనకు స్నేహహస్తాన్ని చాపాలంటే మనవంతు కృషి తప్పనిసరి. ముఖ్యంగా వారెదుట అసమానతలు ప్రదర్శించకూడదు. ఎదుటివారి అభిప్రాయాలను గౌరవిస్తూ.. వారు చెప్పేది పూర్తిగా వినడంతోపాటు మన ఆలోచనలను కూడా పంచుకోవాలి. మనసులో ఉన్నదే మాట్లాడితే మరీ మంచిది. ఎలాగైనా వాళ్లతో స్నేహం చేయాలనుకుని అబద్దాలు చెప్పడం మంచిది కాదు. కాలక్రమేణా మన గురించి నిజం తెలిస్తే అప్పటివరకు ఏర్పడిన స్నేహం చెడిపోయే ప్రమాదం ఉంది.

**నిలుపుకోవాలి....** స్నేహాన్ని పొందడం ఎంత ముఖ్యమో.. దాన్ని నిలుపుకోవడం అంతకన్నా ముఖ్యమని తెలుసుకోవాలి. లేదంటే మంచి స్నేహాన్ని కోల్పోయిన వాళ్లమవుతాం. ఎదుటివారు మనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకూడదు. వ్యక్తిగత గౌరవాన్ని పాటిస్తూ.. ఎదుటివాళ్ల మర్యాదను కాపాడాలి. స్నేహితులు అవమానపిడితే ఆ వేదన మనది కూడా అయితేనే మంచి స్నేహమవుతుంది. అలాగే.. సరదాగానే కదా.. అంటూ నలుగురెదుట వారిని తక్కువ చేసి మాట్లాడితే మనోభావాలను కించపరిచిన వాళ్లమవుతాం. అంతేకాదు.. మన స్నేహాన్ని మనమే తక్కువ చేసుకున్నట్లే. ఆలోచననలు, భావాలు వేరువేరుగా ఉన్నాకూడా పరస్పరం గౌరవించుకొంటే చాలు. ఆ స్నేహాన్ని కలకాలం నిలుపుకోవచ్చు.

**కష్టం వస్తే..** సమస్యలొచ్చినప్పుడు నేనున్నాననే భరోసా స్నేహంలో ఉండాలి. వారి కష్టాన్ని పరిష్కరించడంలో కుడి భుజంగా మారగలగాలి. మనతో ఉన్నప్పుడు ఎటువంటి ఇబ్బందినైనా దాటగలమనే నమ్మకాన్ని వారికి అందించాలి. ప్రతిఫలాన్ని ఎదురుచూడకుండా, చేయందించామంటే చాలు. ఆ స్నేహం మనకు జీవితాంతం తోడుంటుంది. □

# కంగారూలను వణికించిన విండీస్



## ఉత్కంఠపోరులో చివరికి ఆసీస్‌దే గెలుపు

పెర్త్: స్వదేశంలో వెస్టిండీస్‌తోజరుగుతున్న మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోభాగంగా టి20 తొలి మ్యాచ్‌లో కరీబియన్ వీరులు కంగారూలకు దడపుట్టించారు. హోబర్ట్ వేదికగా ముగిసిన మొదటి టి20లో ఆసీస్ 213 పరుగుల భారీ స్కోరుచేసినా విజయం కోసం చివరి బంతి వరకూ పోరాడింది. లక్ష్యఛేదనలో విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 202 పరుగులుచేసింది. విజయానికి దగ్గరగా వచ్చినా ఆజట్టు 11 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లోనే డేవిడ్ వార్నర్ 36 బంతుల్లో 70 పరుగులుచేసాడు. ఆతడికే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు లభించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన ఆసీస్ ఆదినుంచే దూకుడుగా ఆడింది. ఇటీవలే టెస్టులు వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించి స్వల్పవిరామం తర్వాత తిరిగి అంతర్జాతీయ స్థాయిలో మ్యాచ్ ఆడుతున్న వార్నర్ దంచికొట్టాడు. మరో ఓపెనర్ జోష్ ఇంగ్లీష్ 39 పరుగులుచేసాడు. తొలి వికెట్‌కు 93 పరుగులు జోడించారు. ఇద్దరి తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లైనప్ తప్పింది. మార్ష్ 16, మ్యాక్స్‌వెల్ 10, స్టోయినిస్ తొమ్మిది పరుగులతో విఫలం అయ్యారు. చివరిలో టిమ్‌డేవిడ్ 37 , మాథ్యూ వేడ్ 21పరుగులుచేసి ఆసీస్‌కు భారీస్కోరు తెచ్చారు. ఛేదనలో విండీస్‌కూడా దంచికొట్టింది. ఓపెనర్లు బ్రాండన్‌కింగ్ 53, జాన్సన్ ఛార్లెస్ 42లు తొలివికెట్‌కు 8.3 ఓవర్లలోనే 89 పరుగులు జోడించారు. ఆసీస్‌స్పిన్నర్ ఆడమ్‌జంపా, స్టొయినిస్‌లు ఇచ్చిన షాకులతో విండీస్ కోలుకోలేకపోయింది. ఛార్లెస్ వన్‌డౌన్ బానయటర్ నికోలస్‌పూరన్ 18 పరుగులకే జంపా ఔట్ చేసాడు. బ్రాండన్‌కింగ్; షైహోప్‌లను స్టొయినిస్ ఔట్‌చేసాడు. కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ 14పరుగులతోపూర్తిగా నిరాశపరిచాడు. ప్రమాదకర ఆండ్రీ రసెల్‌ను ఒకనకపరుగుతోనే జంపా ఔట్ చేసాడు. చివరిలో జేసన్ హోల్డర్ 34 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మరోరెండు బంతులు ఉంటే హోల్డర్ విండీస్‌కు విజయం తెచ్చేవాడు. ఇరుజట్లమధ్య ఆడిలైడ్ వేదికగా రెండో టి20 ఈనెల 11న జరగాల్సి ఉంది.



## శాఫ్ చాంపియన్‌షిప్‌లో భారత్-బంగ్లాసంయుక్త విజేతలు

ఢాకా: శాఫ్ అండర్19 మహిళల ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో తలపడిన భారత్ బంగ్లాదేశ్ జట్లను సంయుక్త విజేతలుగా ప్రకటించాల్సి వచ్చింది. తొలుత నిర్ణీత సమయంలో 1-1తో ఇరుజట్లు నిలవగా మ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌కు వెళ్లింది. అక్కడా 11-11తో సమంగా నిలిచాయి. దీనితో విజేతను నిర్ణయించడంపై నిర్వాహకులు టాస్ వేసారు. ఇందులోభారత్ గెలిచినట్లు తొలుత ప్రకటించారు. దీనిపై బంగ్లాదేశ్ జట్టుతోపాటు అక్కడి అభిమానులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. కొందరు ఫ్యాన్స్ మైదానంలోకి రాళ్లు మంచినీటి సీసాలను విసిరినట్లు వార్తలు వచ్చాయి. చివరకు ఇరుజట్లను సంయుక్త విజేతగా నిర్ణయిస్తూ ప్రకటించారు. సుమారు రెండు గంటల తర్వాత భారత క్రీడాకారిణులను కట్టుదిట్టమైన భద్రత మధ్య మైదానం వెలుపలికి తెచ్చారు. ఈసంఘటనపై ఎఐఎఫ్ఎఫ్ ప్రధాన కార్యదర్శి సతనయనారాయణ్ స్పందించారు. స్థానిక ఫ్యాన్స్ నుంచి ఇలాంటిప్రవర్తన ఊహించలేదని, టాస్‌ద్వారా విజేతగా తేల్చిన తర్వాత బంగ్లా ఫ్యాన్స్ మాపై కొన్ని వస్తువులు విసరడం ఎంతో బాధించిందని, అధికారులు కూడా విజ్ఞప్తి చేయడంతో సంయుక్త విజేతలుగా ట్రోఫీనీ అందుకునేందుకు అంగీకరించామని తెలిపారు. ఆయితే శాఫ్ నిర్వాహకులు తీసుకున్న నిర్ణయంపై భారత్‌ఫ్యాన్స్ విమర్శలు గుప్పించారు. ఒత్తిడికి తలొగ్గి ఎలా నిర్ణయాలుతీసుకుంటారని సోషల్‌మీడియాలోప్రశ్నలు కురిపిస్తున్నారు. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లోభారత్‌జట్టు ఆధిపత్యం చూపించింది.

## తన భార్యపై తండ్రి అనిరుధ్ విమర్శలు కొట్టివేసిన జడేజా



**అహ్మదాబాద్:** స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా భార్యపై జడేజా తండ్రి సంచలన ఆరోపణలుచేసాడు. ఆమె వల్లే మా కుటుంబంలో విభేదాలు వచ్చాయని ఆరోపించాడు.జడేజా తండ్రి అనిరుద్‌సింగ్ ఇటీవల ఒక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జడేజా భార్య రివాబాపై తీవ్ర ఆరోపణలుచేసాడు. అయితే స్టార్ జడేజా మాత్రం రివాబాకు మద్దతుగా నిలిచాడు. ఎమ్మెల్యే అయిన భార్య ప్రతిష్టను దెబ్బతీయాలనే తన తండ్రి అసత్య ఆరోపణలు చేసాడని జడేజా అన్నాడు. ఆయన చేసిన ఆరోపణలు పట్టించుకోనవసరం లేదని మా తండ్రి మాటలను నేను ఖండిస్తున్నానని, ఇదంతా నాభార్య గౌరవం దెబ్బతీసే ప్రయత్నంలో భాగమేనని ఇన్‌స్టాలో జడేజా పోస్టుచేసాడు. జడేజా తండ్రి అనిరుధ్ ఈమధ్య ఇంటర్వ్యూల్లో మాట్లాడుతూ జడేజా నాకొడుకు అయినందుకు నా గుండె మండిపోతోంది. రివాబాను ఆతడు 2016 ఏప్రిల్‌లో పెళ్లిచేసుకున్నాడు. ఆమెను వివాహంచేసుకోడం నాకు అసలు నచ్చలేదు. ఆమె మా ఇంటోలన అడుగుపెట్టినప్పటినుంచి మా కుటుంబంలో విభేదాలువచ్చాయి. రివాబా దృష్టంతా జడేజా డబ్బు మీదనే. పెళ్లి అయిన కొన్నిరోజులకే ఆమె ఆస్థిమొత్తం తనపేరిట రాయాలని మావాడిని ఇబ్బంది పెట్టిందని అనిరుద్ ఇంటర్వ్యూలో సంచలన ఆరోపణలుచేసాడు.

## నాకుమార్తెతో మాట్లాడలేకపోతున్నా -మహ్మద్‌షమీ

**ముంబయి:** తన కుమార్తె ఐరాను కలుసుకోలేక పోతున్నానని పేసర్ మహ్మద్‌షమీ ఆవేదన వ్యక్తంచేసాడు. విభేదాలవల్లకొన్నాళ్లుగా షమీ తన భార్య హసిన్‌జహాన్‌కు దూరంగా ఉంటున్నారు. ఈనేపథ్యంలో కుమార్తెను చూడటానికి మాట్లాడటానికితనను అనుమతించడంలేదని కొన్ని సందర్భాల్లో మాత్రమే మాట్లాడుతున్నానని ఆక్రోశించాడు. మహ్మద్‌షమీ హసిన్‌జహాన్‌కు 2014లో వివాహం కాగా 2015లో ఐరా జన్మించింది. తర్వాత ఇద్దరిమధ్య మనస్పర్థలు రావడంతో వారు విడిపోయారు. ఎవరూ తన కుటుంబాన్ని పిల్లలను కోల్పోవాలనుకోరని, కానీ కొన్ని పరిస్థితులు మనచేతుల్లో ఉండవని, తనను చాలా మిస్ అవుతున్నట్లు షమీ చెప్పాడు. తాను అనుమతిస్తేనే తాను ఐరాతో మాట్లాడగలనని, నా కుమార్తె నాతో మాట్లాడటం అనేది ఆమెపై



ఆధారపడిఉందన్నాడు. తానుఆరోగ్యంగా ఉంటూ అన్నింటా విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. హసిన్‌కు నాకుమధ్య జరిగే వివాదం మావరకూమాత్రమే. అక్కడ ఐరా సంతోషంగా ఉంటుందనే భావిస్తున్నట్లు షమీ వెల్లడించాడు.

## అది నిజంకాదు.. డివిలియర్స్ యూటర్న్!

**ముంబయి:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో టీమిండియా క్రికెటర్ విరాట్‌కోహ్లీ ఆడటంలేదన్న సంగతి తెలిసిందే. కోహ్లీ రెండో బిడ్డకు తండ్రి కాబోతున్నాడని, అందుకే కుటుంబంతో సమయం గడిపేందుకు కొంత రెస్ట్ తీసుకున్నట్లు సౌతాఫ్రికా మాజీక్రికెటర్ ఎబీ డివిలియర్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనితో కోహ్లీ అందుకే ఇంగ్లండ్‌సిరీస్‌కు రావడంలేదని ఫ్యాన్స్ అంతా భావించారు. అయితే ఇపుడు డివిలియర్స్ ఒక్కసారిగా మాటమార్చాడు. తన స్టేట్‌మెంట్‌పై యూటర్న్ తీసుకున్నాడు. కోహ్లీ విషయంలో ఏంజరుగుతున్నదో తనకు తెలియదన్నాడు. క్రికెట్‌కంటే కుటుంబానికి తొలిప్రాధాన్యం ఉంటుంది.నేను ఇచ్చిన సమాచారం తప్పు ముమ్మాటికీ అది నిజంకాదు.విరాట్ తన ఫ్యామిలీకోసం ఏంచేయాలనుకుంటున్నాడో అదే కరెక్ట్. ఆతడు బాగుండాలనే కోరుతున్నట్లు తెలిపాడు.

## అరుదైన రికార్డుసాధించిన డేవిడ్ వార్నర్!



**మెల్‌బోర్న్:** టెస్టు, వన్డే ఫార్మాట్‌లకు వీడ్కోలుపలికిన ఆస్ట్రేలియా స్టార్‌ప్లేయర్ డేవిడ్ వార్నర్ మరోఘనత సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్‌లలో వందకుపైగా మ్యాచ్‌లు ఆడిన తొలి ఆసీస్‌క్రికెటర్‌గా రికార్డు సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ ఫీట్‌సాధించిన మూడో ప్లేయర్‌గా నిలిచాడు. ఆసీస్‌పర్యటనలోభాగంగా వెస్టిండీస్ జట్టు ఆతిథ్య జట్టుతో టి20 సిరీస్ ప్రారంభించింది. హోబర్‌నడ వేదికగా జరిగిన మ్యాచ్ డేవిడ్ వార్నర్‌కు వందో టి20 మ్యాచ్. ఆసీస్ తరపున 2009లో అరంగేట్రంచేసిన ఈ 37 ఏళ్ల లెఫ్ట్ హ్యాండర్ ఇప్పటివరకూ 112 టెస్టులు, 161 వన్డేలు, 100 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. దీనితో ఈఫీట్‌సాధించిన తొలి ఆసీస్‌ప్లేయర్‌గా నిలిచాడు. అలాగే వందకుపైగా టి20 మ్యాచ్‌లు ఆడిన మూడో ఆసీస్‌ప్లేయర్‌గాకూడా వార్నర్ నిలిచాడు. మాజీ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ 103, గ్లెన్‌మాక్స్‌వెల్‌లు 100 మ్యాచ్‌లతో వార్నర్‌కంటేముందున్నారు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టి20 మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్ చెలరేగిపోయాడు. ఓపెనర్‌గా వచ్చి కేవలం 22 బంతుల్లోనే అర్థసెంచరీ పూర్తి చేసాడు. మొత్తంగా 36 బంతులు ఎదుర్కొని 12 ఫోర్లు, సిక్సర్‌సాయంతో 70 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఇక రానున్న టి20 ప్రపంచకప్ తర్వాత తాను టి20 ఫార్మాట్‌కు కూడా గుడ్‌బై చెపుతున్నట్లు ప్రకటించాడు. ఈ ఏడాదిజూన్‌లోజరిగే టి20ప్రపంచకప్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కుగుడ్‌బై చెపుతానని చెప్పాడు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**ముంబై, ఫిబ్రవరి 9:** గత నెల రోజులుగా బంగారం ధరలు అస్థిరంగా ఉన్నాయి. ఇప్పటి వరకు తగ్గుతూ వచ్చిన బంగారం ధర తాజాగా స్వల్పంగా పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,160గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,900గా ఉంది. వెండి కిలో రూ.75 వేలకు చేరింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,160గా ఉండగా, విశాఖపట్నంలలో కూడా రూ.63,160గా ఉంది. కరీంనగర్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ.63,160గా ఉండగా, ముంబైలో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,900లుగా ఉంది. అదే మొత్తంలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,160గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,050గా ఉండగా, 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.63,310గా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,390గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,710గా ఉంది. ప్రపంచమార్కెట్‌లో కూడా పుత్తడి ధరలు పెరుగుతోన్నాయి. స్పాట్ ఔన్స్ ధర 2032 డాలర్లుగా ఉంది. స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 22.57 డాలర్ల ధర వద్ద



ట్రేడవుతోంది. భారతీయ రూపాయి మారకం విలువ డాలరుతో పోలిస్తే రూ.83.057 వద్ద కొనసాగుతోంది. బంగారం స్వచ్ఛతను గుర్తించేందుకు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాల స్వచ్ఛత 99.9, 23 క్యారెట్ల 95.8, 22 క్యారెట్ 91.6, 21 క్యారెట్ 87.5, 18 క్యారెట్ 75.0 గ్రాములు అని రాసి ఉంటుంది. 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో 9శాతం రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలు కలపడం ద్వారా ఆభరణాలు తయారు చేస్తారు.

## ఇపిఎఫ్ఒ వడ్డీరేటు.. ఈ సారి 8 శాతమేనా!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఉద్యోగుల భవిష్య నిధి (ఇపిఎఫ్) ఖాతాల్లో ఉండే సొమ్ముపై ఇచ్చే వడ్డీ రేటుపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి 8శాతం వడ్డీ ఇవ్వాలనే ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. శనివారం జరిగే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సిబిటి) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఓ కథనం వెల్లడైంది. నేటి సిబిటి సమావేశంలో పింఛన్లు, బడ్జెట్ అంచనాలు, ఇతర అంశాలపై ప్రధానంగా చర్చలు జరపనున్నారు. ప్రస్తుతానికి వడ్డీ రేటు అంశం అజెండాలో లేనప్పటికీ, సిబిటి చైర్మన్, కార్మిక శాఖ అనుమతితో దీన్ని చేర్చాలని భావిస్తున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటును 8శాతంగా ప్రతిపాదించి కేంద్రానికి పంపనున్నట్లు పేర్కొన్నాయి. అయితే అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది తక్కువ కావడం విశేషం. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గానూ 8.15 శాతం వడ్డీని నిర్ణయించగా, 2021-22లో 8.10 శాతం వడ్డీ ఇచ్చారు. సిబిటి ప్రతిపాదనలను కేంద్రం ఆమోదించిన తర్వాత ఆర్థిక శాఖ దీనిపై తుది నోటిఫికేషన్ ఇస్తుంది. అనంతరం 6 కోట్ల మంది చందాదారుల ఖాతాల్లో ఈ మొత్తం జమ అవుతుంది. అ సారి 8శాతం రేటు నిర్ణయిస్తే, ఇపిఎఫ్‌పై వడ్డీరేటు నాలుగున్నర దశాబ్దాల కనిష్టానికి పడిపోనుంది. 1977-78 ఆర్థిక సంవత్సరంలో 8శాతం ఇవ్వగా, ఆ తర్వాత కొన్నాళ్ల పాటు క్రమంగా దాన్ని పెంచుతూపోయారు. ఒక దశలో 11యేళ్ల పాటు 12శాతం వడ్డీని చెల్లించారు. ఆ తర్వాత మళ్లీ తగ్గిస్తూ వస్తున్నారు. 20221-23 ఆర్థిక సంవత్సరానికి గానూ స్వల్పంగా పెంచడం విశేషం.




## భారత్ కంపెనీకి విమాన డోర్లు తయారీ కాంట్రాక్ట్


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఎయిర్‌బస్‌కు చెందిన ఏ220 విమానాల డోర్లు ఇకపై భారత్‌లోనే తయారవనున్నాయి. ఈ మేరకు దేశీయ సంస్థ డైనమెటిక్ టెక్నాలజీస్‌తో ఒప్పందం జరిగినట్లు యూరప్‌కు చెందిన విమానాల తయారీ దిగ్గజం ఎయిర్‌బస్ ప్రకటిం చింది. భారతీయ విమానయాన రంగ తయారీ సంస్థకు దక్కిన అతిపెద్ద ఎగుమతి కాంట్రాక్టుల్లో ఇది కూడా ఒకటని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా అన్నారు. విమానాల విడి భాగాలతయారీలో భారత్ కీలకంగా మారుతుందని ఆయన చెప్పారు. రాను న్న రోజుల్లో భారత్ ఎగుమతి చేసే సేవలు, విమాన విడి భాగాల విలువను 1.5 బిలియన్ డాలర్లకు పెంచుకోవాలనే లక్ష్యంతో పనిచేయాలని కోరారు. ప్రస్తుతం ఈ మార్కెట్ 750 మిలియన్ డాలర్లుగా ఉందని చెప్పారు.

ఈ కాంట్రాక్టులో భాగంగా డైనమెటిక్ టెక్నాలజీస్ ఎయిర్‌బస్ 220 కార్గో, ప్యాసింజర్ విమానాల డోర్లను తయారు చేయనుంది. అందుకు సంబంధించి సర్వీ సింగ్‌ను అందించనుంది. ఒక్కో విమానానికి 8 డోర్లుంటాయి. ఈ డోర్లతో పాటు వాటికి సంబంధించిన అన్ని విడిభాగాలనూ సంస్థ తయారుచేస్తుంది. ఇప్పటికే ఎయిర్‌బస్ కు చెందిన ఏ330, ఏ320 విమానాల ఫ్లాప్ ట్రాక్ బీమ్‌లనూ ఈ సంస్థే తయారు చేస్తుం డడం విశేషం. అలాగే ఏ220 విమానాల్లో కాక్‌పిట్ ఎస్కేప్ హ్యాచ్ డోర్లనూ ఉత్పత్తి చేస్తోంది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 167 పాయింట్లు లాభపడి 71,595 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ మిడ్‌క్యాప్100 0.89శాతం క్షీణించింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్100 1.40శాతం దిగువన ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 64పాయింట్లు వృద్ధి చెంది 21,782 వద్ద నిలిచింది. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో ఎస్‌బిఐఎన్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, టైటాన్, ఏసియన్ పెయింట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, విప్రో, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్ సర్వ్ లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టిసిఎస్, ఎల్‌అండ్‌టి, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, భారతీఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. శుక్రవారం నాడు బంగారం ధరలు ఫ్లాట్‌గా ఉన్నాయి. స్పాట్ బంగారం ఔన్స్‌కు 2,032.70 వద్ద నిలిచింది. వారంలో ఇప్పటి వరకు బులియన్ 0.3శాతం క్షీణించింది. యుఎస్‌లో బంగారం ఫ్యూచర్లు ఔన్సుకు 2,048.40 వద్ద నిలిచింది. ఇజ్రాయెల్ హమాస్ నుంచి కాల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరించిన తర్వాత మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నందున చమురు ధరలు శుక్రవారం స్వల్పంగా పెరిగాయి. బ్రెంట్ క్రూడాయిల్ ఫ్యూచర్స్ బ్యారెల్‌కు 6 సెంట్లు లేదా 0.1శాతం పడిపోయి 81.57 డాలర్లకి చేరుకోగా, యుఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియల్ క్రూడ్ ఫ్యూచర్స్ బ్యారెల్‌కు 2 సెంట్లు పెరిగి 76.24 డాలర్లకి చేరుకుంది.




## ఎంటరో హెల్త్‌కేర్ ఐపిఒ షురూ

### రూ.1600 కోట్ల సేకరణ లక్ష్యం

**ముంబై, ఫిబ్రవరి 9:** ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ లిమిటెడ్ ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)శుక్రవారం ఓపెన్ అయింది. పబ్లిక్ ఇష్యూ బిడ్డర్ల కోసం 13 ఫిబ్రవరి 2024 వరకు తెరిచి ఉంటుంది. హెల్త్‌కేర్ ఉత్పత్తుల పంపిణీ సంస్థ ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ ఐపిఒ ధర బ్యాండ్‌ను ఒక్కో ఈక్విటీకి రూ.1,195 నుంచి రూ.1,258గా నిర్ణయించింది. ఈ ఇష్యూ ద్వారా 1600 కోట్లను సేకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. అందులో రూ.1,000 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా లక్ష్యంగా పెట్టుకుంది. ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభ తేదీకి ముందు ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ లిమిటెడ్ షేర్లు గ్రే మార్కెట్‌లో ట్రేడ్ చేయడానికి అందుబాటులో ఉన్నాయి. స్టాక్ మార్కెట్ పరిశీలకుల అభిప్రాయం ప్రకారం శుక్రవారం గ్రే మార్కెట్లో ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ లిమిటెడ్ షేర్లు రూ.126 ప్రీమియంతో అందుబాటులో ఉన్నాయి. హెల్త్‌కేర్ ఉత్పత్తుల పంపిణీదారు ఎంటరో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ తన ఐపిఒ ప్రారంభానికి ఒక రోజు ముందు తన యాంకర్ బుక్ ద్వారా రూ.716.4 కోట్లను సమీకరించింది. ఎక్ఛేంజీలకు దాఖలు చేసిన ఫైలింగ్‌లో, ఫరీదాబాద్‌కు చెందిన కంపెనీ 56,94,753 ఈక్విటీ షేర్లను యాంకర్ ఇన్వెస్టర్లకు ఒక్కో షేరు ధర రూ.1,258 చొప్పున కేటాయించినట్లుతెలిపింది. గ్లోబల్ మార్క్యూ ఇన్వెస్టర్లు స్మాల్‌క్యాప్ వరల్డ్ ఫండ్ ఇంక్, గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్, మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్, కార్మిగ్నాక్ పోర్ట్‌ఫోలియో, సిఎల్ఎస్ఎ గ్లోబల్, సొసైటీ జనరల్, మోర్గాన్ స్టాన్లీ, గోల్డ్‌మన్ శాక్స్, కోప్తాల్ మారిషన్ ఇన్వెస్ట్‌మెంట్ యాంకర్ బుక్‌లో పాల్గొన్నాయి.




## ఐసిఐసిఐని బ్రేక్‌చేసిన ఎల్ఐసి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఓపెన్ ట్రేడ్‌లో ఐదు శాతం పెరిగింది. ప్రారంభ సమయంలో ఎల్ఐసి షేర్లు క్రితం ముగింపు రూ.1,106తో పోలిస్తే రూ.1,162.25 వద్ద ట్రేడయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజ్యసభలో తన ప్రసంగంలో తన పనితీరును ప్రస్తావించిన కొద్ది రోజులకే బీమా సంస్థ స్టాక్‌లో పెరుగుదల కనిపించింది. 'ప్రతిపక్షం ఎల్ఐసి గురించి పుకార్లు వ్యాపించింది, కానీ దాని షేర్లు అత్యధిక ధరతో ట్రేడయ్యాయి' అని ప్రస్తుత బడ్జెట్ సెషన్‌లో ప్రధానమంత్రి రాజ్యసభలో అన్నారు. ఫలితంగా కంపెనీ మార్కెట్ విలువ ద్వారా ఐసిఐసిఐ బ్యాంకును అధిగమించి ఐదవ అత్యంత విలువైన సంస్థగా అవతరించింది. గత నెలలో బీమా సంస్థ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాని అధిగమించి మార్కెట్ విలువ ద్వారా దేశంలో అత్యంత విలువైన పిఎస్‌యు సంస్థగా అవతరించింది. ఎల్ఐసి స్టాక్ మే 2022లో లిస్ట్ అయింది. ప్రభుత్వం 22.13 కోట్ల షేర్లను లేదా ఎల్ఐసిలో 3.5శాతం వాటాను ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా విక్రయించింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఎల్ఐసి నికర లాభం 49శాతం పెరిగి రూ.9,444 కోట్లకు చేరుకుంది. ఎల్ఐసి నికర ప్రీమియం ఆదాయం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో 1,11,788 కోట్ల రూపాయల నుంచి రూ.1,17,017 కోట్లకు తగ్గింది. గత డిసెంబర్ త్రైమాసికంలో దాని మొత్తం ఆదాయం రూ.1,96,891 కోట్లతో పోలిస్తే, తాజా డిసెంబర్ త్రైమాసికంలో రూ.2,12,447 కోట్లకు తగ్గింది.

## ఆన్‌లైన్‌లోనూ ఇక 'ఇ-రూపీ' లావాదేవీలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్‌లైన్‌లోనూ ఇ-రూపీ లావాదేవీలను అందుబాటులోకి తేనున్నట్లు కొన్ని కథనాలద్వారా తెలిసింది. ఇది అందుబాటులోకి వస్తే డిజిటల్ రూపీ వినియోగదారులు ఇంట ర్నెట్ సదుపాయం లేనిచోట కూడా తమ లావాదేవీలు కొనసాగించే అవకాశం ఉంటుంది. ప్రస్తుత సెంట్రల్‌బ్యాంకు డిజిటల్ కరెన్సీ (సిబిడిసి) పైలట్ ప్రాజెక్టులలోనే ఆఫ్‌లైన్ ఇ-రూపీ లావాదేవీలను పరిచయం చేయనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. 2022 డిసెంబర్‌లో పైలట్ ప్రాజెక్టుగా రిటైల్ సిబిడిసిని ఆర్‌బిఐ ప్రారంభించిన విషయం విదితమే.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.